RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 335 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మార్చి , 11 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# లోన్ ఇప్పిస్తాం! ఇన్సూరెన్స్ కట్టాల్సిందే..?



- ఐకెపి సంస్థ నుండి లక్షల్లో లోన్లు మంజూరి..!
- లక్షకి 20 నుండి 30 వేల వరకు ప్రైవేట్ కంపెనీలకు కట్టిస్తున్న వైనం..
- ఒకటి రెండు కిస్తిలతోనే పాలసీ కట్టలేని పరిస్థితి..
- అవసరాల కోసం అప్పు తీసుకుంటే పాలసీ పేరుతో టోకరా..!
- అమాయక నిరుపేద మహిళలే టార్గెట్ చేస్తున్న కంపెనీ ఏజెంట్లు..?
- డబ్బులు పోయే అప్పులు మిగిలే అన్నట్లుగా మహిళల రోదన..
- పేట ఐకెపి కార్యాలయం నందు పనిచేస్తున్న గ్రామ దీపికల లొల్లి..?



12లో..

## ఆ మాట మాత్రం అడగొద్దు..

- పన్నులు తగ్గించాలని కోరవద్దని పరిశ్రమ వర్గాలకు గడ్కరీ సూచన
- పన్నులు తగ్గిస్తే, ఇంకా తగ్గించమని అడుగుతారని వ్యాఖ్య
- పన్నులు తగ్గిస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బంది అవుతుందన్న గడ్కరీ



**న్యూఢిల్లీ, మార్చి ,10 :** ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడమే ప్రభుత్వం దార్శనికత అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన పరిశ్రమ వర్గాలకు సూచించారు. అలా తగ్గిస్తే మరింత తగ్గించమని కోరతారని, ఇది మనుషుల తత్వమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన అన్నారు.

పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరమని వ్యాఖ్యానించారు. పన్నులు తగ్గించాలని తాము ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదని తెలిపారు. పన్నులు తగ్గిస్తే సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలో తొమ్మిది శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు.లాజిస్టిక్స్ ఖర్చు చైనాలో 8 శాతం కాగా, అమెరికా, ఐరోపా దేశాల్లో 12 శాతంగా ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి ఉందని ఆయన అన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి నామినేషన్..

## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి ,10, తెలంగాణ పత్రిక : తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు నాలుగు, బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ దక్కనున్నాయి.తమకు వచ్చే నాలుగు సీట్లలో పొత్తు ధర్మం ప్రకారం కాంగ్రెస్ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. తమకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని సీపీఐ కోరగా, కొత్తగూడెం మాత్రమే కేటాయించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు ఈ సీటును కేటాయించింది.అయితే పొత్తులో భాగంగా తమ 4 స్థానాల్లో ఒకదానిని సీపీఐకి కేటాయిస్తు న్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కాగా కాంగ్రెస్ తరపున విజయశాంతి, అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్ లు బరిలో ఉండగా.. వీరి మిత్రపక్షం సీపీఐ తరపున నెల్లికంటి సత్యం పేరును ఖరారు చేసింది ఆ పార్టీ.ఇక గులాబీ పార్టీ తరపున దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ప్రకటించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. వీరితోపాటు చలిక చంద్రశేఖర్, భోజరాజ్ కోయాల్కర్, జాజుల భాస్కర్, కంటే సాయన్నలు ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. ఈ 11 మంది అభ్యర్థులు నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఇక ఏపీలో కూటమికి ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి 5 స్థానాలు దక్కగా.. అందులో ఒక స్థానాన్ని జనసేనకు మరో స్థానాన్ని బీజేపీ)కి కేటాయించి, మిగిలిన మూడు స్థానాలకు అభ్యర్థుల పేర్లను వెల్లడించింది టీడీపీ.

## కరేబియన్ దేశంలో భారత సంతతి విద్యార్థిని గల్లంతు

న్యూఢిల్లీ, మార్చి,10: కరేబియన్ దేశంలో భారత సంతతికి చెందిన విద్యార్థిని అదృశ్యమైంది. అమెరికాలోని పిట్స్‌బర్గ్ యూనివర్శిటీలో చదువుతున్న సుదీక్ష కోణంకి గత వారం స్నేహితులతో కలిసి కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లింది. డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యాటక పట్టణమైన ప్యూంటా కానా ప్రాంతానికి వెళ్లిన సుదీత్ర కోణంకి .. ఈ నెల 6న రియా రిపబ్లికా రిసార్ట్ వద్ద బీచ్ వెంట నడుచుకుంటూ వెళ్లింది. ఆ తర్వాత ఆమె తిరిగి రాకపోవడంతో స్నేహితులు పోలీసులను సంప్రదించారు. డ్రోన్లు, హెలికాప్టర్లతో గత నాలుగు రోజులుగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె బీచ్‌లో కొట్టుకుపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టారు. భారతదేశానికి చెందిన సుదీక్ష తల్లిదండ్రులు రెండు దశాబ్దాల క్రితం అమెరికాకు వలస వెళ్లి అక్కడ శాశ్వత నివాస హోదా పొందారు. 20 ఏళ్ల నుంచి వర్జీనియాలో నివాసం ఉంటున్న సుదీక్ష కోణంకి ప్రస్తుతం పిట్స్‌బర్గ్ యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ చదువుతోంది.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి.. విషెస్ తెలిపిన పాడి కౌశిక్ రెడ్డి..



హైదరాబాద్, మార్చి ,10, తెలంగాణ పత్రిక : నామినేషన్లకు చివరి రోజు కావడంతో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేస్తున్న అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి అసెంబ్లీకి చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి 11 గంటలకు అసెంబ్లీకి చేరుకుని... అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొననున్నారు. కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న శంకర్ నాయక్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా విషెస్ తెలపడం విశేషం. ఈ ఉదయం అసెంబ్లీలో సీఎల్పీ కార్యాలయానికి వచ్చిన పాడి కౌశిక్ రెడ్డి... అక్కడే ఉన్న శంకర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద మరో రెండు మృతదేహాల గుర్తింపు

**ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం**
**8 మంది గల్లంతు - నేటికి 17 రోజులుగా సహాయక చర్యలు**



హైదరాబాద్, మార్చి ,10, తెలంగాణ పత్రిక :నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే. నేటికి 17 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నిన్న తొలి మృతదేహాన్ని వెలికి తీసిన రెస్క్యూ టీమ్, నేడు మరో రెండు మృతదేహాలను గుర్తించింది. తొలి మృతదేహాన్ని టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది గా గుర్తించారు. అతడి మృతదేహం లభించిన చోటే, మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించారు.


## సామాజిక న్యాయానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్..

### అభ్యర్థుల ఎంపికపై టీపీసీసీ చీఫ్



హైదరాబాద్, మార్చి ,10, తెలంగాణ పత్రిక : సామాజిక న్యాయానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసిన పార్టీ అభ్యర్థులకు బీ ఫామ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిసహా మంత్రులుఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతంలోనే సామాజిక న్యాయం ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్ తోనే కులగణన, ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ రెడ్డిని సీఎం చేస్తే.. టీపీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చారని తెలిపారు. అలాగే ఇప్పుడు మూడు ఎమ్మెల్సీ స్థానాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళకు ఇచ్చిందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరికైనా అవకాశాలు దక్కుతాయని, ఏ అవకాశంఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యం ఉంటుందని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. కాగా తెలంగాణలో ఎమ్మెల్యే కో టాఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏఐసీసీ ఆదివారం అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురికి అవకాశం దక్కగా.. మరొకటి మిత్రపక్షమైన సీపీఐ కేటాయించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్ , విజయశాంతిలు సోమవారం బీ ఫామ్ అందుకొని, నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

## ఎట్టకేలకు అసెంబ్లీకి కేసీఆర్..! ఇక సమరమేనా..!



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో మార్చి 10, (తెలంగాణ పత్రిక): రేపటినుండి జరిగే అసెంబ్లీ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరు కాబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని మీడియా చిట్ చాట్‌లో కేటీఆర్ సోమవారం ప్రకటించారు. బుధవారం గవర్నర్ ప్రసంగానికి హాజరవుతారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని కేటీఆర్ తెలిపారు.**

ముఖ్యమైన బిల్లులపై చర్చ ఉన్నప్పుడు సభకురాని మాజీ సీఎం కేసీఆర్ ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గత సంవత్సరం జులై 23న జరిగిన బడ్జెట్ సమావేశాలకు హాజరైన కేసీఆర్ అప్పటి నుంచి మళ్లీ అసెంబ్లీ గడప తొక్కలేదు. కనీసం బడ్జెట్ చర్చల్లోనూ ఆయన పాల్గొనలేదు. కులగణన బిల్లు, ఎస్సీ వర్గీకరణ రిపోర్టుపై డిసెంబర్ 28న జరిగిన చర్చకూ కేసీఆర్ హాజరు కాలేదు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాపంగా డిసెంబర్ 30న నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలకు కూడా కేసీఆర్ హాజరు కాలేదు. కీలకమైన అంశాలపై చర్చ సందర్భంగా కూడా ఆయన సభకు హాజ రుకాకుండా ఫామ్ హౌస్‌కే పరిమితమ య్యారు. పలువురి చేత విమర్శలు చవిచూశారు.

**అనర్హత వేటు తప్పించుకోవడానికే..!**

అనర్హత వేటు తప్పించుకోవడానికే ప్రస్తుత బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరు కానున్నట్లు పలువురు బిఆర్ఎస్ నాయకులు, రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మామూలుగా అసెంబ్లీ జరిగిన 60 పని రోజుల్లోపు కచ్చితంగా ఒక్కసారైనా సభకు హాజరు కావాలన్న రూల్ ఉంది. లేదంటే అనర్హత వేటు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే సభకు కేసీఆర్ తప్పక హాజరు కావాల్సిన పరిస్థితి అనివార్యంగా ఏర్పడింది. అయితే, బడ్జెట్ సమావేశాల ప్రారంభ రోజు మాత్రమే ఆయన హాజరవుతారా, లేదంటే సభ జరిగినన్ని రోజులు సభలో ఉంటారా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కేసీఆర్ సమావేశం కాబోతున్నారని తెలిసింది. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఈ మీటింగ్ జరగనున్నట్లు బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నారు..

## మరవెల్లి పాఠశాలకు కొత్తగా 6 ఉరినల్స్ 4 టాయిలెట్స్



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 10 : మండల కేంద్రంలోని మరవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు లేక బాలికలు ఎంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మరవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల శివశరణ్ బాలులికల కు ఇబ్బంది కాకుండా పాఠశాల ఆవరణలో మూత్రశాలల నిర్మాణం చేపట్టారు. ఇట్టి మూత్రశాలలు ఒక వారకంలోగా వాడుకలోకి వస్తాయని పట్లోళ్ల శివ శరణ్ చెప్పుకొచ్చారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకొచ్చితే సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తాను స్కూల్ ఆవరణలో సిసి రోడ్డు మరియు స్కూల్ మరమ్మత్తులు ఇప్పటికే చేపించడం జరిగింది. ఇంకేమైనా ఉన్న వాటిన కూడా పరిస్కారం చేస్తా. గత పదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల్లోనే అభివృద్ధి చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందని పట్ల శివశరణ్ అన్నారు.

## గజ్వేల్ డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్ మేళా

### - ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 10, (తెలంగాణ పత్రిక): స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్) లో ఈనెల 12 వ తేదీ (బుధవారం) జాబ్ మేళాని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాద్ కి చెందిన ముతూట్ ఫైనాన్స్ లో ఉద్యోగాలకి ఏదైనా ఇంటర్ , డిగ్రీ ఉత్తీర్ణులై 35 సంవత్సరాలలోపు వయసు ఉన్న అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. ఈ సంస్థలో గజ్వేల్, సిద్దిపేట, రామాయంపేట బ్రాంచ్ లలో ఉద్యోగాలకి ఖాళీలు ఉన్నాయని, ఇందులో ఎంపికైన వారికి నెలకి 18,000 పైగా జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డులతో ఈ నెల 12 న ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాల టీఎస్కేసి మెంటర్ జబ్బర్ ని 9396421849, ముతూట్ ఫైనాన్స్ కి చెందిన గంగాధర్ ని 903769409 నెంబర్ లో సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో దుకాణాల వేలం పాట



తెలంగాణ పత్రిక మార్చ్ 10 రాయికోడ్ మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయంలో టెంకాయలు పూజా సామాగ్రి దుకాణాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో టేకూరి సందీప్ స్వామి ఒక దుకాణాన్ని దక్కించుకున్నారు. టెంకాయలు, పూజ సామాగ్రి దుకాణం ను ఒక లక్ష 60 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ ( సతీష్) , ఈవో రుద్రయ్య స్వామి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మల్గి గ్రామ బి ఆర్ పార్టీ కార్యాలయం లోసావిత్రిబాయి పూలే వర్ధంతి

తెలంగాణ పత్రిక మార్చ్ 10 నాల్కల్ మండల పరిధిలోని మల్గి గ్రామ బి ఆర్ పార్టీ కార్యాలయం లోసావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాలల్లో విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు అర్పిస్తున్నాము ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి యువ నాయకులు అఖిల్ శాంతు మహేష్ హనుమంత జగన్నాథ్ గౌడ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు



### పదవ తరగతి విద్యార్థులకు

# పరీక్ష సామాగ్రి పంపిణి

మద్దూరు, మార్చి 10,(తెలంగాణ పత్రిక ):మద్దూరు మండలం రేబర్తి ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రభాను అధ్యక్షతన 2013 -14 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారు వారి యొక్క మిత్రురాలు అకాల మరణం చెందిందని ఆమె జ్ఞాపకార్థం సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ వారి యొక్క మిత్రురాలు ఉప్పరోనిగడ్డ కు చెందిన ప్రియాంక యొక్క ఆత్మశాంతించాలని, సహాయం చేసేటటువంటి గుణం అందరిలో ఉండదని అది కొందరిలోనే సహాయం చేసే గుణం ఉంటుందని పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వారి మిత్రురాలి అకాల మరణానికి పాఠశాల సిబ్బంది విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి మిత్రుడు ఎర్ర బచ్చలి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగుగా చదువుకుని పదవ తరగతిలో ఉన్నత




మార్కులు తెచ్చుకున్నటువంటి విద్యార్థులకు వారి యొక్క బ్యాచ్ వాళ్లు నగదురూపమున ప్రోత్సాహక పారితోషకాన్ని ఇస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష ,సంపత్ కుమార్, చంద్రారెడ్డి ,మల్లేశం, నర్సింలు, రవి, శ్రీనివాస్ రెడ్డి ,ప్రశాంత్, రఫత్ ఉమర్,పూర్వ విద్యార్థులు సురేష్, రియాజ్, మహమ్మద్ రఫీయొద్దీన్, చేవెళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

### - పేద విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్య - గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరి -డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 10,(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీలో మాత్రమే సామాజిక న్యాయం సాధ్యపడుతుందని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిడిచెడ్ లో సిసి రోడ్డు నిర్మాణం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాలతో కుల గణన చేపట్టి బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తుండగా, ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు నిలిచిన వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశం దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత దక్కుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, పక్కా భవన నిర్మాణాల కోసం రూ 11 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు స్పష్టం చేశారు. అలాగే గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన మేర నిధులు మంజూరీ చేస్తుండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండగా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించనున్నట్లు వివరిం చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు అజహర్, లక్ష్మారెడ్డి,సుఖేందర్ రెడ్డి,ఉడెం శ్రీనివాస్ రెడ్డి, అక్కారం యాదగిరి, కర్ణాకర్రెడ్డి,అమరెందర్ రెడ్డి, దప్పు గణేష్, అజ్గర్ మాజీ సర్పంచ్ రాములు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మనం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు

## స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ

(తెలంగాణ పత్రిక రేగోడు మార్చి 10 ) మెదక్ జిల్లా రేగోడు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక హాస్టల్లో తెలంగాణ మోడల్ స్కూల్ లోని విద్యార్థినిలకు వాసవి క్లబ్ మనం ఆధ్వర్యంలో విద్యార్థులకు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాటర్ స్టీల్ బాటిళ్లు పంపిణీ చేశారు, ఆరోగ్య శిబిరం, ఏర్పాటు చేశారు విద్యా అవసరాలకు సంబంధించిన పుస్తకాలు అందజేశారు.కార్యక్రమంలో ప్రారంభంగా జ్యోతి ప్రజ్వలన జిల్లా విద్యాధికారి రాధాకిషన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మల్టిపుల్ భానురి నర్సింలు జిల్లా గవర్నర్ ఇరుకుల ప్రదీప్ జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. వాసవి ఇంటర్నేషనల్ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ, వాసవి క్లబ్ ప్రారంభించినప్పటి నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి తమ తల్లిదండ్రులకు గౌరవాన్ని తెచ్చిపెట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు




మండల అధ్యక్షులు, వాసవి క్లబ్ సభ్యులు, ఇతర విశిష్ట వ్యక్తులు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమం భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకట తేజ ఆర్ సి రామకృష్ణ ఐపీసీ మనోజ్ కుమార్ సెక్రెటరీ నరేందర్ జె సి నాగలక్ష్మి సింధుజ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వికాస్ సుబ్రహ్మణ్యం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమీల కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ స్వయంప్రభ మండల విద్యాధికారి గురునాథ్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుశీల తదితరులు పాల్గొన్నారు

## 1997.1999 సంవత్సరం పూర్వ విద్యార్థుల మరియు అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం

### - 25 వ.సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు - ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివపేట పట్టణం




(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చ్ 10)ఆదివారం తేది 09.3.2025నాడు సదాశివపేట పట్టణంలో. 1997 / 1999 సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివపేట పట్టణంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల మరియు అధ్యాపకుల సమ్మేళనం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థులంతా సమావేశమయ్యారు 25. సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఆ రోజుల్లో కలిసి చదువుకున్న సంతోషాలను తిరిగి తమ అంగీకారాలను పునరావలంభించుకున్నారు. గతం పై స్మృతులను మరియు ఒకరికొకరు పరిచయాలను ఏర్పరచుకున్నారు తాము ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు పరిచయాలు పెంచుకున్నారు పాఠశాలల రోజులు సంబరాలను ఆడిన ఆటలను ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను మరియు ఇతర అనుభవాలను మళ్లీ గుర్తు చేసుకున్నారు తమ పాఠశాల జీవితం సరదాగా ఉండేదని ఆహారం విందు లాంటి గుర్తింపులు గుర్తుతెచ్చుకున్నారు పాత జ్ఞాపకాలను తలచుకొంటూ గుర్తు చేసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అని సంతోషంగా గడిపారు స్నేహితులు కలవడం మాకు బోధించిన ఉపాధ్యాయులను కలవడం ఇది ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు సూర్య ప్రకాష్ అనంతయ్య కీర్తి కుమార్ రామకృష్ణ జయంతి కుమార్ జి ఆర్ పన్ రాజ్ అంజన్ గౌడ్ మలహరి బాబు ప్రస్తుత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుమలత మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు చంద్రశేఖర్ ప్రభు కుమార్ రవికుమార్ రవీందర్ మొగులయ్య మంజుల భవాని తదితరులు ఉత్సాహంగా పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి. ఏపీవో జగన్మోహన్ సింగ్



(తెలంగాణ పత్రిక రేగోడు మార్చ్ 10) ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో జగన్మోహన్ సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి ఏ విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన కంజర్ల చంద్రశేఖర్



మెదక్ జిల్లాచిన్న శంకరంపేట మార్చ్ 10 తెలంగాణ పత్రిక . చిన్న శంకరంపేట వాస్తవ్యులు కంజర్ల చంద్రశేఖర్ చేతులమీదుగా తెలంగాణ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు సోమవారం రోజు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది .. శంకరంపేట ప్రజలకు సేవలం దిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇది ఒక చిన్న ప్రోత్సాహం అని... %బూజ% పరీక్ష తర్వాత 10 పాయింట్లు సాధించిన వారికి ప్రైజ్ మనీ ఇస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాణికుమారి గారి ని చంద్రశేఖర్ గారు సన్మానించారు మరియు పాఠశాల ఉపాధ్యాయు లను అభినందించారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు తుపాకి శ్రీనివాస్ , నాగరాజ్ సార్,నిద్రబోయిన స్వామి, ఉడుత శ్రీమన్నారాయణ, బొమ్మరబోయిన స్వామి కుమ్మరి లింగం కూడా పాల్గొన్నారు

## సంగమేశ్వర ప్రాజెక్టు కై పోరుబాట మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 10 రాయికోడ్ సంగమేశ్వర ,బసవేశ్వర ప్రాజెక్టు నిర్మించకపోతే త్వరలో పోరుబాట ప్రారంభించినట్లు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధప్ప నూతన గృహప్రవేశానికి హాజరై అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులతో 2 లక్షల 47 ఎకరాలకు భూమి సస్యశ్యామలం కావాలనే సదుద్దేశంతో మహత్తరమైన నటువంటి కార్యక్రమం నిర్వహించారు. ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి నియోజకవర్గ రైతులకు ఎంతో మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులను ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు కలిగించే ప్రాజెక్టును త్వరలో ప్రారంభం చేయకుంటే రైతులతో కలిసి పోరుబాట ప్రారంభిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్ , బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్,వరం వైస్ చైర్మెన్ తుకారాం, పిఎసిఎస్ ఇందూర్ చైర్మన్ హనుమంతు, మాజీ సర్పంచులు శంకర్ ,కిష్టారెడ్డి, అడివయ్యా, ఎంపీటీసీ విష్ణువర్ధన్, నిరంజన్ నాయకులు బసవరాజ్ పటేల్ ,మల్లు పటేల్, యూత్ అధ్యక్షులు అంజి మండల నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర ఆలయంలో నూతనంగా సుబ్రహ్మణ్యస్వామి మరియుజంట నాగుల ప్రతిష్ట

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మార్చ్ 10 తెలంగాణ పత్రిక. చిన్న శంకరంపేట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో సోమేశ్వర ఆలయంలో నూతనంగా సుబ్రహ్మణ్యస్వామి మరియుజంట నాగుల ప్రతిష్ట చేయడం జరిగిందిమరియు సోమేశ్వర స్వామి 6వ వార్షికోత్సవం జరిగిందిఈ కార్యక్రమంలోఆలయ నిర్మాణ దాత ఇప్ప సుధాకర్ రావు దంపతుల సమక్షంలో వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ హోమం నవగ్రహల పూజకార్యక్రమం చేయడం జరిగిందిమరియు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇప్ప సుధాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# సంపాదకీయం

## మీడియాలో సృజన స్వేచ్ఛ, సభ్యతా విలువలు

ఎ.పి, తెలంగాణ రాష్ట్రాలలో సోషల్ మీడియా ద్వారా వివిధ పార్టీల ప్రతినిధులు, నాయకులు చేసిన వ్యాఖ్యానాలు, ప్రయోగించిన బూతు పురాణాలపై ఎడతెగని వివాదాలు నడుస్తున్నాయి. కేసులూ అరెస్టులూ ఎలా వున్నా ఆ ధోరణులు మాత్రం మారడం లేదు. సినీ మీడియా రంగాల్లో ఎప్పుడూ ముందుండే వాళ్లు సోషల్ మీడియాను కూడా వ్యాపార మార్గంలో మళ్లించి అనేక అవాంఛనీయ ధోరణులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో అసలు మీడియా, సోషల్ మీడియా ప్రయోజనాలు ప్రజా కోణం మరుగున పడిపోతున్నాయి. జాతీయ స్థాయిలో మీడియా స్వేచ్ఛ గురించిన పోరాటంతో సంబంధం లేని రాజకీయ తగాదాగా ఇది మారిపోయినట్టు కనిపిస్తుంది గానీ నిజానికి అదే కీలకమైన కోణం. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా మీకు ప్రాథమిక హక్కులంటే ఏమిటో తలకెక్కలేదని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసిందంటే ఇదెంత తీవ్రమైన పోరాటంగా వుందో అర్థమవుతుంది. ఇమ్రాన్ ప్రతాప్ గర్హి రాజ్యసభ సభ్యుడు. కాంగ్రెస్ తరపున ఎన్నికైన ఈయన ఉర్దూ భాషా కవి, అవార్డు గ్రహీత కూడా. కాంగ్రెస్‌లో చేరిన కొద్ది కాలంలోనే ఆయనను ప్రమోట్ చేసి ఎంపీగానూ మైనార్టీ సెల్ చైర్మన్‌గానూ నియమించారు. కవి సమ్మేళనాల్లో ఆయన కవితలు బాగా ఆకర్షిస్తుంటాయట. ఇటీవల ఆయన జామ్ నగర్‌లో సామూహిక వివాహాలకు హాజరైన సందర్భంలో చదివిన కవిత వీడియో పోస్ట్ చేశాడు. 'ఏ ఖూన్‌కే ప్యాసే బాత్ సునో..' అంటూ. రక్త పిపాసులారా ఈ మాట వినండి అని దాని అర్థం. ఈ 46 సెకండ్ల పోస్టుకు బాగా స్పందన రావడమే గాక కింద ఇది మత రాజకీయాలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్య అన్నట్టు స్పందనలు కనిపించాయి. వెంటనే జామ్‌నగర్ పోలీసులు ఇది భిన్న మతాల మధ్య విద్వేషాలు పెంచేవిధంగా వుందంటూ కిషన్ నందా అనే వ్యక్తి నుంచి ఫిర్యాదు వచ్చిందని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రతాప్ గర్హి ఇది నిజానికి ప్రేమను పెంచేందుకు ఉద్దేశించిందని వివరిస్తూ తనపై కేసు కొట్టేయాలని అహ్మదాబాద్ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. ప్రఖ్యాత కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్‌దో లేక హబీబ్ జలీద్‌తో కావచ్చని చాట్ జిపిటతో సహా చెబుతున్నాయని సమాధానంలో తెలియజేశారు (వాస్తవానికి ఇది ఫైజ్ పాటగా సినిమాల్లో కూడా వాడారు). ఈ పాట ద్వారా తాను ప్రేమ, అహింస సందేశం ఇవ్వడానికి ప్రయత్నించానని కూడా పేర్కొన్నారు. తాను ఏదో నేరం చేసినట్టు ఎఫ్ఐఆర్ కూడా చెప్పడం లేదని ఆయన వాదించారు. అయితే ఈ పాటలో పదాలు వింటే రాజ్యాన్ని ఎదుర్కోమని చెప్పడం స్పష్టంగా అర్థమవుతుందని ప్రాసిక్యూషన్ వాదించింది. విచారణకు నిందితుడు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు వంత పలికింది. మొత్తానికి అహ్మదాబాద్ హైకోర్టు ఎఫ్ఐఆర్ కొట్టివేయడానికి తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టుల ప్రభావం ఎంతటిదో తెలుసుగనక ఒక ఎంపీగా ప్రతాప్ గర్హి బాధ్యతగా వ్యవహరించాలని ఆయనకే సలహాలు ఇచ్చింది. ఈ దశలో తనపై పోలీసులు చర్య తీసుకోకుండా ఆపాలంటూ ప్రతాప్ గర్హి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కపిల్ సిబాల్ ఆయన తరపున వాదించగా జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఆయనపై కేసులో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గుజరాత్ పోలీసులను ఆదేశించింది. అంతకంటే కీలకంగా జస్టిస్ ఓకా చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఈ పాట మతానికి గానీ జాతికి గానీ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. నిజానికి ఇది అహింసను బోధిస్తున్నది. మతంతో ఏ సంబంధం లేదు. ఏ విధంగానూ జాతి వ్యతిరేక చర్య కానేరదని పేర్కొంది. జస్టిస్ ఓకా మరో అడుగు ముందుకేసి కవిత్వాన్ని అర్థం చేసుకోలేకపోవడం పట్ల ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదే సమస్య. ఎవరికీ సృజనాత్మకత పట్ల గౌరవం లేదు. మీరు అన్యాయానికి గురైనా ప్రేమతో తట్టుకోండని ఆ పాట చెబుతుంది. రక్తదాహం తీరని వారు మా మాట వినాలని అంటున్నది. మేము న్యాయం కోసం చేసే పోరాటంపై మీరు అన్యాయంగా దాడి చేసినా మేము ప్రేమతోనే ఎదర్కొంటామని ప్రకటిస్తున్నది" అని ఆయన వివరించారు. హైకోర్టు ఈ అంశాలను గమనంలోకి తీసుకోకపోవడం బట్టి చూస్తే దేశం ఎటు పోతుందో తెలియడం లేదని కపిల్ సిబాల్ వ్యాఖ్యానించారు. దీనిపై కోపగించుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మనం హైకోర్టు మీద వ్యాఖ్యలు చేయొద్దని అడ్డుతగిలారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు హైకోర్టుపై స్పందించకుండానే పోలీసులకు మాత్రం చురకలు వేశారు. 'పోలీసులు కూడా కొంతైనా సున్నితత్వం చూపించాలి, చదివి అర్థం చేసుకోవాలి. రాజ్యాంగం ఆమోదించిన 75 ఏళ్ల తర్వాత కూడా మీ పోలీసులు భావప్రకటనా రీతులు, వ్యక్తీకరణలు తెలుసుకోవాలని హితం చెప్పారు. ఇది కూడా తుషార్ మెహతాకు నచ్చలేదు. పోలీసులు కవిత్వం ఆస్వాదించాలనడం మరీ అతిశయంగా వుంటుందని వ్యాఖ్యానించారు. ఇది ఫైజ్‌ది కాదు రోడ్డు పక్క చెట్టు కింద కవిత లాంటిదేనని దెప్పి పొడిచారు. అంతకుముందు న్యాయమూర్తి మాటల్లో మహాత్మా గాంధీ కూడా అన్యాయాన్ని ప్రేమతో ఎదుర్కోవాలన్నారని చెప్పినప్పుడు ఈ కవితను మరీ మహాత్ముడితో పోల్చవద్దని అభ్యంతరం చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీం కోర్టు తీర్పు వాయిదా వేసింది గానీ పోలీసులు పెట్టిన కేసు, హైకోర్టు సమర్థన, తుషార్ మెహతా అదే వాదించడం పరిస్థితికి అద్దం పడుతుంది. సరిగ్గా ఈ కేసు విచారణ రోజునే సుప్రీంకోర్టులో యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ కీలక సూచనలు చేశారు. ఇవి నాణేనికి మరో వైపును కూడా చూపించాయి. అనేక సామాజిక అంశాలు చర్చకు పెట్టే అల్హాబాదియా ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు దుమారం రేపాయి. మీ తల్లిదండ్రుల శృంగారం పిల్లలు చూడటం దానిపై వారి భావనల గురించి రణవీర్ ఇటీవల ఒక షో లో అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైన తర్వాత ఆయన కార్యక్రమాలను నిలిపేస్తూ ఫిబ్రవరి 18న సుప్రీం కోర్టు ఉత్తర్వులిచ్చింది. దానిపై రణవీర్ అరెస్టు చేయొద్దంటూనే ఆయన కార్యక్రమాలను నిలిపేసింది. ఈ నిలిపివేతను తొలగించాలంటూ ఆయన తరపున న్యాయవాది అభినవ్ చంద్రచూడ్ పిటిషన్ వేశారు. తన క్లయింట్ పైన 280 మంది ఆధారపడి వున్నారనీ, అతనేదో అపహాస్యం కోసం కావాలని అలా మాట్లాడలేదని సంజాయిషీ ఇచ్చారు. దానిపై జస్టిస్ సూర్యకాంత్ నిలిపివేత ఉత్తర్వులను సవరిస్తూ రణవీర్ షో కొనసాగించడానికి అనుమతించారు. అదే సమయంలో నైతికత హుందాతనం పాటించాలనీ, భారతీయ సమాజంలో సువ్యవస్థితమైన నైతిక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకోవలని హితవు పలికారు. దారి తప్పి వ్యవహరించి ప్రాథమిక వాక్ స్వాతంత్ర్యంపై సెన్సార్‌షిప్‌ను కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు.

## ఇనుగుర్తి లో సావిత్రిబాయి పూలే వర్ధంతి.. బాలికల గురుకులంలో వ్యాసరచన పోటీలు..





(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 10: మండల కేంద్రం ఇనుగుర్తిలో సోమవారం సంస్కర్త, స్త్రీ విద్యకు పాటుపడిన తొలి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే వర్ధంతి స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం,బాలికల గురుకులంలో ప్రిన్సిపాల్ జయశ్రీ ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించినలు గీతాలు స్ఫూర్తినిచ్చాయి.బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108)సలీం, కృష్ణ,బాబురావు,హరి చంద్, శ్రీనివాస్,జి.వెంకన్న (గడ్డం) జి.వెంకన్న,కట్టయ్య, నాగిల్లి వెంకన్న, రజనీకాంత్,దేవేందర్,సూర్య నాయక్,జంపయ్య,మధు,యాకయ్య, రాజాలు,యాకయ్య,సిహెచ్. జంపయ్య,జెన్నయ్య, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## పేదల విద్యకు పెద్ద పీట

# వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: వేముల

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లు మంజూరి

### ఎమ్మెల్యే మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన :వేముల సాంబయ్య గౌడ్

నర్సంపేట మార్చి 10 (తెలంగాణ పత్రిక): నర్సంపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లను రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సాంబయ్య గౌడ్. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదల విద్య పై చిత్తశుద్ధితో ముందుకు పోతుందని భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించి తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయడానికి 200 కోట్ల చొప్పున,55 నియోజకవర్గాల్లో 1100 కోట్లతో నిధులు విడుదల చేస్తూ జీవో విడుదల చేశారని అన్నారు. ఈ యొక్క నిధుల మంజూరు మొదటి విడత లోనే నర్సంపేట నియోజకవర్గానికి మంజూరు కావడానికి కృషి చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు నర్సంపేట నియోజకవర్గంలో



గతంలో ఏనాడు నర్సంపేట నియోజకవర్గం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఏ శాసనసభ్యులు తేలేదని అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గతంలో నర్సంపేట నియోజకవర్గంలో మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి కృషి చేసి నర్సంపేట నియోజకవర్గం లో పేద బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి పాడుపడ్డారని అన్నారు.

## మహిళలకు స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి:టి పి టి ఎఫ్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 10: మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని టిపిటిఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ అన్నారు. టి పి టి ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నర్సింహులగూడెం యుపిఎస్ లో సోమవారం తొలి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే వర్ధంతి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జరుపుకున్నారు. దీనికి హాజరై శ్రీనివాస్ మాట్లాడుతూ..సమ సమాజం కోసం పోరాడిన సంస్కర్త సావిత్రిబాయి అని స్మరించుకున్నారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.శ్రీనివాస్,ఉపాధ్యక్షురాలు కె. పద్మావతి,హరినాథ్,సుకన్య పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాల అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

### -జంగిలి భాస్కర్ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్

వర్ధన్నపేట, మార్చి 10 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కి తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాలు మాయం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి కి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గాలో సుమారుగా 60 లక్షల విలువగల తలనీలాలు ఎలాంటి అనుమతులు లేకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వాటిని విక్రయించిన వారిని చట్టరీత్యా



చర్యలు తీసుకొని శిక్షించాలని అన్నారు అవినీతి జరిగిన సొమ్మును తిరిగి ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని అన్నారు. దర్గాలో మౌలిక వసతులు కల్పించి అవినీతి అక్రమాలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గుండె సురేష్ తాటికాయలు ఎల్లయ్య, రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వర్ధన్నపేటలో

# ఘనంగా సావిత్రిబాయి 128 వ వర్ధంతి



వర్ధనపేట, మార్చి 10 (తెలంగాణ పత్రిక)వర్ధన పేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే128 వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు. ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త భారత దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు రచయిత నిమ్మ వర్గాల అభ్యున్న తికి కృషిచేసి కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని నమ్మి సావిత్రిబాయి పూలే .పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిన మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటాలు నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలు చేర్చి విద్యార్థులకు యువతి యువకులకు తెలియజేయవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరు పట్ల అంజయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలిటిబ్యూరో సభ్యులు ఈరేలి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగం చంద్రమౌళి గాదే గణేష్ చెరుపల్లి అశోక్ మరుపట్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## చిన్న ముప్పారం "యాదవుల" చేయూత



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 10: మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి స్వర్గీయ కాలేరు నరహరి కుటుంబానికి ఆ గ్రామ యాదవులు రూ.21,000 లు ఆర్థిక సహాయమందించి చేయూతనిచ్చారు.నిజాయితీకి మారుపేరైన నరహరి కన్నుమూయడం కలచివేసిందని యాదవులు తెలిపారు. కార్యక్రమంలో యాదవ నాయకులు నర్ర చంద్రయ్య,చిన్నాల కట్టమల్లు,మార్గం రాజీరు,ఏర్పుల నరసింహ,నర్ర అశోక్,నర్ర సుధాకర్,నర్ర రాజు,మార్గం ఉమేష్, జక్కుల శ్రీను,జక్కుల యాకన్న,నర్ర వీరన్న,పిట్టల యాకన్న,నర్ర ఐలయ్య,కొట్టం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



పాలకుర్తి,మార్చి10(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన గాయల సోమయ్య అనారోగ్యంతో ఈ నెల 1వ తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో మృతుడికుమారుడు మధు, కోడలు రాజేశ్వరి, కూతుళ్ళు అల్లుండ్లు ఎర్ర యాకయ్య , యాకమ్మ ,మచ్చ నాగయ్య, మంజుల, గుగ్గిళ్ళ ఆనం ద్, కవిత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, గూడూరు లెనిన్, ఎండీ సలీం, పన్నీరు వెంకన్న, ఎం ఎస్, జీడి సోమయ్య, కొంగరి రాములు, సలేంద్ర సంపత్ యాదవ్, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక రాంచందర్, గాయల ఎల్లయ్య, రెహమాన్, ఎడవెల్లి ఐలయ్య, గడపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చరవాణిలో గాదెపాక సోమన్నను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి,మార్చి10(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన, గాదేపాక (రిజిస్టర్) సోమన్న సంఘసేవకులు తండ్రి నిన్న రాత్రి మరణించారు. ఈ విషయాన్ని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి వారి కుమారుడు సోమన్నను, కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించిన, ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి.

## సామాగ్రి వితరణ అభినందనీయం: ఎంఇఓ రాందాస్




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 10: పదవ తరగతి బాల బాలికలకు పరీక్ష సామాగ్రి వితరణ అభినందనీయమని ఎంఈఓ రాందాస్ అన్నారు. మండలంలోని ఆలేరు జడ్పీహెచ్ఎస్ టెన్త్ వార్షిక పరీక్షలు రాసే బాల బాలికలకు అదే గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీనర్సయ్య సోమవారం ఎగ్జామ్ మెటీరియల్ ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసయ్య ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలోఎఎపిసి చైర్మన్ రేణుక, సీనియర్ ఉపాధ్యాయులు బిక్షపతి పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు

## బస్సులో మర్చిపోయిన మొబైల్ ఫోన్ అందజేసిన నర్సంపేట డిపో ఉద్యోగులు

నర్సంపేట మార్చి 10 (తెలంగాణ పత్రిక) నర్సంపేట డిపో కి చెందిన టిజీ 03Z0008 ఎక్స్ ప్రెస్ బస్సు భద్రాచలం నుండి నర్సంపేట కి వస్తున్న క్రమంలో కురవి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన కల్లెపు పుషమ్మ అనే ప్రయాణికురాలు ఉదయం బయ్యారం లో బస్సు ఎక్కి మహబూబాబాద్ బస్టాండ్ రాగానే బస్సులో తన మొబైల్ ఫోన్ సుమారు 15000వేల విలువగలది మర్చిపోయారు. అది గమనించిన కండక్టర్ జీకే స్వామి, డ్రైవర్ దస్తగిరి డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ సమక్షంలో నర్సంపేట సెక్యూరిటీ విభాగం వద్ద ప్రయాణికురాలు బంధువు కల్లెపు వెంకట్ గౌడ్ కి అందజేయడం జరిగింది. కండక్టర్, డ్రైవర్ ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అభినందించడం జరిగింది. డిపో ఏ డి సి ఖలీల్, టి ఎస్ టి రాజు, ఎస్ డిఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దశదిశ కార్యక్రమంలో పాల్గొన్న కోనేరు, సత్యనారాయణ( చిన్ని)



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 10 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని, కొత్తగూడెం క్లబ్బులో, ఆచార్య మద్దెల శివకుమార్ సతీమణి ఎస్తేరు రాణి అకాల మరణానికి చింతిస్తూ,కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన దశదిశ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని),ఈ కార్యక్రమంలో కొత్తగూడెం క్లబ్ సెక్రెటరీ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు ,కంచర్ల చంద్రశేఖర్,ఆతోటి పాల్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,జోగు ప్రదీప్,వివిధ పార్టీల నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 10అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ ఎస్పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేడు అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.ముందుగా దమ్మపేట మండల కేంద్రంలో అత్తులూరి పాపారావు ఇటీవలే మృతి చెందగావారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రంగు గాంధీ కోడలు ఇటీవలే కరెంట్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.అనంతరం అప్పారావుపేట(గ్రామం)లో బుద్దా వెంకన్న ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్,మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జున రావు,అబ్దుల్ జిన్నా,ఉయ్యాల లక్ష్మి నారాయణ,విష్ణు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఇన్చార్జి హైమావతి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం టౌన్, మార్చి 10 (తెలంగాణ పత్రిక) : మహిళా దినోత్సవం సందర్భంగా 18వ వార్డుకాంగ్రెస్ ఇంచార్జి హైమావతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినయిముఖ్య అతిథి లుగా జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ హాజరు అయ్యారు ఇందులో భాగంగా ఆర్ పి అరుణ, ఆశ వర్కర్ ప్రశాంతి, అగన్వాడీ టీచర్ శ్రీదేవి,వార్డు లో మహిళను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నారని రాబోవు రోజులలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో. 18 వార్డు మహిళా సోదరి సోదరీమణులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆట-పాట



కొత్తగూడెం టౌన్ మార్చి10 ( తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి పర్యవేక్షణలో బొమ్మెర ముత్యం కళాబృందం కొత్తగూడెం మండలంలోని వివిధ పంచాయతీలలో ఎండాకాలంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం అందించే పథకాలు ఆరు గ్యారెంటీ లపై అవగాహన కల్పిస్తూ రైతు భరోసా రైతు భరోసా 500 కే గ్యాస్ సిలిండర్ రైతు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంటు స్వయం సహాయక బృందాలకు ఇంటింటికి కుటుంబ సమగ్ర సర్వే యువతకు ఉద్యోగాలు ఇందిరమ్మ ఇల్లు తదితర అంశాలపై ఆటపాటలతో అవగాహన కల్పించారు కళాకారులు పమ్మి రవి పాగి వెంకన్న వెంకట్ నకిరికంటి పాట యంగల కుమారి గుగులోతు నీల అమెరికా హుస్సేన్ గ్రామ తదితరులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఆరెంపుల రెవిన్యూ లో అక్రమ మట్టి దందా

### "ఎస్టైన్మెంట్ గుట్టల సైతం మింగేస్తున్న మట్టి మాఫియా..-చూసి చూడనట్లు రెవెన్యూ వ్యవస్థ .-మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం..!!!



ఖమ్మం రూరల్ /తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఖమ్మం జిల్లా రూరల్ మండల ఆరెంపుల రెవెన్యూ పరిధిలో, కొంతమంది గుట్టల్ని లక్ష్యంగా చేసుకొని, వందల సంఖ్యలో టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తూ, గవర్నమెంట్ రాయితీకి గండి కొట్టి కోట్ల రూపాయలు దోసుకుంటున్నారు, ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ఈ విషయంలో ఎటువంటి స్పందన లేకపోవడం వెనక అంతర్యం ఏమిటని చుట్టుపక్కల రైతులు ఆరోపిస్తున్నారు, ఎక్కడైనా మట్టిని తరలించాలంటే, ఒక పక్క రెవెన్యూ వ్యవస్థనుండి పర్మిషన్ తీసుకొని మైనింగ్ అధికారుల వద్దనుండి గవర్నమెంట్ కు చలానా కట్టి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటది కానీ కొంతమంది గుట్టల్ని లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వానికి రాయితిని చెల్లించకుండా అక్రమంగా టిప్పర్ల కొద్దీ మట్టిని తరలిస్తూ, దర్జాగా దౌర్జన్యం చేస్తున్నారు, ఇదేమిటని ఎవరైనా ప్రశ్నించిన ఎడల, ఏ అధికారులు వచ్చినా మాకేమి కాదు మాకు అన్నీ అనుమతులు ఉన్నాయి అంటూ, సమాధానం ఇవ్వడం జరుగుతుంది, ఇంత జరుగుతున్నా కూడా అధికారులు మాత్రం నా దృష్టికి ఏమి రాలేదు మాకు ఏమి తెలియదు, మీరు సమాధానం ఇవ్వండి, మేము చర్యలు తీసుకుంటామంటు, కాలయాపన చేస్తూ, మట్టి అక్రమార్కులకు అండగా నిలుస్తూ ప్రభుత్వ సంపదకు నష్టాన్ని కలిగిస్తూ వారి జేబులు నింపుకుంటున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం దీనిపై దృష్టి సారించి ఇలాంటి అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని చుట్టుపక్కల రైతులు, పరిసర గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు,

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే జారెకు వినతి పత్రం: ఎస్ఎఫ్ఐ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 10 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ముప్పై శాతం నిధులు కేటాయించివిద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ చరణ్ అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణకు అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో జానికిపురం గ్రామంలో వినతి పత్రం అందజేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి అని అదేవిధంగా అశ్వరావుపేటలో నూతన డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని కోరారు.రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి 6,500 కోట్లు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడానికి కృషి చేయాలనని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.అద్దె భవనంలో నిర్వహిస్తున్న టువంటి ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో కొత్తగా కేటాయించబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని ములకలపల్లి జూనియర్ కళాశాల క్యాంపస్ ప్రాంతంలో ఎస్టీ గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. ములకలపల్లి మండలంలో సుమారు 50 కిలోమీటర్ల పరిధిలో



విద్యార్థులు సరైనా బస్సు సౌకర్యం లేక మారుమూల ప్రాంతాల నుండి అనేక ఇబ్బందులు పడుతూ రోజు ప్రయాణ కష్టాలు ఎదుర్కుంటున్నారు అని వారికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో మెనూ సక్రమంగా అందేవిధంగా అధికారుల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాల ల్లో కొత్త మెనూ సక్రమంగా అందే విధంగా విద్యార్థులకు డైట్ బిల్స్ పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అఖిల్,పవన్ పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ఖమ్మం

# కలెక్టర్కు వినతి పత్రం అందజేత

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్..



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంఖమ్మం రూరల్ మండలం పలు రైతులు తమ సమస్యలను ఎం, ఎల్, సి, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ దృష్టికి తేవడంతో నేడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ని కలిసి తన దృష్టికి వచ్చిన రైతు సమస్యలను వివరించి పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం రైతులను నేరుగా జిల్లా కలెక్టర్ కి సమస్యలను వివరించేందుకు పలు రైతులకు వారు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , రైతులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వారికి హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య మరియు ఇతర నాయకులు ఉన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి ఖమ్మం జిల్లా మాల మహానాడు నగర కమిట ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 10): సావిత్రిబాయి పూలే అంటే మనదేశంలో వేలాది సంవత్సరాలుగా శూద్రులు అతిశూద్రులు మహిళలు విద్యను సంపదకు దూరం చేయడం జరిగింది ఆధునిక సామాజిక విప్లవకారుడైన మహాత్మాగాంధీ పూలే విద్య ద్వారానే అణగారిన వర్గాలు చైతన్యవంతమవుతారని ఆయన చేసే సామాజిక కార్యక్రమాలలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు శూద్రులు అతిశూద్రులు విద్యతోపాటు బాలిక విద్య అనేది మహిళలను చైతన్యవంతులు చేయుటకు ఆయన ముందుకు రావడం ద్రోహ పడింది విద్య కోసం ఆనాడు సమాజంలో ఏమైనా ముందుకు రాలేదు అందుకని సావిత్రిబాయికి మొదట ఆయన విద్య నేర్పి ఏమైనా ముందుకు రాకపోతే తొలితర ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే విద్యను అందించారు బాలుర విద్యాలయం తో పాటు బాలికల విద్యాలయం కూడా స్థాపించారు అలాంటి బాలికల విద్యాలయానికి ఉపాధ్యాయులుగా అనేక ఇబ్బందులను కష్టాలను సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్నారు బాలికలను స్కూలు రప్పించడం కోసం ఇల్లు తిరుగుతూ తల్లిదండ్రులకున్న రచ్చ చెప్పి తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఒప్పించే పనిలో చాలా కష్టపడి నిర్వర్తించింది ఆడవాళ్ళకి చదువు వద్దు



అంటూ సూటి పోటీ మాటలు అంటున్న అవి ఏమి పట్టించుకోకుండా సావిత్రిబాయి పూలే విద్యను అందించడం జరిగింది . ఈరోజు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా మాల మహానాడు నగర కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి జాకో ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు కొర్నపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరు మల్లయ్య నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి దోతుల వెంకన్న జిల్లా సలహాదారులు కొట్టి నాగేందర్ అధ్యక్షుడు కొరివి భాస్కర్ జెట్టి సల్మాన్ బాబు నవీన్ బాబు జిల్లా యూత్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో

# మూడోసారి భారత్ విజయం: మాజీ ఎంపీ నామ హర్షం

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 10): దుబాయ్లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్పై 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించడం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నామ భారత్ క్రికెట్ టీంకు అభినందనలు తెలిపారు. ఈ విజయంతో భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్లో తన ఆధిపత్యాన్ని నిరూపించుకుందని ఆయన పేర్కొన్నారు. "ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రతి మ్యాచ్లో అద్భుత ప్రదర్శనతో విజయాన్ని సాధించడం విశేషమన్నారు. కఠిన సాధన, మళ్లీ మళ్లీ విజయాలను సాధించే ఆత్మవిశ్వాసం జట్టులో స్పష్టంగా కనిపించిందంతో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ నాయకత్వం, ఆటగాళ్ల సమిష్టి కృషి, సమర్థమైన ప్రణాళికలతో భారత క్రికెట్ జట్టు అగ్రస్థాయిలో నిలిచిందన్నారు. ఈ గెలుపు భారత క్రికెట్కు గర్వకారణం," అని నామఅభిప్రాయపడ్డారు. ఆటగాళ్ల స్ఫూర్తిదాయ



కమైన ఆటతీరుతో ఈ విజయ యాత్ర కొనసాగాలని, భవిష్యత్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా అని తెలిపారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ని కోరినఎమ్మెల్యే& ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్..



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 10): ఖమ్మం రూరల్ మండలం పలు రైతులు తమ సమస్యలను %మీఎల్ సి% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ దృష్టికి తేవడంతో నేడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ని కలిసి తన దృష్టికి వచ్చిన రైతు సమస్యలను వివరించి పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం రైతులను నేరుగా జిల్లా కలెక్టర్ కి సమస్యలను వివరించేందుకు పలు రైతులకు వారు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , రైతులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వారికి హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య మరియు ఇతర నాయకులు ఉన్నారు.

## ఉద్యమ కళాకారుడికి అరుదైన గౌరవం



కొత్తగూడెం టౌన్ మార్చి10( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సాంస్కృతిక సౌజన్యంతో భారత్ విభూషణ్ అవార్డు 2025 తో సత్కరించింది విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అంగరంగ వైభవంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్రభారతిలో పురస్కారం అందుకున్నారు తెలంగాణ ఉద్యమ ధూమ్ ధామ్ గాన కోకిల అవార్డు మాకెంతో సంతోషం కలిగింది మారు మూల ప్రాంతంలో పుట్టిన దళిత బిడ్డ ,మామిడి గుండాల పేరు ప్రతిష్టలు రాష్ట్ర రాజధానిలో ప్రస్తావనకు తీసుకుని రాగలగడం ఆయా రంగాల్లో కృషి పట్టుదల తో సాధించగలగుతం నిజంగా అదృష్టమేబొమ్మెర పెద తిరుపతయ్య -నర్సమ్మ ల పుత్రరత్నం,మా మామిడి గుండాల ఆణిముత్యం,సార్థక నామధేయం మామిడిలో మాణిక్యంమా చినముత్యం మా గ్రామస్తులందరి ఆశీర్వాదాలు తో ముందు, ముందు మరెన్నో అవార్డులు, రివార్డులు, సత్కారాలు సాధించి ఇంకా అభివృద్ధి పథం లో సాగాలని కోరుకుంటూఆత్మీయ హార్దిక శుభాకాంక్షలు

## మిర్యాలగూడ ప్రణయ్ హత్య కేసులో రేపు నల్లగొండ రెండో అదనపు సెషన్స్ కోర్టు తీర్పు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 10): కులాంతర వివాహం చేసుకుందని 2018 సెప్టెంబర్ లో ప్రణయ్ ని హత్య చేయించిన అమృత తండ్రి మారుతీరావు తర్వాత కొన్ని రోజులకు ఒత్తిడి కి లోనై ఖైరతాబాద్ చింతల్ బస్తీ లోని వైశ్య భవన్ లో ఆత్మహత్య చేసుకున్న మారుతీ రావు.ప్రస్తుతం తన తల్లి వద్ద ఉంటున్న అమృత. రేపటి తీర్పుపై ఉత్కంఠ.

## మాతా సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 10): ఖమ్మం : మాతా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలోమహాత్మా పూలేప్రాంగణంలో గల పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం కొట్లాట చేస్తున్నామని , రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్ కల్పించడం హర్షనీయ మని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం వెంటనే 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ చేకూరి చైతన్య , జి నరేందర్ , తీగల రాము , వల్ల హనుమంతు , బీసీ నాయకురాలు చంద్రకాని రమ , గరిడేపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు

# మండుతున్న ఎండలు

వేసవి ప్రారంభంతోనే ఎండలు మండిపోతున్నాయి. మార్చి మొదటివారానికే తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదై ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాది ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణంలో అత్యంత వేగంగా వస్తున్న ప్రతికూల మార్పులు ప్రాణకోటి మనుగడకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. లాభాలే పరమార్థంగా, స్వార్థమే వికాస లక్షణంగా సాగుతున్న పెట్టుబడిదారీ సమాజపు వికృతతత్వానికి ప్రతిఫలన పర్యవసానాలు ఇవి. ముమ్మందు కూడా పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవ మనుగడకే తీవ్ర ప్రమాదం ముంచుకొస్తుందన్నది పర్యావరణవేత్తల హెచ్చరిక. ఉసురు తీసే తీవ్ర ఉష్ణోగ్రతలు, ముంచెత్తే వరదలు, వాయు విలయాలూ, మంచుతుపానులు ఇప్పటికే భూగోళాన్ని భయకంపితం చేస్తున్నాయి. విచక్షణను విడచి కొండాకోనల్ని, ఆకుపచ్చ అడవుల్ని స్వాహా చేయటమే లక్ష్యంగా సాగుతున్న స్వార్థపరత్వానికి ఇవి ప్రకృతి మోగించే ప్రమాద ఘంటికలు.వాతావరణంలో వస్తున్న ప్రతికూల మార్పులు ఎండలు పెరగటానికో, శీతల గాలులు శివమెత్తటానికో, అతివృష్టికో అనావృష్టికో పరిమితం కావు. మానవ మనుగడకు సంబంధించిన అన్ని అంశాల మీదా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. కొత్త జబ్బులు ప్రబలటానికి, తీవ్రం కావటానికిబీ పంట దిగుబడులు తగ్గటానికి, శ్రామికుల పనిదినాలు హరించిపోవటానికి, ప్రగతి మందగించిపోవటానికి కూడా కారణమవుతున్నాయి. భూగర్భ జలాలు దారుణంగా అడుగంటి పోయి, తీవ్ర నీటి ఎద్దడిని సృష్టిస్తున్నాయి. సాధారణంగా వేసవిలో తీవ్రంగా వడగాడ్పులు వీచే రోజులు మనదేశంలో ఒకప్పుడు 4 నుంచి 8 ఉంటే, గత సంవత్సరం 37 నమోదయ్యాయి. ఇండియాలో వడగాడ్పుల తీవ్రత ఏడాదికేడాది పెరుగుతోందని ది లాన్సెట్ అధ్యయనం ఇటీవల తెలియజేసింది. వడగాడ్పు మరణాలు పదేళ్లలో 55 శాతం మేర పెరగాయని కూడా నివేదించింది. భవిష్యత్తులో వేడిగాలుల తీవ్రత, సాంద్రత మరింత పెరుగుతాయనిబీ ఉష్ణ తరంగాలు ఉధృతమవుతాయని ఐఐటి బాంబే, ఆస్ట్రేలియాలోని మోనాష్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేసిన పరిశీలన వెల్లడించింది. దక్షిణాసియాలో ఎండల ప్రభావం భారతదేశంలోనే చాలా వేగంగా పెరుగుతోందని కూడా ఆ నివేదిక పేర్కొంది.మన రాష్ట్రంలో ఎండలు పెరగటానికి ముందే అనేక జిల్లాల్లో నీటిఎద్దడి ఎంత తీవ్రంగా ఉందో వార్తాకథనాలు చెబుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ దుస్థితి ఇంకా తీవ్రతరమవుతుంది. 4,203 గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, 2,665 నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇప్పటికే నివేదించింది.

# విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకె సైన్స్ ఎగ్జిబిషన్

## ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్



కల్లూరు మార్చి10(తెలంగాణ పత్రిక): విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రిన్సిపల్ ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ పాల్గొని రెబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. గత వారం రోజులుగా దీనిపై విద్యార్థులు ఈ కార్యక్రమం మీద అవగాహన పెంచుకొని ఈరోజు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.విజ్ఞాన శాస్త్ర



సిద్ధాంతాలను విద్యార్థులు అర్థం చేసుకొని వాటిని సరళంగా విశదీకరించి చక్కటి ప్రయోగాలతో ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని వారే స్వయంగా ప్రయోగ పరికరాలను మన ఇండ్లలో,స్కూల్లో దొరికే వస్తువులను ఉపయోగించి తయారు చేయటం గొప్ప విషయం అన్నారు. దీనిని బట్టి విద్యార్థుల మేధోశక్తి ఏ విధంగా డెవలప్ అవుతుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి, నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు .ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తి పెరిగి వాటి లోతుల్లోకి వెళ్లి అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. శాస్త్ర సిద్ధాంతాలపై చక్కని అవగాహన చేసుకోవడమే కాకుండా, వాటిని సామాన్య పరికరాలతో అందరికీ అర్థం అయ్యేలా విశదీకరించే స్థాయికి ఎదిగారని అన్నారు. విద్యార్థులలో వైజ్ఞానిక స్ఫూర్తి పెంచడానికి ప్రతి ఏడాది ఈ విధంగా సైన్స్ ప్రదర్శన చేసి అందరు విద్యార్థులను పాల్గొనేలా చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఈ సైన్స్ ఎక్స్పోలో విద్యార్థులు 78 రకాల ప్రాజెక్టులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎక్స్పో ను తల్లిదండ్రులు స్వయంగా పరిశీలించి తమ పిల్లల మేధో శక్తిని చూసి సంతోషించారు. సైన్స్ ఎక్స్పోలో పొల్యూషన్ పై ఎక్కువ మంది విద్యార్థులు ఫోకస్ పెట్టడం ఆశ్చర్యానికి గురిచేసిందని,నైట్రిక్ యాసిడ్ విశ్వవాయువులు ఏవిధంగా కంట్రోల్ చేయాలి, వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అనేది గొప్ప విషయం అన్నారు. పొల్యూషన్ వల్ల చారిత్రాత్మక కట్టడాలు,జీవ జంతువులకు, మానవ మనుగడ కు ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని వారు తెలియజేయడం గొప్ప విషయం అన్నారు.ఫ్యాక్టరీల ద్వారా వాతావరణం లో కలిసే విషవాయువులు ఏ విధంగా తగ్గించాలి, వాటిని ఎలా నియంత్రంచోచ్చు అన్న విషయంపై వారు అవగాహన కలిగి ఉండడం చూస్తే ఆశ్చర్యాన్ని గురిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులు హైడ్రాలిక్ బ్రిడ్జి, ఆమ్ల వర్షాలు, మ్యాగ్నెట్ స్పీడ్ బ్రేకర్స్, పొల్యూషన్,అస్తిపంజరం,3డి ఇమేజ్,జియో సైన్స్,యాంప్లి ఫ్లేయర్ బోర్డ్,ల్యాండ్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్,వాటర్ పొల్యూషన్,నీటి చక్రం,వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,ఎకో,ఫ్రెండ్లీ ఎనర్జీ సోర్సెస్,రక్త పరీక్షలు,వాటర్ సైక్లింగ్,రవాణా వ్యవస్థలో రకాలు, కేబుల్ కార్, ఇండియన్ కరెన్సీ,డ్రిప్ ఇరిగేషన్ వంటి పలు రకాల ప్రాజెక్టులపై చక్కటి ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నాగేశ్వరావు,రామకృష్ణ,యాకూబ్, నాగభూషణం,ప్రియాంక,శ్రీలక్ష్మి, కృష్ణకుమారి,అప్పారావు, నాగరాజు,శ్వేత,చైతన్య వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపిదే అధికారం

## 17 రాష్ట్రాల పర్యటన అనంతరం మద్దిశెట్టి మనసులోని మాట

సత్తుపల్లి మార్చి 10 (తెలంగాణ పత్రిక):యావత్ భారతదేశంతో పాటు ప్రపంచ దేశాల నేతలు మెచ్చిన నాయకుడిగా,తన పరిపాలన విధానంతో దేశ ప్రజల మనసులను గెలుచుకొని హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా ఎన్నిక కావడం మోడీకే సాధ్యమని బిజెపి బిజెఎం సి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అన్నారు.ఆయనకున్న పరిపాలన దక్షిత, ప్రజాసంక్షేమంపై అవగాహన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవగతమవుతుందని రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని అన్నారు. ఆయన మీడియాతో ముచ్చటిస్తూ ఆయన మనసులోని ఆలోచన విధానాన్ని పంచుకున్నారు.కొన్ని విషయాలు ఆయన మాటల్లోనే....

ప్రశ్న: తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తదని అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నారు

మద్దిశెట్టి: దేశ వ్యాప్తంగా 17 రాష్ట్రాలల్లో బిజెపి పాలిత ప్రాంతాల్లో పర్యటించాను.బిజెపి నేతలకున్న ప్రజాదక్షిత,పార్టీ నిబద్ధత, పరిణితి చెందిన రాజకీయవేత్తలుగా ఉన్న తీరు దగ్గరుండి చూశానని ఇప్పటికే తెలంగాణలో బిజెపి తన ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ పోతుందని మోడీ నాయకత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే తెలంగాణలో బిజెపి పాగా వేసేందుకు కీలకం కానున్నాయి.

ప్రశ్న: పార్టీ అభివృద్ధికి మీరేమీ చేయగలరు...?
పార్టీకి ఏ విధంగా ఉపయోగపడగలరు..?

మద్దిశెట్టి మద్దిశెట్టి కోసం పనిచేయడానికి దాదాపు రెండు లక్షల పైచిలుకు అభిమానులు ఉన్నారు. వారు అందించే ఆదరాభిమానాలతో నాకు ఆరు జిల్లాలలో ఉన్న అనుబంధాలతో 150 మందిని కాషాయం సర్పంచ్ లుగా గెలిపించుకొని బిజెపికి బహుమతిగా ఇస్తాను.

ప్రశ్న: మీరు ఆశించినట్లే అధికారంలోకి వస్తే ఓకే..
ఒకవేళ రాకపోతే ఏంటి పరిస్థితి..?

మద్దిశెట్టి: రాకపోవడం అనే ముచ్చటే లేదు.ఖచ్చితంగా తెలంగాణలో కాషాయం జెండా ఎగురుతుంది. గత ఎన్నికలను పరిశీలిస్తే అభ్యర్థులు లేని ఏరియాలో కూడా బిజెపి ఓటింగ్ శాతం పెరిగింది.ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది.బీజేపీ నాయకత్వం పార్టీని బలోపేతం చేసే పనిలో ఉన్నారు.తెలంగాణలో కమలం వికసించడం ఖాయం. ఒకవేళ రాలేదే అనుకోండి రాష్ట్రాన్ని వదిలేసిపోతా..! అంత ఖచ్చితంగా చెపుతున్నానంటే మీకు పార్టీ నాయకత్వంపై నాకు ఎంతటి నమ్మకము ఉందో అర్థం చేసుకోవాలి.

ప్రశ్న: గతంలో కొన్ని సమస్యలు ఎదుర్కొన్నారనేది వాస్తవమా..? వాస్తవమైతే నమ్ముకున్న పార్టీ ఏ విధంగా సహాయపడింది..?.

మద్దిశెట్టి:ఎదుర్కొన్న మాట వాస్తవమే ఇప్పటికి ఎదుర్కొంటున్నాను. కానీ నేను ఆపదలో ఉన్నప్పుడు బిజెపి నన్ను ఆదుకొని అక్కున చేర్చుకుంది. జీవితాంతం రుణ పడడమే కాకుండా బిజెపి
అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా...

ప్రశ్న: ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నారు..?

మద్దిశెట్టి ప్రస్తుతానికి వాటి గురించి ప్రస్తావించదలుసుకోలేదు.. అలాగని ఎవరు పై కక్ష సాధింపు ఉండదు. ఏ పార్టీకి గాని, అధికారులకు గాని వ్యతిరేకిని కాను. ప్రస్తుతం నా ముందు ఉన్న లక్ష్యం బిజెపి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందించడమే..అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను ఆదివాసీలు, గిరిజనులకు పంపిణీ చేయడం జీర్ణించుకోలేని కొంతమంది అగ్ర నాయకులు పన్నిన రాజకీయ వ్యూహం.

ప్రశ్న:సుమారు ఎన్ని ఎకరాలు పంపిణీ చేయించారు.

మద్దిశెట్టి వేల ఎకరాలు.

ప్రశ్న: ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న...
బిజెపి ఎందుకు దగ్గరకు తీసుకుంది..?.



మద్దిశెట్టి: ఆరోపణలు నాకు కొత్తెవి కాదు.. కావాలని ఎవరు సమస్యను కొనితెచ్చుకోరు. అలాగని ప్రజా నాయకుడిని ఎవరు వదులుకోరు.ప్రజలే నా ధైర్యం ప్రజల తర్వాతనే నేను.న్యాయమైన పోరాటానికి ప్రజలే నాకు అండగా ఉన్నారు. ప్రస్తుతం బిజెపి మద్దతుగా నిలబడింది.దాదాపు 670 గ్రామాలలో నాపై అభిమానం చూపే ప్రజలున్నారు అదే నా ధైర్యం.

ప్రశ్న: ఉద్యమ నాయకుడిగా మొదలైన మీ ప్రస్థానం రాజకీయవేత్తగా ఎదిగారు.ప్రస్తుతం రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలపై మీ అభిప్రాయం ఏంటి..?.

మద్దిశెట్టి: ప్రజలను మోసం చేసే అధికారులు ఉన్న ప్రతి చోట అన్యాయం జరుగుతుంది. అన్యాయాన్ని ప్రశ్నించే నిజమైన ప్రజానాయకుడు కావాలి. కానీ నికార్సైన రాజకీయ లక్షణాలు కలిగిన నాయకులే కరువయ్యారు. వాళ్లను వెన్నుపోటు పొడిచే నేతలు ఎక్కువయ్యారు. ప్రజాస్వామ్యా నికి నిస్వార్థమైన ప్రజాప్రతినిధులుఅవసరం. అది నా అభిప్రాయం మాత్రమే. వ్యవస్థలో మార్పు రావాలంటే పారదర్శకంగా పరిపాలన జరగాలి.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

## సిపిఐ పార్టీ ఆఫీస్ లో ఘన 128 వ వర్ధంతి నివాళులు అర్పించారు



సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు:వనపర్తి మార్చి10 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి: సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు అన్నారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి పార్టీ ఆఫీసులో సావిత్రిబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, అనేక కష్టాలను ఎదుర్కొని మహిళలు బాలికలకు విద్యను అందించారన్నారు. భర్త జ్యోతిరావు పూలే సహకారంతో బాలికల పాఠశాలలను నడిపారన్నారు. చదువుల తల్లిగా బడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఆమె ఆశయాలను సాధించాలన్నారు. సిపిఐ నేతలు శ్రీరామ్ మోష, రాబర్ట్, కుతుబ్, చంద్రయ్య, నరసింహయ్య శెట్టి, అబ్రహం, భాస్కర్, మసప్ప తదితరులు పాల్గొన్నారు.

# పూణే స్టడీ ట్రిప్ గురించి వివరణ

## - ఖమ్మం కార్పొరేషన్ విలేకరుల సమావేశంలో

## మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ- ఖమ్మం కార్పొరేషన్



తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమ్మం:ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్ నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం, పూణే స్టడీ ట్రిప్ వెళ్లిన అనుభూతులను విలేకరుల సమావేశంలో మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ వివరించారు. ముత్తమాల రివర్ ప్రాజెక్టు వంద ఏళ్ల నీటి ఉధృతి అంచనా వేశారు. మూడు అడుగులు అధికంగా పొటెక్షన్ వాల్ నిర్మాణాలు పూణె నగరానికి గ్రౌండ్ వాటర్ రీచార్జీ కోసం చెక్ డ్యాములు నిర్మాణం ముత్తమాల నది లోపల హైదువందల మీటర్లు కు ఒక ఘాట్లు ఏర్పాటుచేసి అక్రమ నిర్మాణాలు తొలగింపుతో ముత్తమాల రిజర్వ్ పరిరక్షణ మురుగు నీటి శుద్ధితో సేంద్రియ ఏరువులు, పార్కులకు తిరిగి నీటి వినియోగనికి అండర్(డ్రైనేజి సిస్టమ్ ఇంటింటి చెత్త సేకరణ స్వచ్ఛ కొ ఆపరేటివ్ సంఘాలతో ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుంది. ఇంటింటి చెత్త సేకరణలో ర్యాడ్ పిక్కర్స్ ,స్వచ్ఛ సంఘాల నిర్వహణ బాగుంది. రెండు వేల మంది ర్యాడ్ పిక్కర్స్తో సంఘాలను ఏర్పాటు చేశారు. పంపటం ద్వారా అధికంగా ఆదాయం తడి, పొడి, ప్లాస్టిక్, హానికారిక చెత్తను విడి విడిగా సేకరిస్తున్నారు. ఏ రోజుకారోజు శుద్ధి చేసి బయో గ్యాస్, సేంద్రియ ఏరువులు, పేపరు పరిశ్రమకు తరలిస్తున్నారు అంతేకాకుండా ప్రతి ఫంక్షన్ హాల్లోను వ్యర్థాల శుద్ధి విదానం అమలులో ఉంది. ఫంక్షన్ హాల్ నిర్వాహకులే వ్యర్థాలను బయోగ్యాస్, సేంద్రియ ఏరువులు ఉత్పత్తి ర్యాడ్ పిక్కర్స్ కూడా ఫంక్షన్ హాల్స్ బయో గ్యాస్, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు (ట్యాక్స్ మినహాయిలపు) మహిళ సంఘాలు ఏర్పాటు ఒకటి నుంచి ఇరవై మందితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అధ్యక్షురాలు, ఉప అధ్యక్షురాలు, కార్యదర్శి ముగ్గురుతో బ్యాంకు ఎకౌంట్స్ ఏర్పాటు దీని ద్వారా అవినీతి తగ్గుతోంది. ప్రతి ఐదుగురు సభ్యురాలు కలిసి ఉమ్మడిగా వ్యాపారం చేస్తున్నారు. 5, ట్రాంజెండర్లుకు ఉపాధి కోసం సెక్యూరిటీ, ఇతర అవసరాలకు ఉద్యోగాలు కేటాయించారు. పురుషులతో సీఐజీ(కమ్యూడిటీ ఇన్ఫట్రస్ట్ గ్రూప్) సంఘాలను ఏర్పాటు చేశారు. కుక్కల అపరేషన్ బాగుంది పూణెలో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పశుసంవర్ధశాఖ నిర్వహిస్తోంది. ఆపరేషన్ తర్వాత కుక్కలు ఆరోగ్యంగా బలంగా ఉంటున్నాయి. పూణే నగరంతా కార్పొరెట్ కంపెనీలనుంచి సి.ఏస్.అర్ . ఫండ్సస్ ను మెడికల్ కాలేజి, స్కూల్సు, సర్కిల్స్ కి అభివృద్ధికి ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వారితోపాటు కార్పొరేటర్లు, కొత్తపల్లి నీరజ, కర్నాటి కృష్ణ, బి జె క్లేమేట్, మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్ కుమార్,ఈఈ కృష్ణలాల్, ఉన్నారు.

# సావిత్ర బాయి పూలే సేవలు మరువలేనివి

## బహుజన్ సమాజ్ పార్టీలో పలువురు చేరకలు



చర్ల మార్చి 10 (తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు, క్రాంతి జ్యోతి, మాతా సావిత్రి బాయి పూలే 128 వ వర్దంతి కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ సావిత్రి బాయి పూలే ను స్మరించుకుంటు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వేల సంవత్సరాలుగా విధ్యకు దూరమై అజ్ఞానంతో బానిసలుగా బ్రతుకు తున్న మహిళలు, ఎస్సీ, ఎస్టి, బిసి ప్రజలను విధ్య అందించడం ద్వారా బాగుచేయవచ్చు అని భావించి తన భర్త మహాత్మా జ్యోతి రావు పూలే ద్వారా తాను విద్యనభ్యసించి ఆయన ప్రారంభించిన సత్యసోదక్ సమాజ్ సంస్థ ద్వారా గ్రామాలలోకి వెల్లి విధ్యలేని వారికి విధ్యనేర్పిన మాహా సాధ్వి అని కొనియాడారు. వితంతు వివాహాలు, అనాధ ఆశ్రమాలు, పాఠశాలలు, హాస్టల్స్ ఎన్నో నిర్వహించి మహారాష్ట్ర లో ప్రభలిన ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తూ అదే వ్యాధి సోకి 1897 మార్చి 10 వ తేదిన మరణించారని, ఆఖరిస్వాశ వరకు బహుజన ప్రజల బానిసత్వ విముక్తి కై కృషి చేశారని అన్నారు. ఆవిడ ఆశయ సాధన కై బహుజన ప్రజలు విధ్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రాణించడం ద్వారా ఘన నివాళ్లు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమ అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ లో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు గండూరి శ్రీను, అమరవాది యశోదరెడ్డి, బోడ ప్రశాంత్ లకు ఆయన పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వాని%శీ%చారు. పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చినందుకు వారి కుటుంబాలకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందన్నారు. బహుజనులంతా ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని అందుకొరకై బీఎస్పీ పార్టీతో బహుజనలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, భద్రాచలం నియోజకవర్గం కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## గట్లకానిపర్తిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ,మార్చి10, (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకంటే ముందు ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఇళ్లు లేని అర్హులందరికీ ఇందిరమ్మ పథకంలో ఇళ్లు మంజూరు చేసి చేస్తామని చెప్పారు. ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారులకు దశల వారీగా బిల్లులను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారు అయిన దొడ్డి జమున – శంకర్ లకు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించగా, ఎమ్మెల్యే జీఎస్సార్ కు ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు



సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ నందీశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా
# కలిసిన వడ్డెర సంఘం నాయకులు



యాచారం మార్చ్ 10 (తెలంగాణ పత్రిక):–యాచారం మండలం పోలిస్ స్టేషన్ కి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నందీశ్వర్ రెడ్డి ని సోమవారం వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వడ్డెరుల యొక్క న్యాయమైన,చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. చట్టాల పరిరక్షణకు అందరి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర యువజన సంఘం,చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్,జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్,మండల అధ్యక్షులు గండికోట వెంకటేష్,మండల కమిటీ సభ్యులు గండికోట శ్రీను పాల్గొన్నారు.

# కలెక్టర్ గారూ.. మా కన్నీళ్లను తుడవండి..

### - ఇద్దరు కొడుకులు ఉన్నా.. మేము అనాధలుగా మారాము.- వృద్ధాప్యంలో ఆకలితో కన్నుమూసేలా ఉన్నాము- ప్రజావాణిలో కలెక్టర్కు వృద్ధ దంపతుల మొర

వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 10 తెలంగాణ పత్రిక:కలెక్టర్ గారూ.. మా వృద్ధ దంపతుల కన్నీటి గాధను వినండి.. కనికరించి మా కన్నీళ్లను తుడవండి.. జీవితంలో చివరి అంకంలో ఉన్న వృద్ధ తల్లిదండ్రులకు పూట బువ్వ పెట్టని పుత్రుల నిర్వాకంతో ఆ దంపతులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు మొరపెట్టుకున్నారు.. డెబ్బై ఏళ్లు దాటిన మాకు ఇద్దరు కుమారులు ఉన్నప్పటికీ మమ్మల్ని చేర దీయకపోవడంతో పస్తులతో చనిపోయేలా ఉన్నామని చివరికి ఆ వృద్ధ దంపతులు ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేసిన ఉదంతం సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ కు చెందిన దేశి కొమురయ్య, శివలక్ష్మి దంపతులకు సత్యనారాయణ, కాశీనాథం అను ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒక కుమారుడు హైదరాబాద్ లో నివాసం ఉంటుండగా మరో కుమారుడు వెల్దుర్తిలో వ్యాపారం చేస్తున్నాడు. తల్లిదండ్రుల కృషితో అర్థికగా బాగానే ఉన్నా, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు మాత్రం పట్టించుకోవడం లేదని స్వయంగా తల్లిదండ్రులు మెదక్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. భోజన వసతితో



పాటు బాగోగులు చూసుకుంటే చాలని వారు విన్నవించుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటి రెప్పలా చూసుకోవాల్సిన పుత్రులు వారిని పట్టించుకోకుండా వదిలేయడంపై వారిని చూసిన వారంతా అయ్యో పాపం అంటూ జాలి పడ్డారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ బాధిత తల్లిదండ్రులకు చట్ట ప్రకారం న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

చిన్నంబావి మర్చి 10 తెలంగాణ పత్రిక: చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో 7 వార్డుల్లో మూడు నెలలుగా త్రాగునీటి సమస్య ఉందని,వెంటనే పరిష్కారం చేయాలని వార్డు కి సంబంధించిన యువకులు గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందచేశారు.. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 7 వార్డు కు మంచినీరు అందిచ్చే వద్ధిమాన్ వాగు బోరు చెడిపోవడంతో త్రాగునీటికి తీవ్ర సమస్య ఏర్పడిందని గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలో లక్ష్మిపల్లి స్టేజీ సమీపంలో గల అవ్వ కాడి బోరు నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని అసలే వాపోయారు. అసలే వేసవి కాలం త్రాగునీటికి ఇలా ఇబ్బంది పడుతున్న పట్టించుకోవట్లేదని ఇకనైనా సమస్య త్వరగా పరిష్కారం చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం ఇవ్వగా



త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారని తెలిపారు. కార్యక్రమంలో యువకులు ఎలుక సురేష్ యాదవ్, కంది మహేష్ యాదవ్, తదితరులుపాల్గొన్నారు.

## 'దగ్ధమైన పశుగ్రాసం' నష్టపోయినరైతులను
# ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం పార్టీ శ్రేణులు

పెబ్బేరు మార్చి10 ( తెలంగాణ పత్రిక): పెబ్బేరు మండల పరిధి గుమ్మడం గ్రామంలో గడ్డివాములు దగ్ధమై, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం బృందం దగ్ధమైన గడ్డివాములను పరిశీలన చేశారు. అనంతరం నష్టపోయిన రైతులతో మాట్లాడరు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి,మండ్ల రాజు మాట్లాడుతూ...గుమ్మడం గ్రామంలో ఆదివారం రోజు రాత్రి 7 గంటల 15 నిమిషాలకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నలుగురు రైతులకు సంబంధించిన వరి గడ్డివాములు,బుడ్డ పొట్టు దాదాపు 2లక్షల విలువైన పశు గ్రాసం దగ్ధం కావడం జరిగింది. పశుగాసం ని దగ్ధం చేసిన వ్యక్తిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,

వారికి నష్టపరిహారం చెల్లించాలి,పశువులకు పశుగ్రాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెబ్బేరు శాఖ కార్యదర్శి ఎం డి పెద్ద ఖాజా,సిపిఎం మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య,గుమ్మడం సిపిఎం నాయకులు వెంకటస్వామి,గ్రామ పెద్దలు చెన్నయ్య,నాగేష్ నష్టపోయిన రైతులు కృష్ణయ్య,మాసూమ్, వెంకటేశ్వర్లు,బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి గత స్వార్థం కోసం కాదు
# ప్రజల కోసం పనిచేస్తాం..

### బిఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి..
### -సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,10, (తెలంగాణ పత్రిక) వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తామని బిఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి,సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు టేకుమట్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో మరియు జిల్లాలో అనేక అక్రమ దందాలు మూడుపువ్వులు ఆరుకాయలుగా వెలుగొందుతున్నాయని, ఇన్ని అక్రమ దందాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గత కొన్ని రోజులుగా అనేక పోరాటాలు చేస్తున్నామని, తద్వారా శాసనసభ్యులు,అధికారులు స్పందించి వాటిని అరికట్టుటకు అనేక చర్యలు తీసుకున్నారని,అందులో భాగంగానే కలికోట–ఓడేడు మానేరు పైన వంతెన నిర్మాణం చేయాలని, అక్రమ టోల్ టాక్స్ రద్దు చేయాలని అధికారులకు వినతి పత్రం అందజేశామని, మరియు కొన్ని పత్రికలు ఇట్టి దందాను గుర్తించి అరికట్టే విధంగా కథనాలు రాసారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, వారి కథనాల మూలంగా అధికారులు టోల్ టాక్స్ ను రద్దు చేశారని, అక్రమ వసూళ్లకు అలవాటు పడ్డ వ్యక్తులు రోడ్ ను జేసీబీ తో ధ్వంసం చేశారని, ఇంత తతంగం జరుగుతున్న ఒకటి రెండు పత్రికలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులకు వత్తాసు పలికే విధంగా కథనాలు రాసారని,పత్రికలు ప్రజలకు



వారధిలా ఉండాలని, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరే విధంగా పనిచేయాలని ఇది జీర్ణించుకోలేని ఒకటి రెండు పత్రికలు వారి స్వార్థం కోసం అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నాయని, మీరెన్ని అసత్య ఆరోపణలు, కథనాలు రాసిన అంతిమ విజయం ప్రజలదే అని, ఎల్లప్పుడు ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామని, ప్రయాణికుల బాధలను అర్థం చేసుకుని వెంటనే రోడ్ గుంతలు పూడ్చి వేయించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కసరవేణి. కుమార్ యాదవ్,కార్మిక విభాగం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## సమాజంలో మహిళలు అన్ని రంగాలలో
# రాణించాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చి 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ స%శీ%గ్వన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో పోటీ పడాలని సూచించారు. విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ మహిళలకు తగిన గౌరవం ఇవ్వాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తుందని గుర్తు చేశారు. రాజకీయంలో పురుషులతో సమానంగా పోటీలో ఉండాలని కోరారు. టిఎన్జిఎస్ జిల్లా నరాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జరుపు కునేందుకు అవకాశం ఇచ్చినందుకు జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ సేవలందించిన మహిళలకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, జిల్లా



సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, మహిళ ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు సాయిలు, శ్రావణ్, లక్ష్మణ్, రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ రాజ్ కుమార్ , సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖదీర్, రాజమణి, శ్రీకాంత్, దత్తు సాయినాథ్ ,వివిధ తాలూకాలో అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సృజన్, ఎల్లారెడ్డి అధ్యక్షులు మహిపాల్ కార్యదర్శి చరణ్ దోమకొండ అధ్యక్షులు సంతోష్ కార్యదర్శి రమేష్ బాన్సువాడ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు వివిధ తాలూకాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే
# గ్రూప్ 1,2,3, ఉద్యోగా ఫలితాలు ఇవ్వాలి

### - ధర్నా చౌక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన-కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



వనపర్తి జిల్లా మర్చి 10 తెలంగాణ పత్రిక ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలో మర్రికుంట ధర్నా చౌక్ దగ్గర ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ అధ్యక్షతన లో ఏర్పాటు చేయడం జరిగింది. మాదిగ నిరుద్యోగులతో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3,ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను వనపర్తి జిల్లా దళిత సంఘం నాయకులు ప్రారంభించారు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు అనంతరం వనపర్తి జిల్లా హ్యూమన్ ఇంటర్నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారు జిల్లా అధ్యక్షులు విశ్వం బాబు, సంపూర్ణ మద్దతు మందకృష్ణ మాదిగకి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ, ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కన్వీనర్, మంద నరసింహ మాదిగ, ఎంఎస్ పి వనపర్తి జిల్లా నాయకులు, గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, తగుల వెంకటస్వామి మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు, గంధం నాగరాజు మాదిగ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు, జోగు శాంతన్న మాదిగ, మాజీ సర్పంచ్ తాడుపర్తి, డాక్టర్ భగవంతు, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు, గంధం కృష్ణయ్య మాదిగ, వి హెచ్ పి ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు, మాలపల్లి మన్యం మాదిగ, మాజీ ఎంపిటిసి సభ్యులు, హ్యూమన్ ఇంటర్నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు, గద్వాల ఆంజనేయులు, జిటి శ్యామ్, కుమార్ మాదిగ, కొత్తకోట మండలం నాయకులు, రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి
# ప్రారంభమైన వలసలు-బీఆర్ ఎస్ పార్టీలో భారీ చేరికలు



తెలంగాణ పత్రిక మర్చి 10 పాన్ గల్ మండలం తెల్లరాళ్ల పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ లకు చెందిన రమేష్, శివతో పాటు దాదాపు 100 మంది నాయకులు కార్యకర్తలు నేడు హైదరాబాద్ సూరారం లో బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు వారిని కడువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ ఎస్ రాష్ట నాయకులు రంగినేని అభిలాష్ రావు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ మా తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేశారని, ఆరు గ్యారెంటి అనే గారడీ మాటలకు మోస పోయాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అధికార పార్టీ ని వదిలి బీఆర్ ఎస్ పార్టీ లో చేరడం చాలా సంతోషంగా ఉంది. రైతులకు రైతు బంధు సాయం వస్తలేదు,

రైతు రుణమాఫీ జరగలేదు, సాగు నీరు లేదు తాగునీరు కరువయింది. కాంగ్రెస్ పార్టీ లో గెలిచిన నాయకులు గెలిచిన తర్వాత ఎన్ని సార్లు మీ ఊరికి వచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చక్రి గౌడ్, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

**- రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు-ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి-రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్**



కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్ల ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్ల చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, గత సంవత్సరం వేసవి సీజన్ లో పంటల స్థితిగతులపై వివరాలు సమర్పించాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరలో వేగంగా జరుగుతున్న పనులు







వరంగల్ జిల్లా మార్చి 10 (తెలంగాణ పత్రిక) ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకుకొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో భక్తులకు మంచినీటి కోసం బోర్లను రిపేర్ చేస్తు భక్తులకు స్నానం చేయడం కోసం కూడా స్థాన ఘట్టాలను కూడా కట్టడం జరిగింది మిగతా సౌకర్యాలు వేగంగా జరుగుతున్నాయిఎమ్మెల్యే ఆదేశాల మేరకుస్థానిక కాంగ్రెస్ నాయకులు సాయిలి. ప్రభాకర్ విరాటి రవీందర్ రెడ్డి , భక్తులకు మంచినీటి సౌకర్యం అవసరం ఉన్నచోట చూపిస్తూ అధికారులకు సహకరిస్తున్నారు

## జిల్లా పాలనాధికారిని కలిసిన సీపీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి:-10 నిజామాబాద్ నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి.సాయి చైతన్య సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన సీ.పీ ని కలెక్టర్ స్వాగతిస్తూ, అభినందనలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, సీ.పీ పాల్గొన్నారు.

## ఆటో ఢీ: విద్యార్థికి గాయాలు



నిజామాబాద్ జిల్లా ప్రతిదాని (తెలంగాణ పత్రిక) మార్చి:-10ఆటో ఢీకొని ఓవిద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన నగరంలోని కంఠేశ్వర్ మీసేవా కేంద్రం వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనలో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. సుభాష్నగర్లోని కాకతీయ ఒలింపియాడ్ లో విద్యార్థి కౌషిక్ 9వ తరగతి చదువుతున్నాడు. సోమవారం ఉదయం స్కూల్కు వెళ్లేందుకు కంఠేశ్వర్లోని మీసేవా కేంద్రం వద్ద సైకిల్ పై రోడ్డు దాటుతుండగా ఆటో బలంగా ఢీకొట్టింది. దీంతో కౌషిక్కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు బాలుడికి స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాలుడి తండ్రి ప్రసాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా.. ఈ కేసులో రాజీ కావాలంటూ అప్పుడే పలువురు ఒత్తిడి తేవడం గమనార్హం.

## ఏఎంసి చైర్మన్ పై తహసీల్దార్ కు పిర్యాదు

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 10.పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో పేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాలను కోటగిరి గుమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు అతని అనుచరులతో కలిసి కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ మాజీ ఎంపీటీసీ సోన్ కాంబ్లె సాయిలతోపాటు గ్రామస్తులు తాహసిల్దార్ గంగాధర్ కు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు పేదల కోసం ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారని పేర్కొన్నారు. గతంలో అక్కడ సరైన వసతులు లేక నిర్మాణాలు చేపట్టలేక పోవడంతో కొంతమంది కబ్జాలు చేసుకుని స్థలాన్ని చదును చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అక్రమాలకు గురికాకుండా స్థలాన్ని కాపాడాలని తహసీల్దార్ గంగాధర్ కు కోరారు. ఎంపీటీసీ సాయిలు మాట్లాడుతూ.... స్థలాల కబ్జాపై ఏఎంసీ చైర్మన్ ను అడగగా ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు దిక్కున చోట చెప్పుకోమని బెదిరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళనున్న ట్లు పాత్రికేయులతో తెలిపారు. మాజీ సర్పంచ్ సగ్త్తురాం, సునీల్ దొండయ్య విట్టల్ దిరాజ్ దురుపతయ్య పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి

**- సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఎదగాలి -మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్**



వనపర్తి మార్చి 10 తెలంగాణ పత్రిక ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సావిత్రిబాయి128వ వర్ధంతిని మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సమాజ మార్పు కోరిన మానవతా మూర్తి కవయిత్రి గాయకురాలు సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో స్త్రీపురుష మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నత దంపతులు పూలే సావిత్రి బాయి మహిళా విముక్తి ఉద్యమాలకు పునాది భారత దేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు శూద్ర అతిశూద్ర పీడిత ప్రజల స్త్రీలకు తొలిసారి సామాజిక న్యాయ ఉద్యమాలు నడిపిన గొప్పనైన వీరవనిత కవిగా గాయకురాలిగా కావ్య పూలే రచయితగానూ సంఘ సంస్కారిణిగా సమాజానికి ఎనలేని సేవ చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలోన చదువుల తల్లి సావిత్రి బాయి పూలేకుల వ్యవస్థను మరి మానవహక్కులు కోల్పోయిన శూద్ర కులాల వారికి అన్ని కులాల మహిళలకు హిందూ సమాజం ఆదిత్య వర్గాలపై శతవిధాల పోరాడిన తొలి భారతీయ విద్యావేత్త సావిత్రిబాయి 1848లో పూణేలోని బుధవార్ పేటలో జనవరి 1 బాలికలకు పాఠశాలను స్థాపించి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టి స్త్రీ శక్తిని నిరూపించిన మహోజ్ఞాన యోధురాలు మన సావిత్రిబాయి పూలే, పాఠశాలలో నలుగురు బ్రాహ్మణులు, ఒక మరాఠీ, గొల్ల విద్యార్థులతో మొత్తం ఆరుగురు మాత్రమే ఉండేవారు భారత భారతదేశాన మహిళల కోసం సావిత్రమ్మ మొట్ట మొదటిసారిగా బాలిక పాఠశాల స్థాపించిన విద్యదాత సావిత్రమ్మ సావిత్రిబాయి స్త్రీ విముక్తి కోసం శిరోముండనం, సతీసహగమనం బాల్య వివాహనిషేధం, మద్యపాన నిషేధం, నిమ్న కులాల కోసం ప్రత్యేకమైన పాఠశాలను ఏర్పాటు చేసి, బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె, మొట్టమొదటి వితంతు వివాహాలు జరిపించడం నిమ్న కులాల కోసం, మహిళల కోసం ప్రత్యేకమైన అనాథాశ్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది సత్యశోధక్ సమాజ్ సమాజం ద్వారా మహిళలు సమాజంలో ఉన్న నిమ్న కులాలు అభివృద్ధి కోసం నిత్యం పరితపించిన మనిషిని మహాజ్ఞానులుగా తీర్చిదిద్దడానికి అహోరాత్రులు శ్రమించిన మానవతా మూర్తి సావిత్రి భాయి పూలె, మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రి బాయి పూలే మహనీయుల స్ఫూర్తితో ప్రతి దళిత బహుజన వర్గాలు చదవాలి ఎదగాలి సమాజం కోసం పాటుపడాలని ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు ఈనాడు రాజారాంప్రకాష్ కోరారు, ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి పాల్గొని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గురించి మాట్లాడారు, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘంజిల్లా అధ్యక్షుడు బాలేమియ, మాజీ జెడ్పిటిసి సభ్యుడు కొమ్ము వెంకటస్వామి, రిటైర్డ్ తాసిల్దార్ యేసయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు కలకొండ శ్రీనివాసులు శెట్టి, కళాకారుడు మీదిండ్ల కృష్ణయ్య, రెడ్డి సేవా సంఘం నాయకుడు రఘునాథ్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రమేష్ చారి, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు

## నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



శ్రీరంగాపూర్ మండల్ తెలంగాణ పత్రిక మార్చ్ 10: నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా నిలుస్తాయని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు. సోమవారం రోజు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మరియు గ్రామాలలో దాతలు, ప్రజల భాగస్వామ్యంతో పోలీసుశాఖ ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు, కంట్రోల్ పాయింట్లను శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సిసి కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని చెప్పారు. అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాలలో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. అంతే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భంలో చాలా కేసులలో గుద్ది పారిపోయే వాహనాలను గుర్తించే అవకాశం సైతం సిసి కెమెరాలతో కలుగుతుందన్నారు. శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలను సహకరిస్తూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలని ఆయన కోరారు.శ్రీరంగాపూర్ ఎస్సై. రామకృష్ణ.చొరవ, ప్రత్యేక కృషితో పాటు గ్రామస్తులకు సిసి కెమెరాల ఏర్పాటు పట్ల.అవగాహన కల్పించి చైతన్యం చేయడం ద్వారా ప్రజలు ముందుకు రావడం అభినందనీయమని ఎస్పీ చెప్పారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి ఆర్థిక సహాయం చేసిన దాతలను జిల్లా ఎస్పీ గారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ,రాంబాబు, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, స్నేహ ఫౌండేషన్, రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, రైస్ మిల్ ఓనర్స్ వెంకటేశ్వర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి ప్రభాకర్, నారాయణ వివిధ పార్టీల నాయకులు శ్రీహరి రాజు, వాయిద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎల్లస్వామి, రామేశ్వర్ రెడ్డి, రాముడు, గంగాధర్, రాధాకృష్ణ, గ్రామ ప్రజలు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక కథనానికి స్పందన...



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :తెలంగాణ పత్రిక కథనానికి స్పందన పిట్లం మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్త ం చెత్త పేరు పోయి కంపు కొడుతున్న పరిసరాలు స్వచ్ఛత పై దృష్టి సారించని అధికారులు అను శీర్షికలు సోమవారం తెలంగాణ పత్రికలో ప్రచురించడంతో అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సౌజన్య స్పందించారు పంచాయతీ కార్మికులతో చెత్తను తీపించారు అనంతరం కార్యదర్శి తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుడికి మూడు రోజులుగా అనారోగ్యంగా ఉండడం వలన వల్ల క్లీన్ చేయలేకపోయారని సోమవారం ఉదయం క్లీన్ చేయించాము అని తెలిపారు.

## ఆటో చోరీ పోలీసుల అదుపులో నిందితుడు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-10జీజీహెచ్ నుంచిఆటోను ఎత్తుకెళ్లిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒకటో టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన మోహన్ ఈనెల 5న తన ఆటోను నగరంలోని జీజీహెచ్లో రాత్రి పార్కింగ్ చేశాడు. 6వ తేదీ తెల్లవారుజామున చూసేసరికి ఆటో కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాజాగా సోమవారం బోధన్ బస్టాండ్ ప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా.. ఆటోతో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఖలీద్ బిన్ మహ్మద్ ను అదుపులోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా ఆటోను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ రోజు మున్సిపల్ కార్మికులు మరియు అన్ని విభాగాల అధికారులతో కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డిసమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే వార్షిద కార్మికులు పురపాలక సంఘం పరిధిలో గల అన్ని విభాగాల సిబ్బంది అధికారులతో సమావేశమై సమస్యలు అడిగి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సూచించారు పట్టణాభివృద్ధి కోసం అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవంలో మంత్రి, విప్

**- బడుగు బలహీన వర్గాలకు ఎమ్మెల్సీ టికెట్లు కేటాయించడం చరత్రాత్మక నిర్ణయం**



వేములవాడ, మార్చి,10, తెలంగాణ పత్రిక. సోమవారం వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్టు వసతి గృహ సముదాయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టి, బిసి, బిఆర్ఎస్ ఒక బిసి, సిపిఐ కి, కేటాయించిన సీటు కూడా బీసీకి కేటాయించమన్నారు. ఈ ఐదు స్థానాలు కూడా పూర్తిగా ఎస్సీ, ఎస్టి, బీసీకి, ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా స్వాగతిస్తున్నానని. ఇది చరిత్మాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఇది ఉత్సాహాన్ని ప్రోత్సాహాన్ని తీసుకొని రాబోయే కాలంలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు అందరూ ఐక్యంగా ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ అంశాల్లో ఎదగాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సహచర మంత్రులుకు ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు పేద విద్యార్థులు చదువుకొనే ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు చదువుకునే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం 11 వేల కోట్లతో 55 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం సాంక్షన్ చేయడం దేశ చరిత్రలో విప్లవాత్మక నిర్ణయమని అన్నారు. ఒక విద్యార్థి నాయకుడిగా బలహీన వర్గాల శాఖ మంత్రిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చెప్పారు. ఇది చాలా చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. 11 వేల కోట్లు 55 నియోజకవర్గాల్లో ఈ యంగ్ ఇండియా స్కూల్లు ఏర్పాటు చేయనున్నాము అన్నారు.

# రైతు బంధు ఏది రుణమాఫీ ఏది మా మండలం ఏది సారు అంటూ ఎమ్మెల్యేను నిలదీస్తున్న రైతులు



ఎగంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 10) గర్షకుర్తి గ్రామంలో ఆర్టీసీ బస్సు పున: ప్రారంభం కోసం వచ్చిన ఎమ్మెల్యేను గర్శకుర్తి గ్రామ రైతులు ప్రజలు మా రైతుబంధు ఏది? మా రుణమాఫీ ఎక్కడ మాకు మండలం చేస్తానని ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలు ఏమైంది సారు గెలిచిన సంవత్సరంలోపు మండలం చేస్తానని చెప్పావు అని నిలదీసి గ్రామ ప్రజలు రైతులు అడిగారు అడిగిన వెంటనే చేస్తాను అని చెప్పి హడావుడిగా వెళ్లిపోయారు

# గ్రాండ్ ఛాంపియన్ షిప్ కైవసం

**- గంభీరావుపేట సైమా అకాడమీ క్రీడాకారులు**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 10ఆదివారం స్థానిక ఎం బి గార్డెన్స్ పెద్దపెల్లి లో జరిగిన జాతీయ స్థాయి కుంగ్ ఫు మరియు కరాటే ఛాంపియన్ షిప్ క్రీడల 2025 లో రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట కి చెందిన సైమా అకాడమీ క్రీడాకారులు అండర్ 10,12,14 విభాగం లో ఇండివిజువల్ కటాస్, గ్రూపు కటాస్, వెపన్ కటా విభాగాలలో 18 బంగారు 1 వెండి పథకాలు సాధించి గ్రాండ్ ఛాంపియన్ షిప్ ని కైవసం చేసుకున్నారని అకాడమీ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ విక్రమ్ తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులను ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కరీంనగర్ గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, అకాడమీ గ్రాండ్ మాస్టర్ విద్యాసాగర్, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ యాదగిరి, వివిధ పాఠశాలల ప్రధానోపధ్యాయులు, పి.ఈ. టి.లు, యోగ కోచ్ దేవయ్య, అథ్లెటిక్స్ కోచ్ జంపన్న, అభినందించారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





వేములవాడ,మార్చి,10, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో సోమవారం అమలక ఏకాదశి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ధర్మదర్శనంలో ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. అందరినీ చల్లంగా చూడు స్వామి అంటూ భక్తులు వేడుకున్నారు. ముందుగా తల నీలాలు సమర్పించి స్వామి వారి ధర్మగుండంలో స్థానాలు ఆచరించి , కోడె మొక్కులతో, పాటు కుంకుమార్చన పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

# గర్శకుర్తి మండలాన్ని అడ్డుకున్నది బిఆర్ఎస్ నాయకులే



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చ్ 10) గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ మ్యాక వినోద్ మాట్లాడుతూ గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు కాకుండా అడ్డుకున్నది నాటి బిఆర్ఎస్ పాలకులే అని ఎన్నికల ప్రచారంలో భాగంగా 2005 లో గర్శకుర్తి కి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, 2019, 2023 ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గర్శకుర్తి ని మండల కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చి మరచిపోయింది నిజం కాదా అని ప్రశ్నించారు. గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు గ్రామస్తులు రిలే నిరాహార దీక్ష చేస్తే మండల కేంద్రం ఏర్పాటు చేస్తామని వారి చేత దీక్షను విరమింపజేసి న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆ తర్వాత పత్తా లేకుండా పోయాడని విమర్శించారు. కేవలం బూరుగుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడానికి గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు కాకుండా అడ్డుకున్నది మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్, తంగళ్ళపల్లి, వీర్నపల్లి మండలాల ఏర్పాటు సందర్భంగా అడ్డురాని సాంకేతిక నిబంధనలు గర్శకుర్తి మండలం ఏర్పాటుకు ఎందుకు వచ్చాయో బిఆర్ఎస్ నాయకులు వివరించాలని డిమాండ్ చేశారు. తమ రాజకీయ అవసరాల కోసం గర్శకుర్తి గ్రామస్తులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని దుయ్యబట్టారు. గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్తశుద్ధితో ఉన్నారని, రాష్ట్రంలో మండలాల ప్రక్రియ ప్రారంభం కాగానే గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తారని తెలిపారు. మాట ఇచ్చి మడప తిప్పని గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై చిల్లర వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోమని గ్రామ గ్రామాన అడ్డుకొని తరిమికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డు మహేష్, గంగాధర సుదర్శన్, రామంచ రాజు, శనిగరపు వెంకటేష్ పాల్గొన్నారు.

# గంభీరావుపేట రామాలయాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 10 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన దేవస్థానము 700 సంవత్సరాలుగా నిత్యం అఖండ దీపం తో వెలుగు కోరిన వారికి కొంగు బంగారము గా నిలుస్తున్న శ్రీ సీతారామస్వామి దేవాలయంను జిల్లా ఇన్చార్జ్ విద్యాధికారి జనార్ధన్ రావు సందర్శించారు. ఆలయంలో స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి దేవాలయ చరిత్రను తెలుసుకున్నారు. వీరితో మండల విద్యాధికారి సంటి గంగారం, ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సాగౌడ్ కమిటీ సభ్యులు చేపూరి కిషన్. విజేందర్ రెడ్డి. అక్క పెల్లి బాలయ్య. లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి. ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, పంతుల వారి శంకర్, పొన్నాల బాల్ రెడ్డి. బాలకిషన్ తదితరులు ఉన్నారు.

# ప్రతి పద్మశాలి సభ్యత్వ నమోదు చేసుకోండి

**- సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం విజ్ఞప్తి**



సిరిసిల్ల టౌన్ మార్చి 10 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోంది. ఈనెల 8న ప్రారంభమైన సభ్యత్వ నమోదు ప్రక్రియ, 26వ తేదీ వరకు కొనసాగుతుందని సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం, అనుబంధ సంఘాల నాయకులు ప్రకటించారు . సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం, పట్టణ పద్మశాలి యువజన సంఘం, పట్టణ పద్మశాలి మహిళా సంఘం లో సభ్యులుగా ప్రతి పద్మశాలి చేరాలని పద్మశాలి సంఘం పద్మశాలీలకు పిలుపు ఇస్తుంది. పద్మశాలీల ఐక్యత మరింత మరింత పెంపొందించేలా కృషి చేయడానికి పద్మశాలి సంఘం అనుబంధ సంఘాల్లో ప్రతి వార్డు నుంచి ప్రతి పద్మశాలి చేరాలని కోరుతున్నారు.

# వైకుంఠధామనికి వద్ద బోరు మోటర్ వితరణ



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 10 కథలాపూర్ మండలం భూషణరావుపేట్ గ్రామంలో వైకుంఠధామం వద్ద గడ్డం గంగారం లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ గడ్డం భూమారెడ్డి బోర్ మోటార్ అందించారు. దీనికిగాను సుమారు లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు ఖర్చుయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం భూమ రెడ్డి మాట్లాడుతూ గడ్డం గంగారం– లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో చాలా పనులు చేసినట్లు . గడ్డం గంగారం లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం బాడీ ఫ్రిడ్జ్ గ్రామాలలో బోరు మోటర్లు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గడ్డం దివాకర్ రెడ్డి, అబ్యూదయ సంఘ సభ్యులు రగుట్ల గంగాధర్,తరి అభి,ఖమ్మంపల్లి ప్రకాష్,రగుట్ల రమేష్,రగుట్ల విజయ్,ఖమ్మంపల్లి నడిపి రాజాం,శనిగరపు గణేష్,తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసులలో పరిహారం పంపిణీ

**- 46 మందికి 36 లక్షల 87వేల 500 లు బ్యాంక్ ఖాతాల్లో జమ**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, మార్చి –10,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల కింద నష్ట పరిహారం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల ఆధారంగా మొత్తం 46 మందికి రూ.36,87,500 పరిహారం వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ప్రకారం ముస్తాబాద్ మండలంలో 3, కోనరావుపేట మండలంలో 6, వేములవాడ అర్బన్, రూరల్ మండలంలో 12, సిరిసిల్ల మండలంలో 5, చందుర్తి మండలంలో 3, బోయినపల్లి మండలంలో 4, తంగళ్లపల్లి మండలంలో 5, గంభీరావుపేట మండలంలో 2, ఎల్లారెడ్డిపేట మండలంలో 2, ఇల్లంతకుంట మండలంలో 3, జగిత్యాల జిల్లాలో ఒకరికి పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో వివరించారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం





**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ**

సిరిసిల్ల, మార్చి 10(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సోమవారం రోజున ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3, ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డీసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగల్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ, హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే సంజయ్



మార్చ్ 10 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల విద్యా రంగానికి హబ్ గా మారిందని విద్యారంగ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సందర్శన



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 10 జగిత్యాల జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యాధికారి %ణతీ% ఎన్. శ్రీనివాస్ సర్ కథలాపూర్ %జూప్త్రష% పరిధిలోని ఊట్ పల్లి, రాజారాం తండా గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 నాటికి దేశంలో క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని సాధించడానికి వైద్య మరియు ఆరోగ్య శాఖ, జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం (%చీజు్రా%), పంచాయతీ రాజ్ శాఖ సహకారంతో "టిబి ముక్త్ గ్రామ పంచాయతీ" ప్రచారాన్ని నిర్వహిస్తోంది అని తెలిపారు. టీబీ నిర్మూలన లక్ష్యాన్ని సాధించడానికి సమాజం భాగస్వామ్యం చాలా కీలకం మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా మార్గనిర్దేశం చేయబడి, టీబీ ఛాంపియన్‌లను గుర్తించి, ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ స్థాయిలో టీబీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి, స్థానిక గ్రామ పంచాయతీ సమక్షంలో పంచాయతీ స్థాయిలో అవగాహన కార్యకలాపాలు కల్పించబడ్డాయి. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఇమ్రాన్ , %వీ%. శ్రీనివాస్ గార్లు మరియు ఆరోగ్యపర్యవేక్షకులు టి. శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్ చినరాజం గార్లు , %ూచీవీం ఑% ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు పల్లె దావఖాన లో ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి : డాక్టర్ ఎస్ ఆర్ రజిత**

రాజన్న సిరిసిల్ల మార్చి 10 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఆర్ రజిత ఆధ్వర్యంలో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఆరోగ్య సేవలు అందించడానికి పల్లె దావకాన ఇల్లంతకుంట లోనికి మార్చుతూ ఇకనుంచి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు . ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ జీవనజ్యోతి మరియు సూపర్వైజర్ రమణ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సాధికారిత సంఘం బలోపేతానికై కమిటీల ఏర్పాటు



సిరిసిల్ల టౌన్ మార్చి 10తెలంగాణ పత్రిక)సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించారు వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీ పొలాస నరేందర్ అందజేశారు, పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన కోరారు. బీసీల జనాభా ప్రకారంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆదెపు చంద్రకళ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్ మరియు బీసీ నేత కందుకూరి రామ గౌడ్ నూతనంగా ఎన్నిక కాబడ్డ పట్టణ గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుజ్జె శివరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి, యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్ వెల్లంది సాయి కృష్ణ మరియు మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల కావ్య కొత్వాల్ ప్రమీల , ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ, మరియు కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళా బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ అందించాలి...

**- రత్నంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కి ,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత.**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,10)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మహిళా బీడీ కార్మికులందరికీ మేము అధికారంలోకి వస్తే,6, గ్యారెంటీలో భాగంగా ప్రతి మహిళ బీడీ కార్మికురాలికి 4000 రూపాయలు చేయూత,పథకంలో భాగంగా బ్యాంకు,ద్వారా జమ చేస్తామని వాగ్దానం ఇచ్చింది. ఈ తెలంగాణ రాష్ట్రంలో బీడీలు చేస్తూ జీవనోపాధి పొందుతున్న దాదాపు 15 లక్షల 50 వేల మంది మహిళా బీడీ కార్మికులకు 4000 పెన్షన్ ఇస్తా అని మాట తప్పిన ప్రభుత్వం.దాదాపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో2,50000, మంది మహిళా కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్నారు.అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం 15, నెలలు పూర్తి కావస్తున్న కూడా మహిళా బీడీ కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదు, అలాగే కొత్తవారికి పెన్షన్స్ సౌకర్యం కల్పించిన పరిస్థితి కూడా లేదు. ఇప్పటివరకు కూడా పథకం అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. కావున మీరు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని జిల్లా సిపిఎం పార్టీ కమిటీ (కమ్యూనిస్టు పార్టీ) డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో జిల్లాలో పనిచేస్తున్న మహిళా బీడీ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, రామంచ అశోక్,రత్నంపేట గ్రామ మహిళా బీడీ కార్మికులు గొండ సరిత, గురిజాల మమత, కుంభం మంజుల, కందారపు లలిత, ఎద్ల సంధ్య, ఏడిగ జ్యోతి, రంగి రమ, రంగి రజిత, రంగి అయిలవ్వ,మరియు రాజన్నపేట మహిళా బీడీ కార్మికులు, తిరుమల, సుమలత, యశోద, దుబ్బపూల, జ్యోతి, కమల, లావణ్య,పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోయిన పట్టించుకోరా..

**- చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్**

గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 10)గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో ఎండిపోయిన పంటలను చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకళ్ళముందే పంట పొలాలు ఎండిపోతుండడంతో ఆందోళన చెందుతున్న రైతులు బాధ వర్ణనాతీతం అని అన్నారు. అరకొరగా వస్తున్న గోదావరి జలాలు–ఖాళీ అయిన చెరువులు కుంటలుపడిపోయిన భూగర్భ జలమట్టం తక్షణమే గోదావరి జలాలతో పంట పొలాలను కాపాడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారురైతాంగం ఆరుగాలం కష్టించి వరి నాట్లు వేసి సుమారు రెండు మూడు నెలలు అర కొర నీటితో పంట పొలాలను కాపాడి తీరా వరి చేలు కళ్ళముందే పొట్టదశలో,కంకి దశలో ఎండిపోతుంటే రైతుల కళ్ళల్లోంచి నీళ్లు వస్తున్నాయని అన్నారు. గత సంవత్సరంన్నర క్రితం వరకు నిరాఘాటంగా వచ్చిన గోదావరి జల్లాలు నేడు అరకొరగా వస్తుండడంతో గ్రామాల్లోని చెరువులు కుంటలు ఎండి పోయాయని,చెరువులు కుంట లలో నీటి మట్టం తగ్గిపోవడంతో బావులు బోర్లుఎండిపోయాయిని,కాలువల వెంట నాట్లు వేసిన రైతులు కాలువల్లో నీరు రాకపోతుందా అనే ఆశతో ఎదురుచూసి చూసి తీరా పది రోజులకు ఒకసారి కంటి తుడుపుగా వస్తున్న గోదావరి జల్లాలు పొలాలు తడవకముందే ఆగిపోతుండడంతో రైతుల ఆశలు అడియాశలవుతున్నాయని,అన్నారు. వందలాది ఎకరాల వరిపంట ఎండిపోయిన పట్టించు కోరా అని ఎమ్మెల్యే సత్యంను ఇక్కడి రైతులు ప్రశ్నిస్తే, అసహనంతో దాబాయించండం ఏంటని ప్రశ్నించారు. చుక్క నీరు రాక,పంటలు ఎండిపోయి లక్షలాది రూపాయలు నష్టపోతున్న రైతులకు నష్ట పరిహారం క్రింద ఎకరాకు ఇరవై వేల చొప్పున అందించాలని అన్నారు. తెలంగాణా రాకముందు చొప్పదండి నియోజకవర్గ ప్రాంతం కరువు కాటకాలతో అల్లాడిందని,కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక,కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాక గోదావరి జలాల రాకతో గత ఆరు, ఏడు సంవత్సరాలు బీడు భూములన్నీ పంటపొలాలుగా మారిన తరుణంలో తమకు ఏ విధమైన కష్టాలు ఉండవని తలచిన రైతులకు ఒక్కసారిగా గోదావరి జల్లాల రాక అరకొరగా మారడంతో తిరిగి కరువు కోరల్లో చొప్పదండి నియోజకవర్గం అల్లాడుతుందని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నారాయణ పూర్ కు వచ్చిన సందర్భంగా అనేక హామీలు



గుప్పించారని ఆయన గుర్తు చేసారు. ఒకపక్క రుణమాఫీ కాక మరొక రైతు భరోసా రాక కొంతమంది రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో తీరా నాట్లు పెట్టిన పొలాలు కూడాఎండిపోతుండడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల గోడు పట్టించుకోవాలని నలభై ఎనిమిది గంటల్లో గోదావరి జలాలను తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో రైతుల పక్షాన మహాధర్నా చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గోసి గొంగడితో వచ్చిన రసమయికి కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?

**- ఎమ్మెల్యేపై రసమయి తప్పుడు ఆరోపణలు**

**- బురదజల్లడం మానకుంటే భరతం పడతాం**

**- నోరు జారితే నాలుక చీరేస్తాం**

**- మోసకారి రసమయి - రాజకీయ అజ్ఞాని**

**- నిరూపించమని కాంగ్రెస్ నేతల సవాల్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 10:మానకొండూర్ శాసనసభ్యుడు డబ్బుల కోసమే సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఎల్ ఎం డీ కాలనీలో క్యాంపు కార్యాలయ ఆవరణలో సోమవారం తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రసమయి అసత్య ఆరోపణలను తూర్పారబట్టారు. సింగిల్ విండో చైర్మన్లను డబ్బు డిమాండ్ చేసినట్టుగా నిరూపించాలని వారు రసమయికి సవాలు విసిరారు. నోరు జారితే నాలుక చీరేస్తాం : తాళ్లపల్లిరసమయి బాలకిషన్ నోటికొచ్చినట్టు మాట్లాడటం ఇకనైనా మానుకోనుకోవాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై అవాకులు చెవాకులు పేలితే నాలుక చీరేస్తామని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ హెచ్చరించారు. అమాసకో, పున్నానికో వచ్చి పోయే రసమయి వచ్చినప్పుడల్లా ప్రెస్ మీట్లు పెట్టి ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని విమర్శించారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కవ్వంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక సహించబోమని, తగిన శాస్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 25 లక్షలకు సింగిల్ విండో చైర్మన్, 5 లక్షలకు వైస్ చైర్మన్ పదవులు ఇప్పించిన రసమయి నీతులు వల్లించడం అసహ్యంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. గోసి గొంగడితో వచ్చిన బాలకిషన్ కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయ్ : కోటిగోసి గొంగడితో వచ్చిన రసమయి బాలకిషన్ కోట్లు విలువ చేసే ఆస్తిపాస్తులు ఎలా సంపాదించాడో చెప్పాలని జిల్లా సహకార కేంద్రబ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ అక్రమ సంపాదనే తప్ప నీతివంతంగా సంపాదించలేదని ఆయన స్పష్టం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడే రసమయి అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా, దొంగే దొంగ దొంగ అంటూ అరచినట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రసమయి అకృత్యాలను, ఆయన వికృత చేష్టలను దగ్గరగా తాను చూశానని, యాటలకు, కోళ్లకు కక్కుర్తిపడే వ్యక్తి అని ఆయన విమర్శించారు. మానకొండూర్ నియోజకవర్గంలో 12 సహకార సంఘాలు ఉన్నాయని, వీటిలో 7 సంఘాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఆ సంఘాల చైర్మన్ల స్థానంలో తాజాగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని కోటి వివరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా డబ్బుల కోసం సదరు సంఘాల చైర్మన్లను ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నట్టుగా రసమయి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాల పాటు రైతుల పాలిట నిర్దయగా వ్యవహరించిన బాలకిషన్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం, పంటలు ఎండిపోతున్నాయని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో కంటే ఈసారి ఎక్కువ యూరియాను రైతులకు అందించామని, వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యేను బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. మోసకారి రసమయి : గంకిడిపోరండ్ల సింగిల్ విండో చైర్మన్ గా చేస్తానంటూ తన వద్ద 20 లక్షలు తీసుకొని మోసం చేశారని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి ఆరోపించారు. 40 లక్షలు డిమాండ్ చేయగా, తాను 20 లక్షలు మాత్రమే ఇవ్వగలుగుతానని, అది కూడా భూమి అమ్మి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పానని, డబ్బులు తీసుకున్న రసమయి తనకు కాకుండా 30 లక్షలు ఇచ్చిన వ్యక్తికి సింగిల్ విండో చైర్మన్ పదవి ఇప్పించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. వంచనలకు పాల్పడే రసమయి నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. రాజకీయ అజ్ఞాని : బత్తిని ఎమ్మెల్యేగా పదేళ్లపాటు కొనసాగిన రసమయి బాలకిషన్ విలువలకు పాతరేశారని, ఆయనో రాజకీయ అజ్ఞాని అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన ఏనాడూ హుందాగా వ్యవహరించలేదని, తనకు ఉన్న అవలక్షణాలన్నీ ఇతరుల్లో ఉన్నాయనుకొనే భ్రమలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పై తప్పుడు ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సహకార సంఘాల్లో గోల్ మాల్ కు పాల్పడిన చైర్మన్లను తప్పిస్తే తప్పేంటని ఆయన సూటిగా ప్రశ్నించారు. రసమయికి డబ్బుపైనే యావ ఎక్కువ : ఊట్కూరిరసమయికి ప్రజాసేవ కన్నా డబ్బు సంపాదనపైనే యావ ఎక్కువ అని సెస్ మాజీ డైరెక్టర్, ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి విమర్శించారు. డబ్బు కోసం ఏమైనా చేయగలుగుతాయని, ఈ విషయంలో తన,మన అనే తేడాలు, మినహాయింపులు ఉండవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరెవరి వద్ద డబ్బులు తీసుకొని పదవులు ఇప్పించారో అందరికీ తెలుసుని, రసమయి చెప్పే మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం),బి.రాఘవరెడ్డి (ఇల్లంతకుంట), పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కనకం అశోక్, గోపు శ్రీనివాస్ రెడ్డి, మామిడి అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బందారు రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చెన్నబోయిన రవి, కుంటి మల్లేశం, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మాడ తిరుపతి రెడ్డి ఒగ్గు దామోదర్, పులి కృష్ణ,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, ,బొద్దు సునీల్, మాతంగి అనిల్,పోలు రాము , సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే, ఉగాది అవార్డు 2025 పురస్కారాలు..

జగిత్యాల మార్చి 10(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ మరియు ఉగాది అవార్డ్ పురస్కారాలు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహిస్తున్నట్టు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ సరోజనమ్మ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే మరియు ఉగాది అవార్డ్ పురస్కారాలు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ నిర్వహించు ఇంటర్నేషనల్ ఉగాది సేవ స్ఫూర్తి అవార్డ్స్ మరియు పవర్ ఆఫ్ ఉమెన్ పురస్కారం 2025, ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరు ఆహ్వానితులే ఈ ను అవార్డ్స్ కోసం 6302908528 సంప్రదించగలరు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ డాక్టర్ ఎస్ సరోజనమ్మ మాట్లాడుతూ న్యూ ఢిల్లీలో నిర్వహిస్తున్న ప్రతిభ గల వారిని గుర్తించి ఇంటర్నేషనల్ ఉగాది సేవ స్ఫూర్తి అవార్డ్స్ తో పాటు పవర్ ఆఫ్ ఉమెన్ పురస్కారం అందజేయన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి చేతుల



మీదుగా ఈ అవార్డ్స్ అందజేయనున్నారు. ఈ ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరు ఆహ్వానితులే ఈ చివరి తేదీ అప్లై చేయాల్సిన చివరి తేదీ 16 /03/ 2025, న్యూఢిల్లీ 88%బా% గల్లి ఏఆస్ట్ ఆఫ్ కైలాష్ 110065 షరతులు వర్తిస్తాయి.

# జిల్లా ఎస్పీ ని కలిసిన సిరిసిల్ల ప్రెస్ క్లబ్ సభ్యులు

సిరిసిల్ల టౌన్ మార్చి 10 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ బి. గీతే ను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ పాత్రికేయ బృందం సోమవారం కలిసింది. సిరిసిల్లలోని ఎస్పీ కార్యాలయంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గం సభ్యులతో పాటు జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం సభ్యులు ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐపీఎస్ 2021 బ్యాచ్ కు చెందిన మహేష్ బి. గీతే కు పాత్రికేయుల పక్షాన స్వాగతం తెలుపుతూ శుభాకాంక్షలు అందజేశారు.



# ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించాలి






## - మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 10 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు అనంతరం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బర్కుటం తిరుపతి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కాకముందే గ్రూప్ 1 2 3 ఎక్సైషన్ ఆఫీసర్ మొదలగు ఉద్యోగ ఫలితాలను విడుదల చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి ఇది న్యాయమైనది కాదని దీని ద్వారా మాదిగ మాదిగ ఉప ఉపకులాలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుకున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరగనుందని ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియమాకాలు చేపట్టబోమని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ నియమాకాలకు సిద్ధమవడం దారుణమన్నారు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించిన తర్వాతే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను ఉద్యోగ నియమకాలను చేపట్టాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు ఈ యొక్క కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు చప్పులతో ప్రధాన రహదారి గూడ తహసిల్దార్ ఆఫీస్ కు చేరుకొని పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ వర్ధిల్లాలి మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బర్కుటం తిరుపతి ప్రధాన కార్యదర్శి నరేష్.జగన్. పరుశరాములు. నరేష్. కళ్యాణ్. భూపతి. స్వామి. ప్రవీణ్.తిరుపతి. రాజు. అనిల్. సంజీవ్. ప్రశాంత్. వెంకటేష్ ఇతరులు పాల్గొన్నారు

# కరబూజపై ఇండియా విన్ ఛాంపియన్ ట్రోఫీ 2025 ఐసీసీ

గొల్లపల్లి మార్చి 10(తెలంగాణ పత్రిక)కరబూజపై భారతదేశం క్రికెట్ టోర్నమెంట్ ఐసీసీ ఛాంపియన్షిప్ 2025 దుబాయ్ లో జరిగిన ఆఖరి మ్యాచ్లో న్యూజిలాండ్ పై గెలిచిన సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందినటువంటి ప్రముఖ సూక్ష్మ కళాకారుడు ఆచార్య గాలిపెల్లి చోలేశ్వర్ చారి ఈ సందర్భంగా కర్బుజా పై ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ ని చెక్కి దానిపై ఇండియా విన్ ఐసీసీ 2025 అని చెక్కి ఈ విజయాన్ని కల్పించినటువంటి ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరియు వారి టీం కి అంకితం ఇస్తున్నట్లు తెలిపాడు. గతంలో భారత దేశ క్రికెట్ విన్నింగ్ కోసం రావి ఆకుపై చిత్రాన్ని చెక్కి అంకితం ఇచ్చాడు. ఇలాంటి మరెన్నో సుద్ధముక్కలపై ఆకులపై ఇలాంటి చిత్రాలు చెక్కి భారతదేశ విజయంలో పాల్గొన్నటువంటి వారికి శుభాకాంక్షలు తెలిపారు ప్రస్తుతం వేములవాడలోని మైనార్టీ




స్కూల్లో ఆర్ట్ టీచర్ గా పనిచేస్తున్న ఆచార్య గాలిపెల్లి చోలేశ్వర్ చారి ఈ ఆర్ట్ ను చెక్కడాన్ని క్రికెట్ అభిమానులు అభినందించారు.

# ట్రాన్స్ఫార్మర్ స్థానములో లోడును పెంచి నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన

## - జగిత్యాల జిల్లా సూపరిటెండింగ్ ఇంజనీర్ ఇ.సాలియనాయక్

కొడిమ్యాల మార్చి 10.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల పట్టణం బైపాస్ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోడు తక్కువ ఉన్నందున ప్రజలకు ఇబ్బంది కావడం జరుగుతుంది. విద్యుత్ సిబ్బంది దృష్టి సారించి వచ్చే వేసవి కాలంలో అధిక లోడును తట్టుకునే విధంగా మరియు వినియోగదరులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసే కార్యాచరణ లో భాగంగా తేది 10-03-2025 రోజున కొడిమ్యాల బైపాస్ రోడ్డు లో గల ఎస్.ఎస్.-63/100.కే.వి.ఎ. ట్రాన్స్ఫార్మర్ ఇప్పటివరకు ఉన్న స్థానములో లోడును పెంచి నూతన 160.కె.వి.ఎ.సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ ను జగిత్యాల జిల్లా సూపరిటెండింగ్ ఇంజనీర్ ఇ.సాలియనాయక్ జిల్లా అధికారి ప్రారంభం చేసినారు ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ ఇ.గోపీకృష్ణ,మల్యాల ఎ.డి.ఇ. ఆర్.మహేందర్,కొడిమ్యల ఎ.ఇ. ఆర్.రఘునాథ్ వివిధ శాఖల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.





# మానవత్వం చాటుకున్న కథలాపూర్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 10 మానవత్వం చాటుకున్న కథలపూరు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు,మహేంద్ర మ్యదరి సంఘం మండల అధ్యక్షుడు శ్రీ చిలివెరి రవి మరియు వారి సతీమణి రాధ కథాలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కుక్కునూరి గంగా నర్సయ్య రెండు కిడ్నీలు చెడిపోవడంతో అతని వైద్యానికి గాను 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు వారిది పేద కుటుంబం కావున దాతలు ఇంకా ముందుకు రావాలని కోరారు



# పదవ తరగతి విద్యార్థులకు రైటింగ్ పాడ్స్ పంపిణీ

మల్లాపూర్ మార్చ్ 10 2025 (తెలంగాణ పత్రిక )జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లాపూర్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి ఎండి బాబా ఫరీద్ రైటింగ్ ప్యాడ్స్ మరియు పెన్నులు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాహిని ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వాహిని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఎలాంటి ఆందోళన లేకుండా రివిజన్ చేసుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ అంకితభావంతో చదవాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో బాబా ఫరీద్,



సిహెచ్ఓ రామ్మోహన్, ఉపాధ్యాయులు భాస్కర్, సురేష్ ,నరసయ్య ,శివరాం సలీముద్దీన్, సౌజన్య, రమేష్, సాజిద్ ,మరియు ప్రవీణ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన దీక్ష

సిరిసిల్ల టౌన్ మార్చి 10(తెలంగాణా పత్రిక)ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించే వరకు గ్రూపు వన్ టు త్రీ ఫోర్ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ ఇచ్చిన పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం నిరసన రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్. మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లు మండల కార్యాలయంలో నిరసన రిలే దీక్షలు చేపట్టాలని పిలుపు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ సిరిసిల్ల కలెక్టరేట్ ముందు కూడా నిరసన దీక్ష చేసినట్లు వెల్లడించారు. ఈ దీక్షలు నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు కొనసాగుతాయని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి మోసం చేయడాన్ని తీవ్రంగా నిరసించారు. వర్గీకరణ చేసేవరకు గ్రూప్ వన్, టు ఫలితాలను



ప్రకటించరాదని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చిన అన్ని సామాజిక వర్గాలు తమకు అండగా నిలబడాలని కోరారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ

ముస్తాబాదు మార్చ్ 10 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు గూడెం గౌడ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం గౌడ సంఘం నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బడుగు, బల హీన వర్గాల ప్రజలను వేధించి న వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయ మని కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పరకాల అంజా గౌడ్. ఉపాధ్యక్షుడు లింగంపల్లి దేవ గౌడ్. లింగంపల్లి ఎల్లా గౌడ్. లక్ష్మీపతి గౌడ్. మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ రావు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు. మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య. మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు మాజీ ఉప సర్పంచ్ శాడ శ్రీనివాస్. వివిధ పార్టీ నేతలు బాలయ్య కుర్ర సావిత్రి. గౌడ



సంఘం సభ్యులు శ్రీనివాస్ గౌడ్ దుర్గా ప్రసాద్ గౌడ్ అక్షయ గౌడ్ అజయ్ గౌడ్ దిలీప్ గౌడ్ స్వామి గౌడ్ నాయకులు గౌడ సంఘం కుల బాంధవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఆటో ఢీ ఆటో డ్రైవర్ కు గాయాలు

ముస్తాబాద్ మార్చ్ 10 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం రా నామాపూర్ గూడెం ప్రధాన రహదారిలో లారీ ఆటో ను ఢీ కొట్టగా ఆటో మొదటి భాగం నుజ్జు గా కావడంతో డ్రైవర్ కు స్వల్పంగా గాయాలు అయినా ఆటో డ్రైవర్ మంగలి ఎల్లం ముస్తాబాద్ ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా ఆటో డ్రైవర్ చికిత్స పొందుతున్నడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని లారీని ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## - మిషన్ భగీరథ అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఆదేశం

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 10:వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మానకొండూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆయన మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వేసవిలో మంచినీటి సమస్య నివారణ కోసం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో మంచినీరు సరఫరా చేసేందుకు కృషి చేయాలన్నారు. నీటి సరఫరాలో సమస్య ఎదురైనప్పుడే వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించాల న్నారు. నీటి ఎద్దడి ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచినీరు వృథా చేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ



సమావేశంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజినీర్ కె.రాములు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజినీర్ జె.రాంకుమార్, ఇంట్రా కార్యనిర్వాహక ఇంజినీర్ పి.అంజన్ రావు, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ ప్రసాద్ కుమార్, ఇంట్రా డీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ అనిల్ కుమార్, ఇంట్రా ఏఈ వి.నవీన్,ఎంపీవో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్



సిరిసిల్ల, మార్చి 10(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) గా షర్ఫుద్దీన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికారులను బదిలీ, అలాగే డివిజనల్ పంచాయతీ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పరకాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫుద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను శుక్రవారం కలిసి విధుల్లో చేరారు.

# యాక్సిడెంట్లో మరణించిన కడారి గంగాధర్ శ్రీహరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



తెలంగాణ పత్రిక మార్చి 10జగిత్యాల జిల్లా ప్రతినిధిజగిత్యాల మున్సిపల్ టి ఆర్ నగర్ లో ఇటీవల ఆక్సిడెంట్ లో మరణించిన కడారి గంగాధర్ మరియు మాల్యాల శ్రీహరి ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటాను అని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట 47 48 వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ జల్ల రవీందర్ కొండ నాగేంద్ర కొండ వేణుగోపాల్ సిరాజ్ బాయ్ శ్రీనివాస్ సార్ కాంగ్రెస్ పార్టీ తదిత నాయకులు పాల్గొన్నారు

# మందమర్రి లో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



మందమర్రి మార్చి 10 (తెలంగాణ పత్రిక): మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి లో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మార్కెట్ ప్రాంతంలో సోమ వారం సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మాట్లాడుతూ. సమాజం లో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు అలుపెరుగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం సావిత్రిబాయి పూలే విశేష కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్,పట్టణ గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బెర వేణుగోపాల్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, తాజుద్దీన్, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, ఏదులపురం రాజు, మానకొండ శంకర్, ప్రసాద్, సతీష్, ఐలయ్య, మూర్తి, లు పాల్గొన్నారు,

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 10:- సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఆమె పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, భూ సంబంధిత, అటవీ, వ్యవసాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు వంటి దరఖాస్తులను పరిష్కరించాలని ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉండాలి-కలెక్టర్ అభిలాష అభినవ్








నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 10:- సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, అలాగే వారి సంక్షేమాన్ని మెరుగుపరచడానికి వైద్య శిబిరం ఎంతో సహాయపడుతుందని కలెక్టర్ అన్నారు. బీపీ, కంటి, రక్తపరీక్షలు, వైద్య సేవలు అందించడం మహిళా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో కీలకమైనవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైద్యులు కలెక్టర్ కు బిపి, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ మహిళా శక్తి క్యాంటీన్లో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టి స్టాల్ కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, డిసిఎచ్ ఎస్ డా. బి సురేష్, ఏవో సూర్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం-నిర్మల్ డీసీసీ శ్రీహరి రావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 10:- సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన, ప్రజా పాలన అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అబ్దుల్ హాది, వివిధ మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి, ఒడ్నాల రాజేశ్వర్ ,బొల్లోజి నర్సయ్య , ఆలయ కమిటీ చైర్మన్ గంగోని బూరాజ్, కొండ శ్రీనివాస్ , ఈటల శ్రీనివాస్,గాజుల రవి కుమార్, నల్లూరి పోశెట్టి , అయ్యన్నగారి పోశెట్టి ,సభ కలీం , అతీక్ అహ్మద్, కత్తి సురేష్, ప్రతాప్ రెడ్డి, మజార్ ఖాన్ , చిరంజీవి , వొడ్నం నరేంధర్, షెట్పల్లి సంతోష్ , మల్లాపూర్ ముత్యం,ముత్యం రెడ్డి,సత్యపాల్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

# కేజీబీవి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 10:- నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవి (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) లో ఆకస్మిక తనిఖీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముదోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్. అనంతరం ఎమ్మెల్యేలు పాఠశాలలోని సౌకర్యాలను, ఇబ్బందులను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచిస్తూ, ఏటువంటి ఇబ్బందులు ఉన్నా తమ ధృషికి తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణను మొత్తం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు సవీన్, దత్తురాం, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, రాజు, గంగారాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి రూ. 1,01,116 లక్షల విరాళం అందజేసిన నిర్మల్ డీసీసీ శ్రీహరి రావు దంపతులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 10:- మామడ మండలం పొన్కల్ గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సుదర్శన చక్ర సహిత రాజగోపుర కలశ ప్రతిష్టాపన వేడుకలకు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 1,01,116 లక్షలు విరాళం అందించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లింగన్న , ఏనుగు లింగారెడ్డి , సామ వికాస్ రెడ్డి, కాళగిరి గంగారెడ్డి, బాపయ్య , ప్రతాప్ రెడ్డి , ఏనుగు లింగ రెడ్డి సల్కం శేఖర్ , రెడ్డి నర్సారెడ్డి , ఉమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బూమేష్, కర్ణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 10:- నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి-షాదీ ముభారక్ లబ్దిదారులకు సుమారు 280 చెక్కులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పెళ్ళైన ఆడబిడ్డలకు 1లక్ష రూ.లతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన 420 హామీలను తుంగలో తొక్కారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, మండల అధికారులు, జిల్లా బీజేపీ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# కేంద్రప్రభుత్వ నిధులతో పట్టణంలో 62.5 కోట్ల త్రాగునీటి అమృత్ పథకానికి శంకుస్థాపన-బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**- గత ప్రభుత్వ పాలకులు పట్టించుకోకపోవడం వల్లే ఇన్ని ఇబ్బందులు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 10:- నిర్మల్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ద్వారా రూ. 62.5 కోట్ల రూపాయలతో త్రాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఈ పథకం కింద అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత పాలకులు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని ఎన్నికలు వచ్చినప్పుడల్లా భూటకపు హామీలు ఇచ్చి ఓట్లు దన్నుకున్నారని, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనని ఆశీర్వదించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా పట్టణంలో ఏస్టిపి ప్లాంట్ల ఏర్పాటుకు 42 కోట్ల రూపాయలు మంజూరుకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, సాధం అరవింద్, నవీన్, నరేందర్, శంకర్ పతి, సూరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లోన్ ఇప్పిస్తాం! ఇన్సూరెన్స్ కట్టాల్సిందే..?




**మొదటి పేజీ తరువాయి**

**అశ్వరావుపేట మార్చి10. (తెలంగాణ పత్రిక):** ఒకరి అవసరం మరో ఒకరికి ఆదాయం అన్నట్లుగా కొందరు డ్వాక్రా మరియు శ్రీనిధి నిధులను మంజూరు చేపిస్తామని అమాయకుల మహిళలకు నమ్మబలికి వారికి లక్షల రూపాయల లో లోను నిధులను మంజూరు చేయించి తదుపరి 20 నుండి 30 వేల రూపాయల వరకు ప్రైవేట్ కంపెనీ ఇన్సూరెన్స్ పాలసీలను కట్టించటం అటువంటి వాటిలో కేవలం ఒకటి రెండు కిస్తీలు కట్టిన పెమట కట్టలేని పరిస్థితిలో మహిళలు కట్టిన సొమ్ము వదులుకునే పరిస్థితికి దిగజారటం అటువంటి పాలసీలు కట్టడం వల్ల కొందరు మహిళలకు లాభసాటిగా ఉండటం వంటి కార్యక్రమాలను చూస్తే మండల్వాంలో ఎవరినైనా ఆశ్చర్యకారాన్ని గురిచేస్తుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని శ్రీ శక్తి కార్యాలయంలోని డ్వాక్రా మహిళలు శ్రీనిధి నిధులనుండి లోన్లు మంజూరు చేయిస్తాము మీరు ప్రైవేట్ కంపెనీ అయిన ఇన్సూరెన్స్ పాలసీ కట్టాల్సిందే అంటూ నిబంధనలు పెట్టి లక్షల రూపాయల శ్రీనిధి డబ్బులను మంజూరు చేయించడంలో బ్యాంక్ మేనేజర్ల సైతం సహకరించటం చూస్తుంటే భారీ స్థాయిలో కమిషన్ల కోసం ఇటువంటి వాటికి దిగజారటం అయినప్పటికీ అమాయక డ్వాక్రా మహిళలుతమ ఇంటి అవసరాల నిమిత్తంఎంతో ఆశగా లక్షల రూపాయలు రుణాలు తీసుకున్నప్పటికీ అప్పుల పాలవుతున్నారు తప్ప అభివృద్ధి దిశగా వెళ్లడం లేదని తేటతెల్లమవుతుంది.

శ్రీనిధి లోన్ మంజూరులో శ్రీనిధి బ్యాంక్ మేనేజర్ కీలక పాత్ర

అశ్వరావుపేట దమ్మపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి వంటి మండలాలలో డ్వాక్రా సంఘాలకు నిధులు మంజూరు చేయాలంటే శ్రీనిధి బ్యాంకుల ద్వారానే నిధులు మంజూరు చేయబడతాయి ఇటువంటి వాటికి ప్రధానంగా ఏపీవో కి అనుసంధానం చేస్తూ గ్రామ దీపికలు సంఘాలకు అవసరాల నిమిత్తం నిధులను మంజూరు చేయడంలో కీలక పాత్ర వహిస్తూ ఉంటారు ఇటువంటి సందర్భంలో కొందరు డ్వాక్రా మహిళలు అనేక రకాలుగా వేరే ఆదాయం కోసం ప్రయత్నాలు కొనసాగించడం సర్వసాధారణం ఇటువంటి సందర్భం లోనే మండలంలోని కొందరు మహిళలు ప్రవేట్ పాలసీల కంపెనీల ఏజెంట్లుగా కొనసాగించటం వీరికి కలిసొచ్చిన వరంగా మారింది దీనితో డ్వాక్రా సంఘంలోని 10 నుండి15 మంది మహిళలుగా ఒక సంఘాన్నిగా ఏర్పాటు చేసిన వారికి శ్రీనిధి నిధులను ఆయా బ్యాంక్ మేనేజర్ ఒక్కొక్కరికి లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల మేరకు నిధులను మంజూరు చేయడంలో కీలక పాత్ర వహిస్తూ ఉంటారు అటువంటి సందర్భంలో గ్రామ దీపికలు తమ ప్రతి ఫలం ఆశించటం కూడా సర్వసాధారణమే !.

**ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజెంట్లుగా మారి మహిళలకు వేరే ఇస్తున్న గ్రామ దీపికలు**

డ్వాక్రా సంఘం సభ్యులు శ్రీనిధి నుంచి లోన్ మంజూరు కాకముందే గ్రామ దీపికలు ఇన్సూరెన్స్ పాలసీలు కడితే మీ కుటుంబాలకు మేలు జరుగుతుందని అంతేకాకుండా ఆర్థికంగా బలపడతారని నమ్మిస్తూ ఒక్కొక్క వ్యక్తికి లక్ష రూపాయలు శ్రీనిధి నిధులను మంజూరు చేయించిన పెమట 12 సంవత్సరాల కాల పరిమితి కలిగిన పాలసీలను కట్టించడంలో కీలక పాత్ర వహిస్తుంటారు అటువంటి సందర్భంలో మొదటి కిస్తీలుగా లక్ష రూపాయల లోని 20 వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకు మినహాయింపు చేయటం అటువంటి సొమ్మును ప్రవేట్ కంపెనీలకు తరలించడంలో గ్రామ దీపికలు కీలకపాత్ర వహిస్తున్నారు.

**అభివృద్ధి మాట దేవుడడుగు అప్పుల్లోకి కూరుకుపోతున్న డ్వాక్రా మహిళలు**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం వారి అభివృద్ధి ధ్యేయంగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసే వారి చేతఅనేక చేయూత కార్యక్రమాలు నిర్వహించటం జరిపిస్తున్నారు. ఇటువంటి వాటిలోని శ్రీనిధి బ్యాంకుల ద్వారా నిధులను మంజూరు చేయించి వారి అభివృద్ధి దిశగా పని చేసే విధంగా శిక్షణా తరగతులు నిర్వహించి తద్వారా వారికి వెసులుబాటు కల్పించే విధంగా లక్షల రూపాయలను శ్రీనిధి నిధులను మంజూరు చేయించడం జరుగుతుంది ఇంతవరకు బాగానే ఉన్నా కొందరు గ్రామ దీపికలు తమ ఆదాయం కోసం డ్వాక్రా మహిళలకు పాలసీల పేరుతో మంజూరైన నిధులలో సగభాగాన్ని పాలసీలకు కేటాయించడంతో డ్వాక్రా మహిళలు అప్పుల ఊబిలోకి దిగుతున్నారని నెలనెలా డ్వాక్రా లోను కట్టలేక సతమతమవుతున్నారని దీనికి తోడు సంవత్సరానికి 20వేలనుండి 30 వేల రూపాయల వరకు ఇన్సూరెన్స్ పాలసీలు కట్టలేని పరిస్థితిలో ఉండటం ఒకటి రెండు పాలసీలు కట్టి చేతులెత్తేయడంతో కట్టిన సొమ్మంతా పాలసీల ఏజెంట్ల పర్వం అవుతుందని దీని ద్వారా డ్వాక్రా మహిళలు అభివృద్ధి మాట దేవుడు ఎరుగు కానీ అప్పుల ఊబుల్లో చిక్కుకొని సతమతమవు తున్నట్లు విశ్వసనీయ సమాచారాలు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని అమాయక డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించి వారిని ఇటువంటి పరిస్థితుల నుండి రక్షించే విధంగా చర్యలు కొనసాగించాలని మండలాలలోని అమాయక డ్రాక్రా మహిళలు అధికారులను కోరుకుంటున్నారు

# పారిశుధ్య కార్మికుల బతుకులు మార్చలేరా..?

'దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణ ప్రధానం' అని వందేళ్ల క్రితమే గాంధీ పిలుపునిచ్చారు. అంతేకాదు! ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నొక్కి చెప్పారు. పారిశుధ్య (సఫాయి) కార్మికులు కోడి కూతకు ముందే అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయ-ఎమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు, కూడళ్లు శుభ్రంగా కళకళలాడేది? వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు లేదు. ఇళ్లు వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిశుభ్రత పైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981 నాటికి ఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదు పాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి పారిశుధ్య వసతులున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతానికి చేరింది. ఈ నత్తనడక ప్రగతిని వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న, "స్వచ్ఛ భారత్" ప్రారంభిస్తున్నా మన్నారు నాటి, నేటి ప్రధాని మోడీ. పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనే లేదు. ప్రచారార్భాటమే ఎక్కువగా కనిపించింది. "స్వచ్ఛ భారత్" కింద జరుగుతున్న నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వాడకం తగ్గుతున్నదని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం నిరుడు పేర్కొంది. అంటే స్వచ్ఛ భారత్ లక్ష్యాలు ఇంకా సంపూర్ణంగా సాధించలేదనేది వాస్తవం. కానీ మన ప్రధానమంత్రి మాత్రం ఈ ఉద్యమం విజయవంతం అయిందని చెప్పుకుంటున్నారు. స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పిల్లలతోపాటు చీపురు పట్టి ఊడుస్తూ ఇదే చెప్పుకొచ్చారు. ఈ 'విజయం'లో ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల మురికి జీవితాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరు-స్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునశ్శుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తున్నది. మరోవైపు పారిశుధ్య కార్మికుల ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య (సఫాయి) కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహా నగరాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే 92 శాతానికి పైగా ఉన్నారు. మురుగు నీటి కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే సఫాయి కార్మికుల్లో అధిక భాగం వారే ఉన్నారు. మన దేశంలోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యు.టి) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న కార్మికుల్లో 91.9 శాతం ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి ల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్.సి వర్గం నుంచి అధికంగా 68.9 శాతం ఉండగా, 14.7 శాతం ఒ.బి.సి లు, 8.3 శాతం ఎస్.టి లు ఉన్నారు. 8 శాతం జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల మురికి బతుకులను మాత్రం మార్చలేకపోతున్నారు. స్వచ్ఛ భారత్ పేరుతో ప్రచారం కోసం సఫాయి కార్మికుల కాళ్లు కడిగి నీళ్లను తల మీద చల్లుకుంటే సరిపోదు. వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికుల చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశ పెట్టి వారు ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. వారి వేతనాలు పెంచి గౌరవం, భరోసా, భద్రత కల్పించి వారి బతుకుల్లో వెలుగు నింపాలి. సఫాయి కార్మికులు యాచకులు కాదు. వారి వెల కట్టలేని శ్రమ శక్తిని గుర్తించి న్యాయం చేయాలి.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల, మార్చి 10,(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి



పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# లెబనాన్‌పై దాడులు మానవ హక్కుల ఉల్లంఘనే

ఐరాస: లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిష నర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అం తర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మాన వతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయుల య్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు. అయితే ఇవి ప్రాథమిక అంచనా మాత్రమేనని చెప్పారు.

# బోల్తాపడ్డ రావుస్ స్కూల్ బస్సు..!

**- బ్రతికి గాయాలతో బయటపడ్డ ఐదుగురు విద్యార్థులు**
**- సిద్దిపేట జిల్లాలో తప్పిన పెను ప్రమాదం**
**- రవాణా, పోలీస్, విద్యా శాఖలు చర్యలు చేపట్టేనా..?**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 10 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాలో ప్రైవేట్ స్కూల్లో చదువుకోవడానికి వెళ్తే విద్యార్థులు... బస్సుల్లో ఎక్కిపోయేది.. క్షేమంగా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా పడీన సంఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని కొండెంగలకుంట గ్రామ శివారులో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేటకు చెందిన రావుస్ టెక్నో స్కూల్ బస్సు సిద్దిపేట నుండి స్కూల్ పిల్లలను గ్రామాల వారిగా విద్యార్థులను దింపుకుంటూ పోతుందన్నారు. సలంద్రి గ్రామం దాటుకొని కొండెంగలకుంట గ్రామ శివారులోకి బస్సు రాగానే అదుపుతప్పి రోడ్డు కింద పడిపోయిందన్నారు. అప్పటికీ ఆ బస్సులో రేగుల వినయ్ (3వ తరగతి),రేగుల శ్రీహాన్ (2వ తరగతి), రేగుల రిషిత్ (2వ తరగతి), రేగుల అనుజ్ఞ (యూకేజీ), గీజా అన్విక (ఎల్కేజీ) చదువుతున్న ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారన్నారు. గాయాలతో బయటపడ్డ ఐదుగురు విద్యార్థులను చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు అక్కడికి వచ్చి డ్రైవర్ను ఎలా జరిగిందని ప్రశ్నించగా మద్యం మత్తులో ఉన్నడ్రైవర్ ఏం మాట్లాడుతున్నాడో తెలియ లేదన్నారు. అక్కడినుండి డ్రైవర్ పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపే వారిపై పాఠశాల నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**రవాణా, పోలీస్, విద్యా శాఖలు చర్యలు చేపట్టేనా..?**

జిల్లాలో ప్రైవేట్ స్కూల్లో నిర్వహణ అదోలా మారిపోయింది. పాఠశాలలో సంఖ్య పెంచుకోవటం... ఫీజులు వసూలు చేసుకునేందుకు ఆసక్తి ఉంటుంది కానీ.. వారు ఏ విధమైన సేవలు అందిస్తున్నామని ఆలోచన లేకుండా పోయింది. పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను గూర్చి ఒక్క అధికారి కూడా పట్టించుకోవట్లేదు. పరిమితి నుంచి బస్సుల్లో ఎక్కించి విద్యార్థులను ఏం చేయాలనుకుంటున్నారు. బాధ్యతారహితమైన డ్రైవర్లను విధుల్లో చేర్చుకొని పిల్లల ప్రాణాలు వారి చేతుల్లో పెడుతున్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రవాణా శాఖ అధికారులు సంబంధిత డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు స్కూల్ బస్సులను సీజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రమాదాలు జరిగిన స్థలాలను పరిశీలన చేసి పంచనామ నిర్వహించి కేసులు కట్టాల్సిన పోలీస్ అధికారులు చూసి చూడనట్టు వదిలేయడం గమనార్హం. అంతకంటే ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ పూర్తిగా మత్తులో ఉందని చెప్పాలి. ఒక్క పాఠశాల దగ్గర పిల్లలకు కనీసం ఆడుకునేందుకు ఆట స్థలమైన లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, స్కూల్ బస్సులు ఏ ఏ రూట్లో నడుపుతున్నారు... ఎంతమంది విద్యార్థులను ఎక్కించుకుంటున్నారని కనీసం పరిశీలన చేసేందుకు తీరిక ఉండదు కానీ... పర్మిషన్లు ఇచ్చేందుకు మాత్రం కాసులు తీసుకునే కోరికలు ఉన్నాయని చెప్పాలి. ఇలాంటి పరిణా మాలు తలెత్తుతున్నప్పటికీ




ఈ ఘటనపై పోలీ సులు, రవాణా, విద్యా శాఖల అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే మరి.

# టాటా మోటార్స్ దేశ్ కా ట్రక్ ఉత్సవ్

భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ విజయవాడలో దేశ్ కా ట్రక్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించ నుంది. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని ట్రక్కింగ్ కమ్యూనిటీని వారికి పనికొచ్చే సూచనలతో బలోపేతం చేయడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తాజా శ్రేణి ట్రక్కులు, వాల్యూ యాడెడ్ సర్వీసెస్‌తో స్వీయ అనుభవం ఇవన్నీ కూడా లాభదాయకతను పెంపొందించడం, యాజమాన్యం యొక్క తక్కువ మొత్తం ఖర్చుని అందించడం లక్ష్యంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు తమ ఫ్లీట్ పనితీరును మెరుగుపరచడం, ఇంధన సామర్థ్యాన్ని అధికం చేసుకోవడం, ఎక్కువ లాభదాయకతను సాధించడంపై నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందుకుంటా రు. వారు చక్కటి వివరణలతో కూడిన వాహన ప్రదర్శనలు, టాటా మోటార్స్ సమగ్ర విక్రయానంతర సేవల మద్దతుపై వివరణల నుండి కూడా ప్రయోజనం పొందుతారు. ఇందులో వాహన నిర్వహణ కార్యక్రమా లు, ఫ్లీట్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, వార్షిక నిర్వహణ ప్యాకేజీలు, సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం ద్వారా 24/7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ లాంటివి ఉంటాయి. కొనుగోలుదారులకు వారి ఫ్లీట్‌లతో దీర్ఘకాలిక విజయాన్ని అందించడానికి వివరణాత్మక సమాచారాన్ని అందించడానికి వీలుగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. అంతేగాకుండా కంపెనీ కీలకమైన కస్టమర్‌లను వారి భాగస్వామ్యం, మద్దతు కోసం గౌరవిస్తుంది. వాహనంతో ఓవరాల్ అనుభవాన్ని మరింత ప్రతిఫలం అందించేదిగా చేస్తుంది. ఈ సందర్భంగా టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ ( ట్రక్స్) రాజేష్ కౌల్ మాట్లాడుతూ, "కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి, పరిష్కరించేందుకు టాటా మోటార్స్ కట్టుబడి ఉంది. దేశ్ కాట్రక్ ఉత్సవ్ మాతాజా డిజిటల్ సొల్యూషన్స్‌ను హైలైట్ చేస్తూ వారితో నేరుగా నిమగ్నమవ్వడానికి ఒక కీలక వేదికను అంది స్తుంది. ఈ కార్యక్రమం మా పటిష్ఠమైన ట్రక్ శ్రేణి, విలువ-ఆధారిత సేవలను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా, కస్టమర్ల దీర్ఘకాలిక లాభదాయకత, విజయంపై వారి వాస్తవ-ప్రపంచ ప్రభావాన్ని తెలియజేయడానికి కూడా వీలు కల్పిస్తుంది. మా అత్యాధునిక ఉత్పత్తులు కస్టమర్‌ల వ్యాపారాలను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేసేందుకు వీలుగా రూపొందించబడ్డాయి.మారుతున్న పరిస్థితులలో అవి ముందుండేలా చేస్తాయి.మా సహకారాన్ని బలోపేతం చేయడానికి, భాగస్వామ్య విజయాన్ని సాధించడానికి మా కస్టమర్లు, భాగస్వాములతో పరస్పర సంభాషణలు చేయడానికి మేం ఎదురుచూస్తున్నాం"

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి-కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 10:– సోమవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని ప్రదర్శించి విజయాలను సాధించాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో మాహిళలు సమాన హక్కులు పొందాలని, క్రీడల్లోనూ వారిది విశేషమైన స్థానం అని అన్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని, మహిళా శక్తిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ మహిళలతో కలిసి చెస్, క్యారం, టెన్నిస్ ఆటలను ఆడారు. వివిధ క్రీడా విభాగాల్లో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పాటే మా ప్రాణం సంగీత అకాడమీ ఆధ్వర్యంలో "నారిశక్తి అవార్డు" ల ప్రధానోత్సవం



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 10:– స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో "పాటే మా ప్రాణం సంగీత అకాడమీ" ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను "నారీశక్తి" అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి డాక్టర్. యు. కృష్ణంరాజు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని మహిళ లేకపోతే ఈ సృష్టి లేదు, తల్లిగా, చెల్లిగా, అలిగా ఒక మగవానికి తోడుగా నిలుస్తుంది. అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించుకోవడం అదృష్టమని అన్నారు. మరో అతిథి అసిస్టెంట్ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ ముత్యంరెడ్డి మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకమైన చట్టాలు, పనిచేసే ప్రాంతాల్లో సరైన భద్రత వంటి వివరాలను తెలియజేశారు. ఎంసీ లింగన్న మాట్లాడుతూ "యత్ర నార్యంతు పూజ్యంతే రమంతై తత్ర దేవతః" ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నడియాడతారని, స్త్రీ లేనిదే లోకం లేదు. ప్రతి ఒక్క మహిళ తనకు తాను ముందుకు సాగుతూ, తన కాళ్ళ పై నిలబడుతూ అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. డాక్టర్ రజిని, డాక్టర్ చంద్రిక, లాయర్ నివేదిత, శ్రీమతి సుగుణ శుభకరన్, ఎస్సై రోహిణి, ఎఫ్ఆర్ఓ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి రాణి, కేజీబీవీఎస్ఓ లతా దేవి, అంగన్వాడి విజయలక్ష్మి, రచయిత స్వాతి, పిటి లక్ష్మి, శ్రీలత, రాజ్యలక్ష్మి లకు నారిశక్తి అవార్డుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో "పాటే మా ప్రాణం సంగీత అకాడమీ" వ్యవస్థాపక అధ్యక్షులు చెనిగారపు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నవ్య, కార్యదర్శి శ్రీకాంత్ సభ్యులు వాణిశ్రీ, కవిత, మమత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# హాల్, హ్యాపీ హెూమ్స్ గదులను

### - మందమర్రి తహసిల్దార్ కు వినతి పత్రం



మందమర్రి టౌన్ మార్చి 11 (తెలంగాణ పత్రిక)మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మందమర్రి తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగల హాల్ ఎనిమిది సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉంది, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన హ్యాపీ హెూమ్స్ పేరిట నిర్మితమైన గదులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ నిరుపయోగంగా ఉన్నందున ఈ రెండింటిని ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని, బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో మందమర్రి తహసిల్దార్ పి సతీష్ కుమార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్ నాయకులు ఐలోని రాజు ప్రజాసంఘాల నాయకులు రామ్నాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుంది

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 10:– సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ డాక్టర్ జి హర్షవర్ధన్ రెడ్డి అందించిన వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహెూన్నతమైన బాలశక్తి కార్యక్రమానికి ఈ వాహనం, విద్యార్థుల సంక్షేమానికి, ఆరోగ్య సంరక్షణకు, విద్యా ప్రోత్సాహానికి మరింత తోడ్పాటుగా నిలుస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి తగిన విధంగా సహకారం అందించిన దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాన్ని సమర్థవంతంగా వినియోగించి, విద్యార్థులకు విద్యా, వైద్యం, ఆర్థిక అక్షరాస్యత వంటి మెరుగైన నైపుణ్యాలు, అవకాశాలు, శిక్షణలు, అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, డిఎం అండ్ ఎచ్ ఓ డా. రాజేందర్, డిఆర్ డిఓ విజయలక్ష్మి, విద్యా, వైద్య శాఖ అధికారులు, ఎంఈ ఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి



ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ గ్రామీణం మార్చి 10 (తెలంగాణ పత్రిక):ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరూ సహాయ సహాకారాలు అందించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం సాత్నాల మండలంలోని రామాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలోస్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ఇప్పటివరకు 18 రామాలయ నిర్మాణాలు జరిగాయని పేర్కొన్నారు. ధర్మాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆలయాల నిర్మాణంతో గ్రామాలలో పండగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మికత,మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్,సంతోష్, రత్నాకర్ రెడ్డి,ఆదిత్య, సురేష్ సుభాష్,వసంత్,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 10:– నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి – షాదీ ముభారక్ చెక్కులను ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ లు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్, నాయకులు సవీన్, దత్తురాం, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, రాజు, గంగారాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఫిర్యాదులైనా వాటిని అన్నికోణాల్లో విచారణ జరిపి పరిష్కరించాడానికి నిర్మల్ పోలీస్ ఎప్పుడూ సిద్ధమే

### - గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టేలా కృషి-నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 10:– సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ప్రజలకు శాంతి భద్రతలకు సంబంధించి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# చిర్రకుంటలో డిజిటల్ చెల్లింపులపై అవగాహన సదస్సు




మందమర్రి మార్చి 10 (తెలంగాణ పత్రిక):డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ శాఖ ప్రతినిధులు బిఎల్ రాయుడు, ఎం.హరీష్ లు అన్నారు. మండలం లోని చిర్రకుంటలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిటల్ చెల్లింపుల వలన ప్రయోజనాలు, నగదు రహిత చెల్లింపులు జరిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ చెల్లింపులు జరిపే దేశాల్లో భారతదేశం ముందుందని,ఇందుకు పొదుపు సంఘాల మహిళలు కూడా కారణమని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ, నగదు రహిత లావాదేవీల ద్వారా డిజిటల్ యుగంలో నూతన అధ్యాయం మొదలైందని, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లో అమ్మే టప్పుడు విత్తనాలు,ఎరువులు తదితర అవసరాలకు డిజిటల్ విధానాల ద్వారానే చెల్లింపులు చేస్తున్నారని తెలిపారు. ఇందిరా క్రాంతి పథం సిసి చారి మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు జరిపేటప్పుడు పాస్ వర్డ్ ల విషయంలో గోప్యత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీబి యపల్ శాఖ ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్, కాంగ్రెస్ నాయకులు గందే రామ్ చందర్, రైతులు ,మహిళలు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలేకి ఘననివాళులు అర్పించిన నాయకులు



కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లాబీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలో ఉన్న సావిత్రిబాయి విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి,మహిళా విద్యాభివృద్ధికి నిరంతరం ఎనలేని కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. ఆరోజుల్లో ఆడవాళ్లకు చదువు అవసరం లేదు అనే నిరంకుశ ధోరణిలో ఉన్న సమాజానికి చదువు అవసరం అని చాటి చెప్పూ,ఎన్నో అవమానాలు ఎదుర్కొని వాటిని అధిగమించి తన భర్త జ్యోతిబాపూలే సాయంతో మహిళల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి చదువుని పరిచయం చేసిన సామాజిక ఉద్యమకారిని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు,సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు,ఏఐఎఫ్ డివిస్ రాష్ట్ర కార్యదర్శి,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి



ఎల్లారెడ్డి, మార్చ్10(తెలంగాణ పత్రిక):గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలనీ కామారెడ్డి జిల్లా గిరిజన నాయకులు సురేందర్ రాథోడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆర్డీఓ ప్రభాకర్ ను కలసి సేవాలాల్ జయంతి నిర్వహణ కోసం గిరిజన నాయకులతో చర్చించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ....ఎల్లారెడ్డి నియోజకవర్గ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈ నెల 18వ తేదీన లింగంపేట్ మండలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంను గిరిజన నాయకులు,ఉద్యోగులు,వివిధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వినోద్ నాయక్,లింభేష్ నాయక్,గోవింద్,పరశురామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# పురాతన కాలువలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి- కందకాల పునరుద్ధరణ, పునరుజ్జీవ కల్పించాలి

**- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక –మర్చి 10:– గ్రీవెన్స్ నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కి సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం అందించారు. అనంతరం పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా కేంద్రం చారిత్రాత్మకమైనది. నిర్మల్ ప్రాంతాన్ని పాలించిన రాజులు నిర్మల్ చుట్టూ గొలుసు కట్టు చెరువులను నిర్మించారు. ఒక చెరువులో నుండి మరొక చెరువులోకి నీరు వెళ్లేలా కందకాలను (కాలువలు) నిర్మించారు. ఇలా నిర్మల్ లో ఉన్న 12 చెరువులను కలుపుతూ పొడవాటి వెడల్పైన కందకం ఉండేవి. వీటి గుండా ప్రవహించే నీరు తాగు, సాగు , ఇతర అవసరాలకు ఉపయోగపడేది. వర్షాకాలంలో ఈ కందకాల గుండా నీరు ప్రవహిస్తూ వెళ్లడంతో ఇళ్లల్లోకి, రోడ్లపై వర్షపు నీరు వచ్చేది కాదు. నీరు నిల్వ ఉండేది కాదు. గత 30 ఏళ్లుగా కందకాలను ఆక్రమించుకుంటూవస్తున్నారు. నాయుడివాడ, బ్రహ్మపురి, ఇందిరానగర్, చైన్ గేట్, భాగ్యనగర్, ప్రభుత్వ ప్రసూతి, ఏరియా ఆసుపత్రి, ప్రియదర్శనగర్ మరియు శాస్త్రి నగర్ తదితర ప్రాంతాలలోని కందకాల స్థలాల్లో నిర్మాణాలు సైతం చేపట్టారు. దీంతో పాటు చాలా ప్రాంతాల్లో కందకాలు కుచించుకు పోయాయి. మరి కొన్ని చోట్ల కనుమరుగై పోయాయి. పదేళ్ల క్రితం కందకాలపై నిర్మించిన నిర్మాణాలు, ఆక్రమణలపై మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖలు సర్వే చేపట్టారు. సుమారు 500 స్థలాల్లో ఆక్రమణలు జరిగినట్టు గుర్తించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో ప్రతి వర్షాకాలంలో వర్షపు నీరు వెళ్లేందుకు కాలువలు సరిగా లేకపోవడంతో వర్షపు నీరు ప్రవాహం లేక నిల్వ ఉంటుంది. నీరంతా రోడ్లపై ఉండడం, లోతట్టు ప్రాంతాలు మునగడం ప్రతి ఏడాది జరుగుతుంది. అధికారుల ఉదాసీనత వల్లే ఈ ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. గతంలో కంధకాలు ఎంత వెడల్పులో ఉండేవన్న సమాచారం ఇరిగేషన్ శాఖ వద్ద ఉన్నప్పటికీ వాటి ఆక్రమణలను నిలువరించలేక పోయారు. రెవిన్యూ మరియు మున్సిపల్ ఇరిగేషన్ శాఖ లు యదేచ్ఛగా నిర్మాణాలను ప్రోత్సహించే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆక్రమణలకు గురైన కందకాలను పునరుద్దించే విధంగా చర్యలు తీసుకోవాలి. కందకాలకు పునరజీవం కలిగేలా చూడాలని కోరుతున్నాం. అలాగే వర్షాకాలంలో నిర్మల్ జలమయం కాకుండా, లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కందకాల ఆక్రమణ తొలగించి వాటిని సంరక్షించాలని కోరడం జరిగింది అన్నారు లేనిపక్షంలో





కలెక్టర్ కార్యాలయం ఎదురుగా టెంటు వేసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి , మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు హాజరు కాగా, 151 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 6792 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6683 మంది హాజరు అయ్యారని, 109 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1280 మందికి గాను 1238 మంది హాజరు కాగా 42 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

# జిల్లాలో ఎంత మంది అనాధలు ఉన్నారని అడిగితే చెప్పలేని అధికారి

**- ఎంతమందికి రక్షణ కల్పించి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తున్నారని అడిగితే చెప్పలేని దుస్థితి**

**- పేపర్లో ఫోటో కోసం మాత్రమే అనాధల గుర్తింపు మరియు వారి రక్షణ అంటూ కాలయాపన చేస్తున్న అధికారి**

**- పేరుకు మాత్రమే బాలల సంరక్షణ అధికారి.. అనాధలను గుర్తించడంలో పూర్తిగా విఫలమైన అధికారిగా పేరు..!!**

**- అనాధలకు అందే ప్రభుత్వ పరమైన డబ్బులను సైతం లెక్క చూపని అధికారి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 10:– నిర్మల్ జిల్లా మొత్తం మీద ఈ సంవత్సరం జనవరి 1 నుండి ఇప్పటివరకు బాల కార్మికులను మరియు అనాధలను గుర్తించాలని వారికి ప్రభుత్వమే ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయా పత్రికలలో వార్త వచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు తప్పితే ఇప్పటివరకు ఎంతమందిని గుర్తించారని "తెలంగాణ పత్రిక" ప్రతినిధి చరవాణిలో ఆ అధికారిని సంప్రదిస్తే పొంతనలేని సమాధానాలు చెప్పుకొచ్చాడు. పోనీ ఇప్పటివరకు అనాధలుగా ఉన్న వారికి ప్రభుత్వం ద్వారా ఇంతవరకు సహాయం అడిగితే ఆ విషయాన్ని సైతం దాటవేసే ప్రయత్నం చేశాడు. చివరికి ఒక అంఖ్య చెప్పేసి అంతా అయిపోయింది అన్నట్లు మిన్నకుండిపోయాడు. గతంలో ఈ అధికారిపై తప్పుడు ధృవపత్రాల ద్వారా ఆ ఉద్యోగం పొంది కొనసాగుతున్నట్లు పూర్తి ఆధారాలతో సహా ఒకరు వివరాలు అడగగా ఎలా గోల ఆ విషయాన్ని బయటకి పొక్కనివ్వకుండా చేసి ఇప్పటికి జిల్లా స్థాయి అధికారిగా చలామణి అవుతున్నట్లు ఆ అధికారిపై ఆరోపణలు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల క్రిందట ఓ అనాధ పిల్లల విషయంలో ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేర్చక పోగా వారికి రావాల్సిన సదుపాయాలను రానివ్వకుండా ఎంత మాత్రం వృత్తి ధర్మానికి న్యాయం చేసేలా వ్యవహరించకపోవడం వల్ల ఆ పిల్లలు ఇప్పటికీ ఆపన్న హస్తం కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ఇలా జిల్లా మొత్తం మీద చాలామంది తల్లిని కోల్పోయి కొందరు తండ్రిని కోల్పోయి మరి కొందరు తల్లిదండ్రులను ఇద్దరినీ కోల్పోయి మరి కొంతమంది అనాధలుగా ఉన్నప్పటికీ పై అధికారులు చెప్పారని తాను చేయాల్సిన పనికి అధికారులు అప్పజెప్పిన పనులను జోడిస్తూ కాలయాపన చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. అలా తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆయనకి బాలల సంరక్షణ కేంద్రానికి అధికారిగా ఉన్నటువంటి అధికారికి ఈ అనాధల గోడు ఎలా వినిపిస్తుంది. అనేలా తన వ్యవహార శైలి ఉందంటూ మరి కొంతమంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక అనాధ అలా నిరాకారంగా మిగలడం ఆ అనాధ తప్పు కాదు అది వ్యవస్థీకృత నేరమది. ఓటమి లోనో, విధి వంచితమో ఈ ప్రపంచంలో అతిపెద్ద వ్యదార్థ సమూహం వాళ్ళు. ఒక దేశం మరొక దేశం మీద దండెత్తిన కాలాన జరిగిన హింస మూలంగా అయితేమి, ప్రత్యామ్నాయ రాజకీయాల లో అమ్మా నాన్న కోల్పోయిన వాళ్ళు, పర్యావరణ, ప్రకృతి విలయం, ఆరోగ్య సమశ్యలు, వ్యక్తిగత బలహీనతలు, రాజ్య హింస, వ్యభిచార కూపాలలో అవాంచిత జననాలు ఒకటా రెండా ఈ దేశం లో అనాదలు లెక్కకు మించి రైల్వే ప్లాట్ ఫారం మీద బస్టాండ్, పార్కులు వీధి లైట్ల కింద బ్రతుకు లీడుస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ అనాధల చుట్టూ అల్లుకుని ఉన్న భావోద్వేగాలెన్నో మానవత్వం ఉన్నవారికి ఇటు ఒక జర్నలిస్ట్ గా నన్ను కూడా బాధకలిగించేలా చేసాయి. ఇక పోతే గణాంకాలు మరీ ఆందోళన కలిగిస్తున్నాయి. యునిసెఫ్ లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఇరవై కోట్లకు పైగా అనాధలు ఉన్నట్లు లెక్కలు కట్టారు. ఇంకా ఎక్కువ ఉండే అవకాశమే ఉంది. కానీ వారికోసం పనిచేసేంత ఇష్టంగా అధికారులు లేరని తెలుస్తోంది. మన దేశంలో పదేల్లకిందనే దాదాపు రెండున్నర కోట్ల మంది అనాధలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రోజుకి ఆరేడు వేల మంది అనాధలు వీధుల పాలు అవుతున్నారు. వీల్లంతా పదిహేడు ఏళ్ళ లోపు వాళ్ళే. వారి బ్రతుకు పట్ల, రక్షణ పట్ల ,భవిష్యత్ పట్ల ఒక మద్దతు మన్నన కల్పించే చట్టాలు దుర్భిణి వేసి వెతికినా దొరకవు. అనాధలు కూడా మన లాగే మనుషులు అనీ వారికి కూడా జీవించే హక్కు ఉంది,





వారికి ప్రభుత్వ ఉపాది పరికల్పన అవసరం అనే చట్టాలు ఇంకా మాటలుగా నే మిగిలాయి. వారి భవిష్యత్ కోసం సమగ్ర చట్టాల రూపకల్పన అవసరం అనే నినాదం ఒక ఉద్యమ స్థాయిలో బయలుదేరాల్సిన అవసరం ఉంది. బహుశా ఆ ఆ వైఫల్యమే బాల్యం లోనే ఆదరణ కోల్పోయి డ్రగ్ బానిసలుగా, నేరస్వభావలక్షణాలు పెరిగి అసాంఘిక శక్తులుగా మారే అవకాశం మనమే ఇస్తున్నాం. ఆ వ్యవస్థను సరిదిద్దాల్సిన పాలకులు, పౌర సమాజ నిర్లిప్తత కు మనం తగిన మూల్యమే చెల్లిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు తమ విధులను సజావుగా నిర్వర్తిస్తే తప్పకుండా కన్నీళ్లు లేని కల్మషం లేని ఆ పసి హృదయాలను గుర్తించి వారికి అండగా నిలబడిన వాళ్లమవుతామని పలువురు మేధావులు అంటున్నారు.

# సావిత్రి బాయి పూలేకి ఘన నివాళులు అర్పించిన నాయకులు



కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాబీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలో ఉన్న సావిత్రిబాయి విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి,మహిళా విద్యాభివృద్ధికి నిరంతరం ఎనలేని కృషి చేసిన తొలి మహిళా ఉపాద్యాయురాలు అని అన్నారు.ఆరోజుల్లో ఆడవాళ్లకు చదువు అవసరం లేదు అనే నిరంకుశ ధోరణిలో ఉన్న సమాజానికి చదువు అవసరం అని చాటి చెప్తూ,ఎన్నో అవమానాలు ఎదుర్కొని వాటిని అధిగమించి తన భర్త జ్యోతిబాపూలే సాయంతో మహిళల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి చదువుని పరిచయం చేసిన సామాజిక ఉద్యమకారిని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు,సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు,ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర కార్యదర్శి,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చి 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (101) ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం




అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్పీకి స్వాగతం పలికిన ఎస్సై రంజిత్

ఎల్లారెడ్డి, మార్చ్10(తెలంగాణ పత్రిక):కామారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజేష్ చంద్రను సోమవారం సదాశివనగర్ ఎస్సై రంజిత్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.నూతన ఎస్పీకి మొక్కను అందించి శాలువా కప్పి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నూతన ఎస్పీ ప్రజలందరికీ అందుబాటులో ఉండి మంచి పేరు పొందాలని కోరారు.



# జిల్లా ప్రజలకుభద్రత రక్షణ కల్పించడమే లక్ష్యం



**- నూతన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల భద్రత రక్షణ ముఖ్యమని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు సోమవారం ఉదయం బదిలీపై వెళ్లిన సింధు శర్మ నుండి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్ట పరిధి లో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత రక్షణే లక్ష్యంగా పనిచేస్తామని ఎస్పీ వెల్లడించారు ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఎస్పీని జిల్లా పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు

# పేద మహిళకు కుట్టు మిషన్ అందజేసిన శైలేష్ గుప్తా

**- ఆర్థిక స్వావలంబనతోనే మహిళల అభివృద్ధి సాధ్యం**

కామారెడ్డి, మార్చి 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా చెందిన మహిళకు కుట్టు మిషన్ అవసరమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆర్యవైశ్య నాయకులు వందనపు శైలేష్ గుప్తా ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మనుగుల కుమారి కి కుట్టుమిషన్ ను హైదరాబాద్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ఆర్థిక స్వాలంబనతోనే సాధ్యమవుతుందని,వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో కూడా మహిళల అభ్యున్నతి కోసం వారికి కుట్టుమిషన్లను అందజేసిన వందనపు శైలేష్ గుప్తా ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్య మహిళా నాయకురాలు ఉప్పల శారద మాట్లాడుతూ పేద మహిళ కోసం కుట్టు మిషన్ అందజేయడం శైలేష్ గుప్తా కు ఉన్న సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప్పల శారద కు ప్రత్యేక కృతజ్ఞతలను శైలేష్ గుప్తా తెలియజేశారు.

# పొతంగల్ రెండవ రోజుకు చేసిన ఎమ్మార్పీఎస్ నిరవధిక నిరాసన దీక్ష

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 10. పోతంగల్ మండలంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఎం.ఎస్.పి. నాయకులు నిరవధిక నిరాసన దీక్ష రెండవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపుర్ పోచీరాం మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేవరకు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవ రావు సాయిలు సాయిలు అబ్బయ్య సంగయ్య సురేష్ నవీన్ లాలయ్య జయరాం బాలయ్య జండా గంగారం వీరయ్య వెంకటి



తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

# బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సావిత్రమ్మ పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) కామారెడ్డి జిల్లా పక్షాన సావిత్రమ్మ పూలే విగ్రహానికి బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బర్ నాయక్, వడ్ల సాయి కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బర్ నాయక్ మాట్లాడుతూ"సావిత్రమ్మ పూలే దేశంలో మొట్టమొదటి పంతులమ్మగా చదువుల తల్లిగా పేరుగాంచింది, ఆనాడు బడుగు బలహీన వర్గాలకు చదువును దూరం చేస్తున్న బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా అణగారిన వర్గాలు చదువుకోవాలని ఈ దేశంలో మొట్టమొదటిసారిగా" సత్యశోధక సంస్థ "ఆధ్వర్యంలో సావిత్రమ్మ పూలే, జ్యోతిరావు పూలే గారి ఆధ్వర్యంలో పాఠశాల ఏర్పాటు చేసి చదువు చెప్పడం జరిగింది. సావిత్రమ్మ పూలే స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అనగారిన వర్గాలు విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు



ఎదగాలని అన్నారు. సావిత్రమ్మ పూలే, జ్యోతిభ పూలే, అంబేద్కర్, కారల్ మార్క్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బిఎల్ఎఫ్ బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజా సమస్యలపై ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు గంగమని, స్వప్న, చౌక్య ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ కరపత్రిక లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)తెలంగాణా ప్రభుత్వం వంట నూనెల ఉత్పత్తిలో స్వయం సాధించే దిశగా %చీవీజూ-ూ్రా% పథకం క్రింద ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తు నట్లు కామారెడ్డి జిల్లా కలెక్టర్ తెలిపారురాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించుట కొరకు ఎకరానికి రూ.50,918/- వరకు పథకం నిబంధనలు అనుసరించి రాయితీ ఇవ్వడం జరుగుతుంది. మొక్కలు మరియు డ్రిప్ ఇరిగేషన్, మొదటి నలుగు సంవత్సరాల పాటు తోటల యాజమాన్యం మరియు అంతరపంటల సాగు కొరకు ఈ రాయితీ వర్తిస్తుంది. మన రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు ఆయిల్ పామ్ చట్టం, 1993 చే నియంత్రించబడినది. ఈ చట్టం ప్రకారం జిల్లాకు కేటాయించిన ఆయిల్ పామ్ కంపెనీల వారు, రైతుల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఆయిల్ పామ్ గెలలను కొనవలసి ఉంటుంది. ముడి పామాయిల్ ధర ఆధారంగా ప్రతి నెల ప్రభుత్వం ఆయిల్ పామ్ గెలల ధరను నిర్ణయిస్తుంది. ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు



రూ.20,871/- ఈ ధర 31 మర్చి, 2025 వరకు అమలులో ఉంటుంది. ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి,కామారెడ్డి. ఈ సమీక్ష లో యం. జ్యోతి, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి, కామారెడ్డి మరియు బి. సంతోషి రాణి, కామారెడ్డి డివిజన్ హాజరు అయ్యారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

ఎల్లారెడ్డి, మార్చ్10(తెలంగాణ పత్రిక):చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డిస్టిక్ లెవెల్ సర్వీస్ అథారిటీ లాయర్ నాగరాణి అన్నారు. సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ సహకారంతో సదాశివనగర్ మండలంలోని మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాల అవగాహన ఉండటం వల్ల వారి వారి హక్కుల కోసం హక్కుల సాధన కోసం కృషి చేయవచ్చన్నారు. బడీడు పిల్లలను బడిలో ఉంచాలని,బాల్యంలో అందరూ చదువుకోవాలన్నారు. బాల్యంలో బాల్యవివాహాలు చేయడం నేరమని వివాహ వయస్సు వచ్చాక పెళ్ళిలు చేయాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారు. సమాజంలో స్త్రీ పురుషులకు సమాన హక్కులు ఉన్నాయని సూచించారు. మహిళలు ఉన్నత రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి



స్వర్ణాలత,డీసీపీ స్రవంతి,తహసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీఓ సంతోష్ కుమార్,ఎంఈఓ యోసేఫ్,ఆరోగ్య సిబ్బంది,పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**- కామారెడ్డి నూతన జిల్లా ఎస్పీ సురేష్ చంద్ర**

కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)పోలీస్ స్టేషన్లో నమోదయి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నూతన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సోమవారంఆయన కామారెడ్డి పట్టణం లోని పోలీస్ స్టేషన్ సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలు వారి పనితీరును తెలుసుకున్నారు నేరాలు జరుగుతున్న తీరు ప్రియా గార్లతో ప్రవర్తించే విధానాన్ని పరిశీలించారు పోలీస్ స్టేషన్ ఆవరణ ను కమాండ్ కంట్రోల్ రూమ్ సమస్య ఆత్మక ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి



తెలుసుకున్నారు కామారెడ్డి సబ్ డివిజన్ ఎస్టి చైతన్య రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనధికార ,వ్యక్తిగత ప్లాట్ ల క్రమబద్ధీకరణ కు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలి







**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, మార్చ్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)కామారెడ్డి జిల్లాలోఅనధికార లే అవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీ శాఖల అధికారులు, లే అవుట్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2020 ఆగస్టు 31 నాటికి ముందే అనధికార లే అవుట్లలో 10 శాతం అమ్మకం జరిగి ఉన్నట్లయితే, మిగతా 90 శాతం ప్రస్తుతం క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. దీని కోసం ప్రభుత్వం 25 శాతం రిబేటు అవకాశం మార్చి 31, 2025 నాటి వరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగత ప్లాట్ల కు కూడా రాయితీ వర్తిస్తుందని తెలిపారు. అభ్యంతరం లేని ప్లాట్ల కు ఈ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు, ఎండోమెంట్ భూములు, నీటి పారుదల శాఖ భూములు, సీలింగ్ భూములు, శిఖం భూములు, కోర్టు కేసులు ఉన్నటువంటి వాటికి ఈ అవకాశం వర్తించదని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్ లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు...జిల్లా పౌరసంబంధాల అధికారి కామారెడ్డి చే జారీచేయనైనది.

# ప్రజాఅవసరాలుపట్టించుకోకుండా విమర్శలా..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-10ప్రజావసరాలుపట్టించుకోకుండా విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకులకు తగదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో కేవలం ఒకేఒక ప్లైఓవర్ నిర్మించారని.. మిగితావన్నీ ఎంపీ అర్వింద్ హయాంలోనే నిర్మించారన్నారు. గుత్ప ఎత్తిపోతల పథకాలు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. నవోదయ విద్యాలయం కోసం నిజాం షుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని ప్రతిపాదించడంతో.. ఫ్యాక్టరీ తెరుచుకోదని అనుమానం కలుగుతుందన్నారు. ఫ్యాక్టరీ స్థలం కాకుండా వేరే చోట ఇస్తే ప్రజలు సంతోషించే వారన్నారు. జిల్లాలో పంటలు ఎండిపోతుంటే ఎలా కాపాడాలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం లేదన్నారు. జక్రాన్పల్లి విమానాశ్రయం గురించి పార్టీలకతీతంగా అర్వింద్ సీఎంని కలిశారన్నారు. విమర్శలు మానుకొని నవోదయ విద్యాలయం ఎలా రావాలో ఆలోచించాలని





సూచించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు మాట్లాడుతూ.. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఏడాది గడుస్తున్నా జిల్లాకు ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత

**- నిజామాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్య.**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-10 శాంతి భద్రతల పరిరక్షణ తన మొదటి ప్రాధాన్యత అని నిజామాబాద్ కొత్త సిపి గా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్య స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, మహిళల రక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ దందాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు అందరి సహకారంతో నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక కృషి చేస్తానన్నారు.

# వడ్డీ వ్యాపారి వేధింపులకు మరో యువకుడి బలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-10 నిజామాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. 40,000 అప్పు తీసుకున్న పాపానికి 80000 కట్టమని వేధించినందుకు అప్పు తీర్చే దారి లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ మండలం ముషీర్ నగర్ లో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముషీర్ నగర్ కు చెందిన



మనోహర్ అనే వ్యక్తి గత కొద్దికాలంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన అవసర నిమిత్తం నగరంలోని నాందేవ్ వాడకు చెందిన జ్యోతి అనే మహిళ వద్ద ఆరు నెలల క్రితం 40 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అసలు 40000 వడ్డీతో కలిపి 80 వేల రూపాయలు చెల్లించమని మనోహర్ పైన గత కొద్ది కాలంగా ఇంటికి వెళ్లి జ్యోతి మనసులు బెదిరించి అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ తీసుకువెళ్లడంతో తీవ్ర మనస్థాపానికి గురై గడ్డి మందు సేవించి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని చికిత్స కొరకు జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు.

# నిజామాబాద్ డీపీవోగా శ్రీనివాస్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-10నిజామాబాద్ డీపీవోగా డి.శ్రీనివాస్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డీపీవోను సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారిగా ఎస్.నాగరాజు బాధ్యతలు చేపట్టారు. కాగా.. నిజామాబాద్ డీపీవో పోస్టు కొద్ది



రోజులుగా ఖాళీగా ఉంది. తాజాగా పంచాయతీరాజ్ శాఖ శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికలు జరిపేందుకు సర్కారు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఖాళీగా ఉన్న ఈ పోస్టును భర్తీ చేసినట్లు సమాచారం.

## పెబ్బేర్ క్రికెట్ అకాడమీ ప్లేయర్స్ కు ఫిట్నెస్ కిట్టు వితరణ-రిషి,సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్



పెబ్బేరు మార్చి 10 తెలంగాణ పత్రిక: శంకర్ క్రికెట్ అకాడమీ పెబ్బేరులో ప్లేయర్స్ కు ఫిట్నెస్ కు సంబంధించినటువంటి కిట్టును రిషి,సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ వితరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా శంకర్ క్రికెట్ అకాడమీ కోచ్ మాట్లాడుతూ శంకర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో వరుసగా అండర్ 10, 16 ఆటలో వరుసగావిజయాలు సాధించింది. కిట్లను వితరణ చేస్తు, సహకరిస్తున్నందుకు చాలా సంతోషం గా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంబిబిఎస్ భరత్ కుమార్ రెడ్డి, వనపర్తి క్రికెట్ కోచ్ రాంబాబు, మధు కానిస్టేబుల్ నరసింహ కానిస్టేబుల్ సీనియర్ క్రికెట్ ప్లేయర్ కాశి, టీచర్ చిన్న రాములు, టీచర్ దుర్గాప్రసాద్, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ మహేష్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 10:వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి స్వీకరించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 60 అర్జీలను స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 40, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5, మున్సిపాలిటీ 4, ఏ.డి హ్యాండ్లూమ్ 2 ,జిల్లా పంచాయితీ 2 , హౌసింగ్ , ఏడి మత్యశాఖ ,వ్యవసాయ ,శిశు సంక్షేమ ,జిల్లా మార్కెటింగ్ , ఎస్సీ ట్రాన్స్ కో , వైద్యశాఖకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభా రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 10:ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ పార్క్ మిర్యాలగూడ పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయనైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బాలు విచ్చేసి ఉపాధ్యాయులను విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు కచ్చితంగా ముందు ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాలికలందరు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కురువ ఉపాధ్యాయులు ప్రవీణ్ రామ్ రెడ్డి నిర్మల పార్వతి రమణాచారి ఎలీషా పద్మ సలీమా సరిత సంధ్య రజిత నిర్మల సంధ్య జ్యోతి వెంకన్న సైదులు మధు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ గుండాల మండల అధ్యక్షులు గా పురుగుల మల్లేష్



గుండాల, తెలంగాణ పత్రిక:సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ గుండాల మండల అధ్యక్షులు గా మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన పురుగుల మల్లేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు భూపతి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండం నాగరాజు ల అధ్వర్యంలో గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయిన మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీ, మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






తెలంగాణ పత్రిక, నల్లగొండ మార్చి 10:విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళవిద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు అభినందనీయల్మ పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులకుఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు మంచి సౌకర్యమని అన్నారు.అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు.ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాల లోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్ లను అందజేశారు .ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బి సి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు, అడవిదేవులపల్లి ,షేర్ బౌలి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి వృద్ధాశ్రమాల ఆధునికీకరణ, మిర్యాలగూడ,ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వచ్చింది.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీ డి శారద ,ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రజా పోరాటాలు నిర్మించడమే

# భోనగిరి గణేష్కు నిజమైన నివాళి

### ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 10:సోమవారం రోజున అమరుడు కామ్రేడ్ బోనగిరి గణేష్ సంతాప సభ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ అధ్యక్షతన పెద్దమ్మ వాడ లో వారి స్వగృహం వద్ద జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ భోనగిరి గణేష్ మరణం ఈ ప్రాంత యువజన ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు తీరని లోటు అని అన్నారు.బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి బలమైన ప్రజా పోరాటాలు నిర్మించడమే భువనగిరి గణేష్ కు నిజమైన నివాళి అని సందర్భంగా అన్నారు.గణేష్ తను చదువుతున్న కాలం నుండే విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి సంఘం నాయకుడుగా విద్యార్థి సమస్యలపై గణేష్ అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు.ఆలేరు ప్రాంతం కమ్యూనిస్టు పోరాటాలకు కమ్యూనిస్టుల త్యాగాలకు నిలవైన ప్రాంతమని ఇక్కడ అనేక పోరాటాలు అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రేరణ పొందిన గణేష్ లాంటి యువత నేడు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అర్థం చేసుకొని ప్రజా పోరాటాల్లో ముందుండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం సిపిఎం మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్ సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్ మాజీ సర్పంచ్ లు సూదగాని సత్య రాజ య్య జూకంటి పౌలు నల్ల మాస తులసయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి సలీం ఎండి సాజిద్ ఆలేరు పట్టణ నాయకులు తాళ్లపల్లి గణేష్ గనగాని మల్లేష్ వడ్డేమాన్ బాలరాజు పిక్క గణేష్ బోప్పిడి యాదగిరి చేన్న రాజేష్ కాసుల నరేష్ మాదాని నవీన్ వడ్డేమాన్ విప్లవ్ మరిగాడి అశోక్ అంజయ్య కటకం సుదర్శన్ కొరుటూరి ఉపేందర్ యసరపు ప్రసాద్ గొడుగు దాసు గాడిపల్లి ప్రశాంత్ మంగళంపల్లి శివ ప్రభాకర్ సాయిని కళ్యాణ్ గణేష్ మద్దెల కుమార్ కుటుంబ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో ఏ 2 నిందితుడికి మరణ శిక్ష,ఆరుగురికి జీవిత ఖైదీ

# నల్లగొండ 2వ అదనపు సెషన్స్ కోర్టు తుది తీర్పు వెల్లువ

### వివరాలు వెల్లడించిన..జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 10:మిర్యాలగూడ ప్రణయ్ హత్య కేసులో సుభాష్ శర్మకు మరణ శిక్ష మిగతా ఆరుగురికి జీవిత ఖైదు జరిమాన.-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కులాంతర వివాహం చేసుకున్న కారణంగా ప్రణయ్ ను హత్య చేసిన కేసులో నిందితులకు నల్గొండ జిల్లా కోర్ట్ వివిధ సెక్షన్ల ప్రకారం నిందితుల్లో ఏ 1 మారుతి రావు చనిపోగా ఏ 2 సుభాష్ శర్మకు ఉరి శిక్ష అదేవిధంగా కేసులో ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరి శ్రవణ్, ఏ 7 సముద్రాల శివ, ఏ8 యం.ఏ నిజాం జీవిత ఖైదు విధించడం జరిగింది. మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జనవరి 31 అమృత, ప్రణయ్ ఇద్దరు కులాంతర ప్రేమ వివాహం చేసుకోగా ఇది నచ్చని అమృత తండ్రి మారుతీ రావు తట్టుకోలేక ప్రణయ్ హత్యకు కిరాయి హంతకులకు సుపారీ ఇచ్చాడు. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రి వద్ద మాటు వేసిన నిందితులు ప్రణయ్ ను అతి కిరాతకంగా చంపారు. ఇదే విషయంపై మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రణయ్ తండ్రి పెరుమల్ల బాలస్వామి ఫిర్యాదు మేరకు నిందితులు మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ సీట్ దాఖలు చేయగా,ఐదేళ్ల పాటు కొనసాగిన వాదోపవాదల అనంతరం ఇవాళ నిందితుల్లో ఏ 1 మారుతి రావు చనిపోగా ఏ 2 సుభాష్ శర్మకు ఉరి శిక్ష ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరి శ్రవణ్, ఏ 7 సముద్రాల శివ, ఏ8 యం.ఏ నిజాం జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ 2వ అదనపు సెషన్స్ కోర్టు తుది తీర్పును వెలువరించడం జరిగింది.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, పి.శ్రీనివాస్, సీడీపీఓ మిర్యాలగూడ, బి.సుధీర్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ,ప్రస్తుతం ఎస్డిపిఓ కె. రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ పివన్డి ప్రసాద్, ఎస్సై సైది రెడ్డి.వీరస్వామి, ఏ.యన్.ఐ మధుసూధన్, లైజన్ అధికారులు,నరేందర్,మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు...

## జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 10:ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీర్తన

### మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 10 :మర్కుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాముల చలివేదంలో వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు భక్త బృందం సోమవారం వేకువజామున నగర సంకీర్తన నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం,సంగమేశ్వర ఆలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం( మఠం), పుట్ట హనుమాన్, హనుమాన్ దేవాలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంల దర్శనం చేసుకుంటూ నగర సంకీర్తన "హరే రామ నామ జప యజ్ఞం"తో కొనసాగింది.అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ బావానంద అష్టకం సామూహికంగా పఠించారు. ఆలయంలో కొలువైన దేవత మూర్తులకు పూలమాలల అలంకరణ ప్రత్యేక పూజలు జరిగాయి. తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, నాల్ల శేఖర్, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులున్నారు. మండలంలోని రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో కూడా నగర సంకీర్తన జరిగింది.

## జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు పుట్టగూడెం విద్యార్థి ఎంపిక




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 10 :రాజాపేట మండలం పుట్ట గూడెం గ్రామానికి చెందిన భూక్య ప్రసాద్ హైదరాబాదులో జరిగిన తెలంగాణ అసోసియేషన్ ఛలో ఇండియా మౌంటెనట్ సైక్లింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనచపడి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పుట్టగూడెం గ్రామస్తులు వివరాలు చెప్పారు.సిద్దిపేట స్కూల్ లో చదువుతున్న భూక్య ప్రసాద్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడిగా తెలిపారు. ఆయన ప్రతిభ పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## బాధ్యతల స్వీకరణకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )మార్చి 10 :రాజపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు అశోక్ గౌడ్ సోమవారం బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాజపేట మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బైక్ ర్యాలీ నిర్వహించారు."బిజెపి జిందాబాద్,అశోక్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. మొట్ట మొదటిసారిగా రాజపేట మండలానికి ప్రధాన పార్టీ మగ్గాలు లభించాయని అది క్రమశిక్షణ గల బిజెపి పార్టీకే సాధ్యమైందన్నారు.బాధ్యతల స్వీకరణ సందర్భంగా అశోక్ గౌడును శాలువాలో పుష్పగుచ్చాలో పూలదండలతో సత్కరించి అభినందించారు.రాజపేట మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మాజీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి తన అనుచర వర్గంతో బిజెపి పార్టీలో చేరారు.

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్, మీడియాతో మాట్లాడుతూ. యాదాద్రి భువనగిరి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజా నాయకులు,ప్రజా సేవకులు, ఉట్కూరు అశోక్ గౌడు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు.

## నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించడమే

# పోలీసు పెట్రోల్ బంక్ లక్ష్యం

### పోలీస్ శాఖ పెట్రోల్ బంక్, చలివేంద్రం ను ప్రారంభించిన..జిల్లా ఎస్పీ-శరత్ చంద్ర పవార్

తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 10:పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్, చలివేంద్రం ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్.నల్లగొండ పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్,చలివేంద్రం ను ఈ రోజు జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసు, హెూం గార్డ్ కుటుంబాల సంక్షేమం కొరకు ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది జీవనోపాధిని కల్పిస్తున్నామన్నారు. ప్రజలందరూ కూడా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్,ఆర్ .యస్.ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ

# ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 10:ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.సోమవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఆర్డీవోలకు, ఎంపీడీవోలకు,మున్సిపల్ కమిషనర్లకు,మండల ప్రత్యేక అధికారులకు, ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరి లకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్ల కు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరి లను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని అన్నారు.మిగిలిన అన్ని గ్రామాలలో ని ఇండ్ల కు సంబదించిన వెరిఫికేషన్ ప్రక్రియ ను పూర్తి నివేదిక సమర్పించాలని



ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ .శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, డి.ఆర్.డి.వో, నాగిరెడ్డి ,శేఖర్ రెడ్డి ,హౌసింగ్ పీడీ విజయసింగ్,హౌసింగ్ టి. నాగేశ్వర రావు, ఎం. శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### - ఘనంగా సాముహిక కుంకుమ పూజలు- ఆలయాన్ని సందర్శించిన దర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 10 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పట్టణంలోని స్థానిక పారుపల్లి వీధిలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 55వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఏకాదశి పర్వదినాన ఉదయం ప్రత్యేక పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. లక్ష్మీ హవనం తదుపరి శ్రీ భూ, నీలా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిత్య హవనంతో పాటు సాముహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మెదక్ మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ, గంప మహేందర్, ఎన్ఆర్ఐ గాడిపల్లి రఘువర్దన్ రెడ్డిలు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి ప్రకటించారు. కార్యక్రమాల్లో సమితి గౌరవ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు.మంగళవారం ఉదయం సుదర్శన నారసింహ హవనం, మహా పూర్ణాహుతి, కలశ ప్రోక్షన, లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామనిసాయంత్రం శ్రీ భూ, నీలా సమేత వెంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు కోరారు.

# నకిలీ విత్తనాలతో నష్ట పోతున్న రైతులు

### - నకిలీ విత్తనాలతో కాసులు దండుకుంటున్న వ్యాపారులు- దిగుబడి రాక లబోదిబోమంటున్నా అన్నదాతలు

గజ్వేల్ టౌన్ మార్చి 10(తెలంగాణ పత్రిక):నకిలీ విత్తనాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంటే సామాన్య, అమాయక అన్నదాతలే అన్ని రకాలుగా నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నట్టేటా మునుగుతున్నారు. అధిక దిగుబడులు వస్తాయని ఆశతో ఈ విత్తనాలు కొంటే రెంటికి చెడ్డ రేవడిలా తమ పరిస్థితి నెలకొంటుందని, నాటిన విత్తనాలు మొలకెత్తక, అరకొరగా మొలచిన ఆశించిన దిగుబడి రాక నెత్తి నోరు కొట్టుకోవాల్సిన దుస్థితి పడుతోందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు, దళారుల ధన దాహం వల్ల రైతన్నలు నష్టపోతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకొని అక్రమ నకిలీ పుచ్చకాయ విత్తనాల విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు. ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని, నకిలీకి ఇక చెక్ పెట్టాలని విన్నవిస్తున్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో రోజు రోజుకూ నకిలీ విత్తనాలు దందా యథేచ్చగా సాగుతోంది. అడ్డదారిలో లక్షల ఆదాయం సంపాదించాలనే కొంత మంది నకిలీ విత్తన వ్యాపారుల స్వార్థ చింతన ఈ విత్తన సరఫరా దందాను పెంచి పోషిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నకిలీ విత్తనాలను తక్కువ ధరకు విత్తనాలు తీసుకొచ్చి లక్షల రూపాయల ఆదాయం దండుకుంటున్న తీరు వ్యాపారుల ధన దాహానికి దర్పణం పడుతుంది. జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన రైతు దయ్యాల లచ్చయ్య(35) తను కౌలు తీసుకున్న రెండు ఎకరాలలో పుచ్చకాయ విత్తనాలను సాగుబడి చేశాడు. నకిలీ విత్తనాల కారణంగా కాయలు ఎదగకపోవడం, ఎదిగిన కొద్ది కాయల్లో గుజ్జు లేకపోవడంతో తీవ్ర ఆవేదనతో రైతులు మాట్లాడుతూ గజ్వేల్ లోని ఓ పర్టిలైజర్ షాపులో కొన్నానని, విత్తనాలు నాటి ఇప్పటికి మూడు నెలల పైన గడుస్తున్నా సరైన కాపు రాకకోవడంతో నకిలీ విత్తనాలను నాటామని ఇప్పుడు గ్రహించామని తెలిపారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని ఇప్పుడు దిగుబడి రాక లక్షల్లో అప్పుల పాల య్యామని వాటిని ఎలా తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు విత్తనాల దుకాణ దారుణ్ణి అడగగా సరైన సమాధానం లేదని,అలాగే అధికారులు కూడా పట్టించుకోవడంలేదని ఇలా ఉంటే తనకు చావే శరణ్యమని వాపోయారు. నకిలీ విత్తనాలను అమ్మిన ప్రముఖ విత్తనాల షాప్ నిర్వాహకుడిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే నష్టపోయిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఏదీ ఏమైనా గాని ఈ అన్నదాతలకే అసలు ఈ తంటాలు మరి అని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో బబ్బురి శ్రీనివాస్ గౌడ్, దగ్గు నర్సయ్య, వెంకట్రావుపేట్ అయ్యాలం, దయ్యాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రణయ్ హత్య కేసులో న్యాయ గెలిచింది నల్గొండ జిల్లా కోర్టు తీర్పునుస్వాగతిస్తున్నాం

### - కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి- ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు





తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 10: మిర్యాలగూడ పట్టణంలో 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతించింది ..ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన నల్గొండ లో మీడియాతో మాట్లాడారు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అధ్యక్షులు కొండేటి శ్రీను మరికొంత జిల్లా నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కెవిపియ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతిరావుకు మద్దతుగా హంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు.

ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని కిరాయి హంతకులు గాని ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు.ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు అమృత కు అండగా ఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు తమిళనాడులో కుల దురహంకార హత్యకు గురైన ఆ పోరాటంలో గెలిచిన కౌసల్య ను అమృతకు భరోసాను ఇప్పించడం జరిగిందన్నారు.

ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు కేవీపీఎస్ తో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,రెమిడాల పర్శరాములు కోడి రెక్క రాధిక గాదే నరసింహ బొల్లు రవీంద్ర కుమార్ వంటేపాక కృష్ణ పెరిక విజయ్ కుమార్, కోడి రెక్క మల్లన్న దైద శ్రీను దొంతలా నాగార్జున దండు రవి వంతెపాక అయోధ్య జిల్లా నలుమూలల నుంచి కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి::డి వై ఎఫ్ ఐ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 10యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో అనేక సమస్యలు ఉన్నాయి.వాటిని వెంటనే పరిష్కరించాలని స్థానిక జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ గంగాధర్ గారికి డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ..భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (%ణ్ఖీ×%) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సర్వే నిర్వహించిన సందర్భంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రిలో రోగులకు పెట్టే భోజనం నాసిరకంగా ఉ ఒడడం,మరుగుదొడ్లు శుభ్రం చేయకపోవడం,రాత్రి సమయాలలో చిన్నపిల్లల వైద్యులు అందుబాటులో లేకపోవడం,ఓపి కౌంటర్లు ఎక్కువ లేకపోవడం వల్ల జిల్లా కేంద్రం ఆసుపత్రికి వచ్చే వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట, ఆలేరు,చౌటుప్పల, నారాయణపురం, రామన్నపేట,పోచంపల్లి,బీబీనగర్,జిల్లా వ్యాప్తంగా ఉ న్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 50 పడకల ఆసుపత్రులుగా మార్చి మెరుగైన వైద్యం అందించాలి.చౌటుప్పల్, రామన్నపేట ఆస్పత్రులలో మత్తు డాక్టర్లను నియమించాలని, ఆసుపత్రి సిబ్బంది అనుకున్న సంఖ్యలో లేకపోవడం వల్ల వైద్యం సక్రమంగా అందడం లేదు.ల్యాబ్ టెక్నీషియన్స్,



అటెండర్లు,రాత్రి సమయాలలో డాక్టర్లు లేక హైదరాబాద్ కు వెళ్ళవలసి వస్తుందని మధ్యలో ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని వారు అన్నారు.విశ్రాంతి గదులు,మంచినీటి సౌకర్యం, ఇలా అనేక రకాల సమస్యలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నాయి. రానున్న కాలంలో డివైఎఫ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సమస్యలపై దఫళ వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు వీరితోపాటు జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్,ఉపాధ్యక్షులు ఎండి సలీం,జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్,జిల్లా నాయకులు ఎండి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# దున్నపోతు మీద వాన పడినట్టు లేదు ప్రభుత్వానికి

### - రైతులు చందాలు వేసుకొని హిటాచీలతో కెనాల్ పనులు ప్రారంభించారు- దాదాపు 30 గ్రామాలకు సాగు నీరు అందించాలి. పంటలు ఎండి పోతున్నాయి- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, మార్చి10(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలంలో పంట పొలాల కు సాగు నీరు లేక అచ్చుమాయపల్లి లోఎండిపోయిన వరి పంటలను సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెనాల్ పనులు గత ఆరు నెలలుగా కాంట్రాక్టర్, అధికారులకు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పనులు చేయకపోవడం వల్లనే రైతుల పంట పొలాలు ఎండిపోవడం జరుగుతున్న దని వారి పంట పొలాలను తామే రక్షించుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఏర్పడిందన్నారు. ఇంత జరిగినా ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు లేకపోవడం బాధాకరం అన్నారు. సుమారు 30 గ్రామాల ప్రజలు డబ్బులు చందాలు వేసుకొని రెండు హిటాచీలతో, కెనాల్ పనులు ప్రారంభించారంటే ప్రభుత్వానికి రైతుల, మీద ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చేతులెత్తి దండం పెడుతూ దుబ్బాక రైతులను ఆదుకోవాలనీ ఎమ్మెల్యే కొత్తప్రభాకర్ రెడ్డి వేడుకున్నారు.దుబ్బాక నియోజకవర్గం కాల్వల పైన,సిద్ధిపేట కెనాల్ నుండి వచ్చే మల్లన్న సాగర్ పిల్ల కాలువల పై సిద్ధిపేట కలెక్టర్, అధికారులతో ఒక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి నియోజకవర్గ రైతుల సమస్యను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఆదిత్య పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్సీ

గజ్వేల్ టౌన్ మార్చి 10(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణ కేంద్రంలోని సంగాపూర్ రోడ్డులో గల నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య పిల్లల ఆసుపత్రిని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షుడు నాగమున్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి,ఐఎంఏ అధ్యక్షుడు డా.నాగమున్నయ్య లు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణ ప్రాంతం దినదినాన అభివృద్ధి చెందడంతో పిల్లలకు మంచి వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయడం మంచి శుభపరిణామని పేర్కొన్నారు. ఈ ఆదిత్య పిల్లల ఆసుపత్రి అభివృద్ధి చెందుతూ ప్రజలకు తక్కువ వ్యయంతో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆదిత్య పిల్లల ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ప్రదీప్ తేజ మాట్లాడుతూ మా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సదుపాయాలు ఉన్నాయని,అధునాతన పద్ధతిలో వైద్య సేవలు అందిస్తామని అన్నారు. అలాగే వర్మస్ డబుల్ సర్వేస్ ఫోటో తెరఫీ, సెంట్రల్ ఆక్సిజన్, ఎన్ఐసీయపి ,ఐసియు పల్స్ ఆక్సిమానిటర్స్ టీకాలు, ప్రత్యేక గదులు, లాబరేటరీ ఎక్స్రే,నేబులైజెషన్ ఫార్మసీతో ప్రత్యేక చికిత్సలు అందించబడునని అని వారు తెలిపారు. ఈ ఆదిత్య పిల్లల ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. ఆకుల నరేష్ బాబు, డా. చంద్రారెడ్డి, డా. శ్రీకాంత్ రెడ్డి, డా. శివకుమార్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 10 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 54 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా మరియ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పెంటారెడ్డి పార్థీవాదేహానికి నివాళులర్పించిన టీజీఎస్సి సిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 10)జహీరాబాద్ పట్టణం అల్లిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పెంటారెడ్డి అనారోగ్యంతో మరణించగా టిఎస్ఎస్ సిసిడిసి(ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం ఈ రోజు వారీ ఇంటికి వెళ్లి పార్ధీవ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు

## తాసిల్దార్ కార్యాలయంలో విఆర్ఎ గా పనిచేస్తున్న లక్ష్మీ నరసమ్మ కు బియ్యం పంపిణీ



మెదక్ జిల్లా మార్చ్ 10 తెలంగాణ పత్రిక చిన్నశంకరంపేట:చిన్న శంకరంపేట తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా పనిచేస్తున్న నిరుపేద కుటుంబంకు చెందిన లక్ష్మినరసమ్మ కు,( రుద్రారం) డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ చారి సోమవారం 25 కిలోల బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్దుల్ మన్నన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఆత్మ రక్షణకు కరాటే తప్పనిసరి - మాస్టర్ బురాని శ్రీకాంత్



దుబ్బాక ప్రతినిధి, మార్చి10(తెలంగాణ పత్రిక):దుబ్బాక పట్టణ కేంద్రంలోనీ సిద్ధార్థ కాన్సెప్ట్ పాఠశాలలో యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ సోమవారం కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ పరీక్షలో 100 మంది విద్యార్థులు పాల్గొనగా 19 మంది విద్యార్థులు బ్రౌన్ బెల్ట్స్ లక్షిత, లోకేష్, గ్రీన్ బెల్ట్స్ హర్ష వర్ధన్, నిషాల్, ఆరెంజ్ బెల్ట్స్ భవ్య శ్రీ, అక్షయ, అక్షిత, అర్చన, చరణ్, విహాన్, ఎల్లో బెల్ట్స్ పల్లవి, అక్షయ, అక్షర, సాత్విక్, ఆరోవ్, క్రిష్, చైతన్య విజేతలుగా గెలిచి సర్టిఫికేట్లతో పాటు బెల్ట్స్ అందుకున్నారని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు.

## నేడు కుకునూరుపల్లి మండలానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి రాక

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి**

కుకునూరుపల్లి, మార్చి10,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల పరిధిలోని కుకునూరుపల్లి, రామునిపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల శంకుస్థాపనలు చేయడానికి మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి రానున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజవంతం చేయాల్సిందిగా ఆయన తెలిపారు.

## ప్రజలు తమ సమస్యలను

# చట్టప్రకారం పరిష్కరించుకోవాలి

**- పైరవి కారుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలి -ప్రజావాణిలో పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పి మహేందర్**

వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 10 తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా



జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసిల సమస్యల అమలు కొరకు ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ సతీష్

నూగురు వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 10 ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా కలెక్టర్ కి ఏజెన్సీ ప్రాంతానికి 1970 సంవత్సరం తర్వాత వలస వచ్చిన గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు నిలుపుదల చేయాలి గూర్చి!వెంకటాపురంసర్వేనెం.4/1,4/2, ప్రభుత్వ భూములను ఆక్రమించిన గిరిజనేతరులపై చర్యల గురించి! వెంకటాపురం మండలంలో ముత్తారం, శాంతినగర్ గ్రామాలలో కల్వార్టు,ఇంటర్నల్ సిమెంట్ రోడ్డు మంజూరు గురించి! జి . ఓ ఎం ఎస్ . ఎన్ ఓ .3 ను చట్టం చేయాలనీ కలెక్టర్ గారికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5వ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీల రక్షణకై ,ఆదివాసిల భూముల



రక్షణకై ఏర్పాటు చేశారాని అన్నారు. 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలోనికి 1970 సంవత్సరం తర్వాత మైదాన ప్రాంతంలో నుండి ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరుల ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు కుర్సం శివ శంకర్, సున్నం నరసింహ రావు, వాసం కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు. ప్రముఖ సంఘ సంస్కర్త స్త్రీ సాధికారత కోసం విశేషంగా కృషిచేసిన సావిత్రిబాయి పూలే వర్ధంతిసందర్భంగా ఆ మహనీయురాలికి ఘన నివాళి**



నూగుర్ వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 10 : ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని దళిత ఉద్యమకారుల సమక్షంలో జరిగినటువంటి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం.యాసం రమేష్ మాట్లాడుతూ ( 1831 – జనవరి 3– 1897 మార్చి 10) భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయుని రచయత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలిక పాఠశాలను ప్రారంభించి. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల సైతం పణంగా పెట్టి సమిష్టంగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం పురుషాదిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ.ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిని.అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యాసం మహేష్ కోకిల ఆనంద్ వాసం పెల్లి సత్యం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మాత సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో మాతా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని, సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నాంది రామయ్య హాజరై, పూలమాలతో అలంకరించిన అనంతరం మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త , ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్మజాతి వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వీరవనిత, భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు, మొట్ట మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన ధీరశాలి సావిత్రి బాయి పూలే అన్నారు. మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం, తన సామాజిక బాధ్యతగా సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలే దంపతులు పోరాటం చేశారన్నారు. అనంతరం కత్తి స్వామి మాట్లాడుతూ.. నేటి యువత సావిత్రిబాయి పూలే మార్గంలో పయనించి ఉన్నత విద్యను అభ్యసించాలని, ప్రజాసేవ సామాజిక కార్యక్రమాలలో బాధ్యత గా భావించి, ప్రజాభివృద్ధికి దోహద



పడాలన్నారు. సమాజంలో జరుగుతున్న చెడు మార్గం నుండి మంచి మార్గానికి బాటలు వేయడానికి, నేటితరం యువత ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాల వెంకన్న, మండల అధ్యక్షుడు చుంచా బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతంపై అవగాహన

**ఏఎస్ రావునగర్,** రాధిక చౌరస్తాలోని ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ డిపార్ట్ మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. భూమి మీద జీవం పుట్టుక జీవులలో పరిణామ దశలను వివరించారు. జాతులు అంతరించిపోవడానికి గల కారణాలు, శాస్త్ర సిద్ధాంతాలకు ఉన్న పరిమితులను వివరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా విద్యార్థులకు వైజ్ఞానిక వైఖరులను పెంపొందించుటకు చేస్తున్న కృషిని, చెకుముకి మాసపత్రిక ద్వారా విద్యార్థులకు విజ్ఞానాన్ని ప్రతినెల అందిస్తున్న విధానాన్ని వివరించారు. విద్యార్థులు కూడా సైన్సులో తమ రచనలను ప్రశ్నలను శాస్త్రీయ పరిశోధనలను చెకుముకి మాసపత్రికకు పంపవచ్చున్నారు. విద్యార్థులు నిరంతరం సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ శివ భవాని మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞాన వైఖరులను పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక వారు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, విద్యార్థులలో సైన్సు పై పరిశోధన చేయడానికి ఎంతో ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి జెన్నీ, కాప్రా మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సీనియర్ నాయకులు దుర్గాచారి, డిగ్రీ కళాశాల లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ప్రసన్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు



దుబ్బాక ప్రతినిధి, మార్చి10(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ప్రసన్న వీరభద్రస్వామి బ్రహ్మోత్స వాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. రెండో రోజు సోమవారం రోజున ఉదయం అగ్ని గుండం, స్వామివారి రథోత్సవం గెలుపు, రుత్విక్ సన్మానం, అన్నదానం, సాయంత్రము దోపుసేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో, డప్పు చప్పుళ్ళ తో స్వామిని ఊరేగించారు. వడ్డేపల్లిలో రెండు రోజులుగా జరుగుతున్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన నిప్పాల్లా కళాకారుల బృందం నిర్వహించిన సాంస్కృతిక కళ ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈబ్రహ్మోత్సవాలలోహావడ్డేపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. హావడ్డేపల్లి, దొడ్లపల్లి, వీరారెడ్డి పల్లి, అప్పాయిపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీరు, చలువ పందిరి అన్నిరకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వడ్డేపల్లి గ్రామ ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు తెలిపారు.

## బీరప్ప జాతరకు హాజరై మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



మెదక్ జిల్లామార్చ్ 10 తెలంగాణ పత్రికచిన్న శంకరంపేట్ మండల్ బాగిర్తి పల్లి గ్రామంలో బీరప్ప జాతరకు హాజరై మొక్కులు తీర్చుకున్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ బాగిర్తి పల్లి ప్రజలు శంకరంపేట్ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు ఎమ్మెల్యే వెంబడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్ రెడ్డి పార్టీ ప్రెసిడెంట్ సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల సిద్ధిరాములు మండల సెక్రెటరీ మనోజ్ తాజా మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు అరుణ ప్రభాకర్ యువ నాయకుడు రాజు పవన్ గౌడ్ ఇతరులు పాల్గొనడం జరిగింది

## పేదలకు విద్యనందించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే

**డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



గజ్వేల్ రూరల్, మార్చి 10,(తెలంగాణ పత్రిక):మహిళలు చదువు ద్వారానే అభివృద్ధి సాధిస్తారని నిరూపించిన మహత్మ సావిత్రిబాయి పూలే అని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి అన్నారు. సావిత్రి బాయి పూలె 128 వ వర్ధంతిని సొమవారం గజ్వేల్ మండలం కొల్గూర్ లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆమె భర్త జ్యోరావు పూలే సహకారంతో ఎన్నో పాఠశాలలు నెలకొల్పి మహిళల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఆటంకాలు, ఎన్నో విమర్శలను తట్టుకొని నిలబడిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉషగారి చంద్రం,బాలేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముని చొరవ..అన్నయ్య వితరణ

చిన్న ముప్పారం హై స్కూల్ కు10 బెంచెస్.(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 10: పుట్టిన గ్రామానికి ఏదైనా చేయాలని అన్నయ్య శ్రీకాంత్. పాఠశాలకు బెంచీలు వితరణ చేయమని తమ్ముడు హరికృష్ణ చొరవ. ఇంకేం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం హైస్కూల్ కు ఐరన్ బెంచీలు రానే వచ్చాయి.గ్రామానికి చెందిన కామినేని శ్రీకాంత్ హనుమకొండలోని గ్రీన్వుడ్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా కొనసాగుతున్నారు. జన్మనిచ్చిన గ్రామం పై మమకారంతో గ్రామానికి హెల్ప్ చేయాలనుకున్న తరుణంలో తమ్ముడు కామినేని హరికృష్ణ సూచన మేరకు శ్రీకాంత్ మమత దంపతులు రూ.50 వేల విలువగల 10ఐరన్ బెంచ్ ల ఫర్నిచర్ సోమవారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అన్నయ్య శ్రీకాంత్ సహకారం ఉంటుందన్నారు. హెచ్ఎం బయ్య రవీందర్ మాట్లాడుతూ..విద్యార్థుల కోసంఫర్నిచర్ బహుకరించిన శ్రీకాంత్ దంపతులతో పాటు హరికృష్ణను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్ ఉపాధ్యాయులు ఆడెపు రమేష్, నాగరాజు ఈ శ్రీనివాస్ ఎస్ శ్రీనివాస్,ప్రమోద్,డి నగేష్,ఎండి తారిక్ ఖాన్ గ్రామస్తులు బాలకృష్ణ పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి..



వర్ధన్నపేట, మార్చి 10 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దుగ్యాల వసంతరావు ప్రమాదవశాత్తు పోలుకమ్మ చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకొని వెంటనే వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పరామర్శించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బాధిత కుటుంబానికి పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్



వర్ధన్నపేట, మార్చి 10 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి మండలంలోని గోరు గుట్ట తండా గ్రామంలో అనారోగ్యంతో మరణించిన యువకుడి కుటుంబానికి ఓదార్చి వారి కుటుంబానికి అండగా ఉంటామని శ్రీనివాస్ నాయక్ అన్నారు గోరు గుట్ట తండా గ్రామని చెందిన బానోతు నవీన్ అకాల మరణం చిన్నగా విషయం తెలుసుకున్న వెంటనే గ్రామానికి చేరుకుని కుటుంబాన్నిదార్చిన శ్రీనివాస్ నాయక్ వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాగ్య నాయక్ ఎస్టీషాల అధ్యక్షులు భాస్కర్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రవికుమార్, నెహ్రూ, సంతోష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సుమన్, మోహన్ నాయక్, గోరు గుట్ట తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మంగపేట,మార్చి,10 (తెలంగాణ పత్రిక) మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గ్రామ యువత బుచ్చంపేట గ్రామ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయగా వెంటనే స్పందించి దాతల ద్వారా వచ్చిన నగదు 22,000/– రూపాయలను సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన కూతురు అవని పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, మండల రమేష్, పిట్టల బాలక్రిష్ణ, ఈసంపెల్లి సురేందర్ బూర్గుల శంకర్, నక్క యాకయ్య, నాగుల సతీష్, పిట్టల సతీష్, బొడ్డు వీరన్న, పన్నాల నాగరాజు, నాగెల్లి పరశురామ్, పల్లె విక్రమ్ పొన్నెబోయిన నగేష్, ఈసంపెల్లి సురేందర్ గ్రామ పెద్దలు తదితరులు పాలోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం

మంగపేట,మార్చి,10 (తెలంగాణ పత్రిక)మండలంలో బుచ్చంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడ్డం సంతోష్ గత వారం క్రిందట అనారోగ్యంతో ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాగా సోమవారం దశదిన కర్మలకు రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన ప్రకారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి 5000 (ఐదు) వేలు రూపాయలను ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేసి కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చి ఓదార్చడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి మాజీ సర్పంచ్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్య కార్యదర్శి రాచకొండ సోమయ్య గడ్డం శ్రీహరి పల్లె శోభన్ గడ్డం పరమేష్ మండల కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్ ఎడ్ల నరేష్ పన్నాల కొండల్ రెడ్డి నక్క శ్రీనివాస్ దార ధర్మయ్య పగిడిపల్లి రవి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెంకటాపురం మండలంని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత:

### - తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని- మండల కేంద్రం లో సెంటర్ లైట్ రోడ్ ఏర్పాటు చేయాలి- వెంకటాపురం మండలం లో నడిచే ఇసుక క్వారీల ఆదాయం లో 80 శాతం నిధులు మండల అభివృద్ధికి వినియోగించాలి- మండల కేంద్రంలో అంబేద్కర్, కొమరం భీమ్ కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలి

నూగూరు వెంకటాపురం, మార్చి 10, (తెలంగాణ పత్రిక) ములుగు జిల్లా లో వెంకటాపురం మండలంను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరుతూ మండల అభివృద్ధికి కావాల్సిన పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ములుగు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపురం మండలం అన్ని రంగాలలో అభివృద్ధికి చాలా వెనకబడి ఉందని, కాలం మారుతున్న, జనాభా పెరుగుతున్న, మండల కేంద్రంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నా గానీ మండల కేంద్రం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇకనైనా మండల అభివృద్ధి కొరకు పునరాలోచించాలని కోరారు. వెంకటాపురం మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ నుండి ఉమారామలింగేశ్వర గుడి వరకు రోడ్డు విస్తరణ చేసి, సెంట్రల్ లైట్ రోడ్ ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండల యువత ఉపాధి కొరకు రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండలం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో అంబేద్కర్, కొమరం భీమ్ కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండలంలో నడిచే ఇసుక క్వారీల ఆదాయం నుండి 80శాతం నిధులు మండల అభివృద్ధికి వినియోగించాలని, మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, చిన్న తరహా వ్యాపారస్తులకు మరియు కూరగాయల వ్యాపారస్తులకు శాశ్వత



కూరగాయల మరియు జనరల్ మార్కెట్ నీ ఏర్పాటు చేయాలని, మండలంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ఇల్లు లేని వాళ్లకు, గుడిసెలు, రేకుల ఇంటిలో ఉండే పేద వాళ్ళ అందరికీ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన అన్ని రోడ్లు పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో మంచి నీటి కొరత లేకుండా చూడాలని, వరంగల్ నుండి మేడారం మరియు ఏటురునాగారం మీదుగా వెంకటాపురం వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ, ఇంకా మొదలైన మండల అభివృద్ధి డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని కలెక్టర్ గారికి అందజేసినట్లు తెలిపారు. అలాగే వెంకటాపురం మండల అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రులను త్వరలో కలుస్తానని, వరంగల్ నుండి మేడారం మరియు ఏటూరునాగారం మీదుగా వెంకటాపురం వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర మంత్రులను కలుస్తానని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మార్చి 10 (తెలంగాణ పత్రిక) పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం నాలుగు దపాలుగా అందజేస్తున్నట్లు తెలిపారు నర్సంపేట నియోజకవర్గంలో పైలెట్ గ్రామాలుగా దుగ్గొండి మండలంలో రేకంపల్లి గ్రామం 68, నల్లబెల్లి లో రామతీర్థం33 , ఖానాపురం మండలంలో రాగంపేట64, చెన్నారావుపేట మండలంలో అమినబాద్ 100, నెక్కొండ మండలంలో, బొల్లికొండ 121, నర్సంపేట మండలంలో లో పర్శనయక్ తండా 28, చొప్పున మంజూరు అయినాయని ఇల్లు లేకుండా ఉండి కట్టుకోవాలనుకున్నవారు అప్లికేషన్ పెట్టుకోవచ్చని చెప్పారు అలాగే పైలట్ గ్రామాలలో గడ్డి గుడిసెలు గుణకప్పులు కనబడవద్దని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి కల నెరవేరుస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఉమారాణి, తాహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, హౌసింగ్ నర్సంపేట నియోజకవర్గ డి విష్ణువర్ధన్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పెండెం రామనంద్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎర్రల్ల బాబు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వొలిగే నర్సింగరావు, చెన్నూరి కిరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం జనార్ధన్, కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కానుగుల కోటి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ పిల్లల్లో చిన్ననాటి నుండే బయాన్ని పోగొట్టాలి

ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్: పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, సీతానగరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులుగా వి. అక్షయ, ఉపాధ్యాయులుగా సిహెచ్. నీహారిక, సిహెచ్. తన్సిక, వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎన్. బాలకృష్ణ చక్కగా విధులు నిర్వహించారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్, పిల్లలు స్వయంగా పాఠాలు బోధించడం వలన వారిలో భయం తొలిగి, స్వచ్ఛ పూరితంగా ఉంటారని భవిష్యత్ లో, వాటికి ఒక మధురానుభూతిగా



మిగులుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీలత, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుడికి అరుదైన గౌరవం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సాంస్కృతిక సౌజన్యంతో భారత్ విభూషణ్ అవార్డు 2025 తో సత్కరించింది - తెలంగాణ పత్రికతో ముఖాముఖి బొమ్మెర ముత్యం,ధూమ్ దాం గాన కోకిల



కొత్తగూడెం ఆర్సి మార్చి 10 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి ఖమ్మం జిల్లా. విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా.... అంగరంగ వైభవంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్రభారతిలో పురస్కారం అందుకున్నారు, తెలంగాణ ఉద్యమ ధూమ్ ధామ్ గాన కోకిల అవార్డు మాకెంతో సంతోషం కలిగింది, మారు మూల ప్రాంతంలో పుట్టిన దళిత బిడ్డ ,మామిడి గుండాల పేరు ప్రతిష్టలు రాష్ట్ర రాజధాని లో ప్రస్తావనకు తీసుకుని రాగల ఆయా రంగాల్లో కృషి పట్టుదల తో సాదించగలగటం నిజంగా అదృష్టమే. బొమ్మెర పెద తిరుపతయ్య నర్సమ్మ ల పుత్రరత్నం. మా.... మామిడి గుండాల ఆణిముత్యం.. సార్థక నామధేయం మా... మట్టిలో మాణిక్యం. మా,చినముత్యం,మా.... గ్రామస్తులందరి ఆశీర్వాదాలు తో ముందు, ముందు మరెన్నో అవార్డులు, రివార్డులు, సత్కారాలు సాధించి అభివృద్ధి పథం లో సాగాలని కోరుకుంటూ.. ఆత్మీయ హార్దిక శుభాకాంక్షలు..



# హోంగార్డుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 15 వేల ఆర్థిక సహాయం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా హోంగార్డుల అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో, హోంగార్డుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 15వేల రూపాయలు అందజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితో పాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మహబూబాబాద్ జిల్లా హోంగార్డుల అసోసియేషన్ అధ్యక్షుడు జన్ను జంపయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి. రసూల్, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, హోంగార్డ్స్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– జిల్లా ఉపాధి కార్యాలయ%శీ%, మహబూబాబాద్ ఆధ్వర్యంలో వై.యస్.కే.ఇన్ఫో టెక్ ప్రైవేట్ లిమిటెడ్, రంగారెడ్డి, హైదరాబాద్ నందు గల ఖాళీలను నింపుటకు, అర్హత కల్గిన నిరుద్యోగ స్త్రీలకు మాత్రమే ఇంటర్వ్యూలు నిర్వహించుటకై తేది:12.03.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు, జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. 18–28 సంవత్సరాల మధ్య వయసు కలిగి యుండి 10 , ఇంటర్, డిగ్రీ(పాస్/ఫెయిల్) విద్యార్హతతో, ఆసక్తి గల స్త్రీలు దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అర్హత ఆసక్తి కల్గిన స్త్రీలు తేది: 12.03.2025 న, జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం.25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, కురవి రోడ్, మహబూబాబాద్. అడ్రస్ నందు ఉదయం 10.30 గం.ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు జరుగు, జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్లు / రెజ్యూం తో హాజరై, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 7093514418 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చు.

# ప్రజా పాలనలో ఇండ్ల కళ సహకారం

## ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి మార్చి 10 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెల్లకూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి మార్చి 10 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం బోలోని పల్లె గ్రామానికి చెందిన బోళ్ల సర్వేశం కుమారుడు కీ,,శే,, బోళ్ల అభిరామ్ ఇటీవల మరణించగా వారి వారి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 10మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన విద్యార్థుల కు వరంగా మారనున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ.. అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహవే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు. కనుక పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజారా, బూర్గంపాడు 2, నాగినేని ప్రోలు మరియు సారపాక లోని గాంధీనగర్ పాఠశా లలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని హైదరాబాదుకు ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్ పాఠశాల ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా తరగతులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల కు పుస్తక పఠనంలో ఉన్న నైపుణ్యాన్ని హిందీ పాఠ్యపుస్తకాన్ని చదివించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూవారికి గల ఆసక్తి పాఠ శాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూపై ఆరా తీశారు. విద్యార్థుల సం ఖ్య, పాఠశాలలో రోజు వారి అమలు చేస్తున్న మె నూ ప్రకారం, లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వ హణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదవటానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. మొరంపల్లి బంజర్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు.లి ఈ సందర్భంగా కలెక్టర్ మొరంపల్లి బంజరు లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాపనకు వేపల గడ్డ బస్టాండ్ సమీపంలో సూచించిన నాలుగు ఎకరాల భూమిని పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట బూర్గంపాడు డిప్యూటీ తాసిల్దార్ నరేష్, బూర్గంపాడు ఎంఈఓ, పాఠశాలల సిబ్బంది మరియు విద్యార్థులు, మందిత అధికారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భీమారం మార్చి10 (తెలంగాణ పత్రిక ):భీమారం: మండల కేంద్రంలోని బీసి కాలనీలో యాదవుల ఆరాధ్య దైవమైన మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం యాదవ సంఘం అధ్యక్షుడు "కొల కిష్టయ్య" ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘం నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## మద్దెల శివకుమార్ సతీమణి ఎస్తేరు రాణిలికి నివాళు లర్పించినలింగాల రవికుమార్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 10): ఆచార్య మద్దెల శివకుమార్ సతీమణి ఎస్తేరు రాణి అకాల మరణానికి చింతిస్తూ కొత్తగూడెంలో జరిగిన వారి సంతాప సభకు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## బత్తుల.అన్నపూర్ణ ను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 10): సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన బత్తుల.అన్నపూర్ణ ఇటీవల పరాలసిస్ కి గురై,ఖమ్మం లోని ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొంది,వరంగల్ క్రాస్ రోడ్ లోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,శేఖర్,అంబేత్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## కాలిపోయిన మిర్చీ పంటను పరిశీలిస్తున్న సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి



పినపాక,, మార్చి 10(తెలంగాణ పత్రిక)పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోనగంటి పురుషోత్తం పొలంలో ఉన్నటువంటి 70 క్వింటల మిర్చి కి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పంట పూర్తిగా కాలిపోవడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన విషయాన్ని తెలుసుకొని సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి హుటాహుటిన వెంకట్రావుపేటకు చేరుకొని రైతును కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కర్నే రవి మాట్లాడుతూ లక్షల రూపాయల పంట నష్టం వాటిల్లడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొన్నగంటి పురుషోత్తం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని 15 లక్షల ఆస్తి నష్ట ఉండొచ్చని భావిస్తున్నారు. మీరు అధైర్య పడొద్దు అని రైతు కుటుంబానికి ధైర్యం చెప్పారు. రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా సిపిఐ బలపరిచిన అభ్యర్థి. నెల్లికంటి సత్యం

## పేరు ప్రకటించిన. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోనంనేని సాంబశివరావు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 10 (తెలంగాణ పత్రిక ) ఈమేరకు హైదరాబాద్ మఖ్దూంభవన్‌లో ఆదివారం జరిగిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. నెల్లికంటి సత్యం సోమవారం ఉదయం 10.00 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నెల్లికంటి సత్యం నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వున్నారు. కాంగ్రెస్ కు ధన్యవాదాలు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఎం.ఎల్.ఎ. కోటాలో శాసనమండలికి జరుగుతున్న ఎన్నికలలో ఒక స్థానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి కేటాయించిన కాంగ్రెస్ పార్టీకి సిపిఐ రాష్ట్ర సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

గత శాసనసభ ఎన్నికల సమయంలో చేసుకున్న అవగాహన మేరకు తమకు స్థానాన్ని ఇచ్చినందుకు ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నాటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బి. మహేశ్‌కుమార్ గౌడ్. అభినందనలు తెలిపినారు.

## ఆచార్య మద్దెల శివకుమార్ సతీమణి ఎస్తేరు రాణి కర్మలలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం



10మార్చ్ భద్రాద్రికొత్తగూడెం క్రైమ్ ( తెలంగాణ పత్రిక)కళాకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల శివకుమార్ గారి శ్రీమతి ఎస్తేరు రాణి ఇష్ట బంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమిళ్ళ శంకర్ ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు బహుజన కళాకారుడు వెంకట ముత్యం తదితరులు పాల్గొన్నారు

## అడవి పంది దాడిలో గాయపడిన గిరిజన యువకుడికి మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలి

### ఐటిడిఏ పిఓ రాహుల్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి



పినపాక,, మార్చి 10(తెలంగాణ పత్రిక) అడవిలో తునికి పండ్ల సేకరణకు వెళ్లి అడవి పంది దాడిలో తీవ్రంగా గాయపడిన మణుగూరు మండలం బుగ్గ గ్రామస్తుడు గిరిజన యువకుడు కొమరం సూరిబాబుకు ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని తన ప్రాణాలను కాపాడాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ (ఐఏఎస్)కి వినతి పత్రం అందజేసినట్లు నాగుల జ్యోతి విలేకరులకు తెలిపారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే పిఓ ని కలిసి సమస్యను వివరించారని వారు కూడా సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతున్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తూనే సూరిబాబుకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారని ఆమె తెలిపారు.



# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం

## - రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లులు నిర్మిస్తాం- ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్టే- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు





పినపాక,, మార్చి 10(తెలంగాణ పత్రిక)పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని,రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో సోమవారం ఆయన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి దశలవారీగా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. మొదటి దశలో పునాదులు తీసి బేస్ మెంట్ నిర్మిస్తే లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందజేస్తుందని, బేస్ మెంట్ దశలో రూ. లక్ష, గోడలు కట్టిన తరువాత రూ.1. 25 లక్షలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.1.75 లక్షలు, ఇల్లు పూర్తయిన తరువాత రూ.లక్షను ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు.రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ డబుల్ బెడ్‌రూం ఇళ్లంటూ తొమ్మిదిన్నరేళ్లలో ఈ ప్రాంతంతో ఏ ఒక్కరికీ ఇళ్లు కేటాయించకుండా మోసం చేసిందని, ప్రజాపాలనలో పేదలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందిరమ్మ కమిటీలు, అధికారులు సమన్వయంతో పథకాన్ని ముందుకు తీసుకుపోతామన్నారు. ఇంటి ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్టేనని, అందుకే ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిటే ఇస్తామన్నారు. ఇప్పటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం మహిళల పేరిట కల్పించామన్నారు. కుల గణన విజయవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్, సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్, ఏపీవో వీరభద్ర స్వామి, విద్యుత్ శాఖ ఏఈ వేణు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు కొర్స బాలకృష్ణ, ఆనంద్, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి శిక్షణ తరగతుల ప్రారంభం.

## శిక్షణ తరగతులు ప్రారంభించిన. మహిళా సమ్మెకు అధ్యక్షురాలు, కలిసే రత్నకుమారి

కొత్తగూడెం ఆర్ సి మార్చి 10 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లో సావిత్రి బాయి పూలె వర్ధంతి సందర్భంగా సావిత్రి బాయి పూలె గారికి జోహార్లర్పిస్తూ అలాగే ఐదు సంవత్సరాల క్రిందట యస్సి కులస్తుడయిన ప్రణయ్ ఓసి కులస్థురాలేన అమృత, వీరిరువూరు ప్రేమ వివాహం చేసుకున్నారనే నెపం తో 2020 లో ప్రణయ్ ని అమృత తండ్రి సపారి గుండాల కి డబ్బులు ఇచ్చి వారి చేత చంపించడం జరిగినది, ఇట్టి విషయం కోర్ట్ లో నేరస్థులను గుర్తించి 1 అమృత తండ్రి ఆత్మ హత్య చేసుకోవడం జరిగినది, 2 ఉరి శిక్ష విధించడం, మిగతా 15 మందికి జీవిత ఖైదీ విధించడం డీ,హెచ్, పీ,స్ నుండి హర్షం వ్యక్తం చేస్తున్నాము,మున్ముందు



ఇలాంటి నేరాలు జరుగకుండా అసలైన నేరస్థులను గుర్తించి కఠినమైనా శిక్షలు విధించాలని డిహెచ్పిఎస్ నుండి కోరుకుంటున్నాము కరిష రత్న కుమారి, మామిడాల ధనలక్ష్మి, మీదిని లక్ష్మి, నిర్మల దార్ల లక్ష్మి, భాగ్యలక్ష్మి, విజయ లక్ష్మి, ధన లక్ష్మి, సునీత, బుజ్జమ్మ పాల్గున్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 10 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు... లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన వనపర్తి వీరభద్రం తండ్రి గోపయ్య వ్యవసాయం సరిగా కలిసి రావట్లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని నాకు 68 సంవత్సరాలు వచ్చాయని వృద్ధాప్య పెన్షన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు. పాల్వంచ శ్రీనగర్ కాలనీ ఐదో వార్డుకు చెందిన ప్రజలు శ్రీనగర్ కాలనీలో ఇంతకుముందు రెండువైపులా సిమెంట్ రోడ్డు వేశారని ఈ రోడ్డుల మధ్య కలవర్టర్ నిర్మించలేదని దీనివలన శ్రీనగర్ కాలనీ విద్యార్థులు స్కూలుకు మరియు కొత్తగూడెం వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ఏఈ గారు వచ్చి కొలతలు వేసుకొని వెళ్లినారని ఇంతవరకు పని మొదలు పెట్టలేదని రెండు సిమెంట్ రోడ్ల మధ్య కల్వర్టరు నిర్మించాల్సిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో నివాసము ఉంటున్న రైతులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు పైన తమకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఇచ్చినటువంటి సొమ్మును గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరియు బ్యాంక్ సిబ్బంది కలిసి నిరాక్షరసులైన తమను మాయమాటలు చెప్పి పోడు భూములకు పట్టాలిపిస్తాం, పోడు భూముల్లో బోరు వేయిస్తాం వాటికోసం మీరు బ్యాంకుల్లో సంతకాలు చేయాలని నమ్మబలికి, బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి, తమకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బును వారి యొక్క వ్యక్తిగత ఖాతాలకు పదలాయింపు చేసుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ సొమ్మును తమకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి ఎండార్స్ చేయడం జరిగింది. బూర్గంపాడు మండలం దుర్గంపాడులో నివాసం ఉంటున్న తోకల నాగులు త%శీ%ద్రి తోకల పిచ్చయ్య (లేటు) బూర్గంపాడు గ్రామంలో సర్వేనెంబర్ 14/1 మూడు ఎకరాల 22 కుంటలు రేగడిగిన ఇనం పట్టా భూమి తన తండ్రి గారైన తోకల పిచ్చయ్య వారి పేరు మీద ఉన్నదని, మా తండ్రిగారు చనిపోయారని, కావున భూమి యొక్క కుల పత్రమును తన పేరు మీదకు మార్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు ఈ సెక్షన్ సూపరెంట్ కు ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న దేగల తిరుపతి త%శీ%ద్రి మల్లయ్య 20 సంవత్సరాల క్రితం మణుగూరు సమితి సింగారం గ్రామంలో మూడు సెంట్ల స్థలంలో రేకుల కప్పు తోటి ఉన్న ఇంటిని కొనుగోలు చేశానని, ఇప్పుడు ఆ ఇంటి పక్కన ఉంటున్న కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు, స్థలంలో ఉన్నటువంటి రేకుల ఇంటిని కూల్చి నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, ఎందుకు అని ప్రశ్నించగా భయభ్రాంతులకు చేస్తున్నారని దయచేసి యొక్క ఆస్తిని నాకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి, తగు చర్యలు అయితే తీసుకోవాలని అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కప్పిపుచ్చుకునేందుకు ఏపిఎం

## మాపై అవినీతి ఆరోపణ చేస్తున్నారు...

### కల్లూరు మండల గ్రామ దీపికల సంఘం..



కల్లూరు మార్చి 10(తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం ఏపీఎం మహిళా వివోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని కల్లూరు ఆర్డీవోకి ఫిర్యాదు చేసిన తర్వాత మాకు సంబంధం లేని అంశాలను గత ఐదు సంవత్సరాలు క్రితం సీసీల సమక్షంలో జరిగిన బ్యాంకు లావాదేవీల మరియు సభ్యులు కట్టకుండా ఆపిన రుణాలను అవినీతి కింద చూపి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అని కల్లూరు మండలం వివో ఏలు విమర్శించారు. మా పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ మా బట్టలను వక్రీకరిస్తూ మా పర్సనల్ విషయాల్లో జోక్యం చేసుకుంటూ అవమానకరంగా మాట్లాడుతున్న ఏపీఎంపై మేము కల్లూరు ఆర్డీవో కి గత వారం రోజుల క్రితమే ఫిర్యాదు చేశామని ఆ ఫిర్యాదు చేసిన మీదట అతని మీదట ఇబ్బంది జరుగుతుందని గ్రహించి మా మీద లేనిపోని ఆరోపణలు చేసి మమ్మల్ని దొంగలుగా చిత్రీకరించి మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్న ఏపీఎంను వెంటనే సస్పెండ్ చేయాలని వివో ఎల్ సంఘం మండల అధ్యక్షులు జొన్నలగడ్డ కుమారి, జిల్లా కన్వీనర్ వేము నాగమణి డిమాండ్ చేశారు మహిళల అంటే చులకన భావంతో మహిళల పట్ల అహంభావంతో తను ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనే ఉద్దేశంతో ఏపీఎం బీరవెల్లి రాంబాబు తన ఇష్టం వచ్చిన పద్ధతుల్లో ప్రవర్తిస్తున్నాడని దీనిపై మేము స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టరాగమయి దయానంద్ దృష్టికి తీసుకువెళ్లామని వారు కూడా పిలిచి నీ పద్ధతి మార్చుకొని మహిళల పట్ల గౌరవంతో ఉండాలని ఆగ్రహం వెలిబుచ్చినా కల్లూరు నుండి డిప్యూటేషన్ మీద తల్లాడ వెళ్లాలని సూచించిన అందుకు ఎమ్మెల్యే దగ్గర ఒప్పుకొని మరలా వచ్చి విలేకరుల సమావేశం పెట్టి మేము లక్షల రూపాయలు ప్లాట్ చేసినట్టు సొమ్ముని తినేసినట్టు పత్రిక ముఖంగా సోషల్ మీడియాలో చెప్పటం వల్ల గ్రామస్థాయిలోకి వెళ్లిపోయి ఈరోజు రుణాలు ఎవరు కట్టే పరిస్థితి లేకుండా పోయిందని, ఇట్టి పరిస్థితి కారణమైన మమ్మల్ని అసభ్యంగా మాట్లాడి అవమానపరిచిన ఏపీఎం వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ ల జిల్లా కన్వీనర్ వేము నాగమణి, మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, నాయకులు జొన్నలగడ్డ కుమారి, ఉబ్బన రమాదేవి, కృష్ణవేణి, వెంకట రావమ్మ, అనూష, సునీత, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పూర్ణిమ ఫర్టిలైజర్



పినపాక,, మార్చి 10(తెలంగాణ పత్రిక)మణుగూరు మండలానికి చెందిన పూర్ణిమ ఫర్టిలైజర్ షాప్ వారు ధాత్రుత్వం చాటారు. పినపాక మండలం ఉప్పాక పంచాయతీ రావిశెట్టిగుడెం గ్రామానికి చెందిన కుంజా పుల్లయ్య మరణించిన విషయం తెలుసుకున్న పూర్ణిమ ఫర్టిలైజర్ షాప్, రాము అక్కడే ముఠా పని చేస్తున్న కొండేరు వెంకటనారాయణ, కి 2000 రూపాయలు నగదు ఇచ్చి, మృతుని కుటుంబానికి అందజేయమని, ఆ కుటుంబనికి అండగా ఉంటామని తెలియజేశారు,. ముఠా లో పని చేస్తున్న గోనె నాగేంద్రబాబు, కొండేరు సాంబ, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నని, మానవత్వం చాటుకున్నారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అధికారికి ధరకాస్తు

## మమ్మల్ని ఆదుకోండి మహాప్రభో

### అనారోగ్యంతో మంచానికే పరిమితమైన చంటి అమ్మాయి





దుమ్ముగూడెం మార్చి 10(తెలంగాణ పత్రిక)చంటి అమ్మాయి తన భర్త (హనుమంతరావు లేటు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో నివశిస్తుంది. ఇమె అనారోగ్యం కారణంగా మంచాని పరిమితమై, ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవటంతో అధికారులకు తమగోడు వినిపించుకే పరిస్తితి నెలకొన్నది. అందుకే పత్రికా ప్రకటన సాధ్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అధికారి మమ్మల్ని ఆదుకోండి అంటూ తమ గోడును తెలుపుతుంది. ఆమెకు జానంపేటలో సర్వే నెంబర్ 124 గల భూమి రెవిన్యూ రికార్డులో తమ పేరు ఎక్కించి పట్టా ఇప్పించని కలెక్టర్ ని కోరుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట రెవెన్యూ లో ఆమెకు చెందవలసిన భూమి ఆమె మామ పేరిట పట్టా ఉందని,అతనికి ఇద్దరు కుమారులు ఉండగా చిన్న కుమారుడికి వారసత్వ భూమి ఇచ్చి, పెద్ద కుమారుడైన చంటి అమ్మాయి తన భర్త హనుమంతరావు(లేటు) మరణిండంతో పేదరికంలో ఉండటంవల్ల పట్టా చేయించలేదని, ఆమె అత్తకి పట్టా భూమి రెండు ఎకరాలు ఉన్నదని, కావున నా భర్త హనుమంతరావుకు చెందవలసిన భూమిని భార్య అయిన చంటి అమ్మాయి అనబడే నాకు లేదా నా కూతురికి పట్టా ఇప్పించగలరని జిల్లా అధికారిని కోరుతున్నట్లు తెలిపింది.

## బొగ్గు ఉనికిని కనుగొన్న సింగరేణి

## అన్వేషణ విభాగనికి ఎసరు

సింగరేణి సంస్థకు గుండెకాయగా చెప్పుకునే అన్వేషణ విభాగానికి బీటలు వారుతున్నాయి. డిపార్ట్మెంట్ కు ఎసరు పెడుతున్నారు. డిపార్ట్మెంట్ యొక్క మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఈ డిపార్ట్మెంట్లో పని చేసే కార్మికులు పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. కాంట్రాక్టు కార్మికులు ప్రైవేటు, సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేటు డ్రైవర్స్ జీవితాలు రోడ్డున పడే అవకాశం కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది. గతంలో బెల్లంపల్లి ఏరియాలో ఇవే పరిస్థితిలతో అన్వేషణ విభాగాన్ని మూసివేశారు. దీంతో పర్మనెంట్ కార్మికులను ఇతర విభాగాలకు సర్దుబాటు చేయగా మిగిలిన కొందరు కార్మికులను రామగుండం ఏరియాలోని అన్వేషణ విభాగంలో విధులు కల్పించారు. ఫలితంగా ఇక్కడ డ్రిల్స్ కు సరిపడా కార్మికులు ఉండగా బెల్లంపల్లి నుంచి వచ్చిన కార్మికులు అదనంగా ఉండిపోయారు. దాని పర్యావసానంగా కార్మికులకు రావాల్సిన పదోన్నతులు రద్దు చేయబడ్డాయి. కానీ బెల్లంపల్లిలో పనిచేసిన అధికారులను నైనీ బ్లాకు కు, ఆ తర్వాత రామగుండం, కొత్తగూడెంలో సర్దుబాటు చేశారు. కార్మికులకు పదోన్నతులు కల్పించకపోగా అధికారులకు పదోన్నతులు కల్పించడంలో ఎలాంటి మార్పు జరగలేదు. అధికారుల మనుగడ కొరకై వారి ప్రయోజనాల కొరకై జిటి ల్యాబ్ ఎస్ పి టి టెస్ట్ లు ఇంకా మరికొన్ని కొత్త కొత్త పనులను సృష్టించి మేనేజ్మెంట్ వారి దృష్టిలో వాటికి అధిక ప్రాధాన్యత కల్పించింది. ఒక విభాగానికి అధికారుల పదోన్నతులలో ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రతి మూడు సంవత్సరాలకి విభాగంలోని పదోన్నతి లభించే విధంగా అర్హులు లేకున్నా మరో మూడు విభాగాలకి ఎటువంటి ప్రాముఖ్యత ఇవ్వకుండా అధికారం మాత్రం చాలా ఇస్తున్నారు. బెల్లంపల్లిలోని డివిజన్ మూసివేసినప్పుడు కార్మికులకు పదోన్నతులు తగ్గించిన విధంగా అధికారులకు పదోన్నతులు తగ్గించకు లేదు. కార్మికుల ఒక న్యాయం అధికారులకు ఒక న్యాయమా...? అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే ఇందులోని కొంతమంది అధికారులు 15 సంవత్సరాలుగా ఎదురు చుసిన ప్రమోషన్ రాదు. మరి ఇంకొంత మంది కొంతమంది అధికారులకు మట్టుకు మూడు సంవత్సరాల ముందే ప్రమోషన్స్ ఎదురుచూస్తాయి. టైం బాండ్ పద్ధతిలో ఏ అటంకాలు లేకుండా పదోన్నతులు లభిస్తున్నాయి. ఫలితంగా అనతి కాలంలోనే 15 సంవత్సరాల సర్వీసులో డీజీఎం, ఏజీఎం పదోన్నతి పొందిన అధికారులు ఉన్నారు. దీనివలన నిమ్మకు నీరెత్తనట్టుగా పని విధానాన్ని నడుపుతున్నారు. ఇదంతా డిపార్ట్మెంట్లో ఒక భాగం అయితే మరోవైపు కొత్త బ్లాక్ ల కొరత ఇటీవలి కాలంలో తాడిచర్ల బ్లాకుకు డ్రిల్లింగ్ కు కేంద్రం అనుమతులు ఇవ్వగా దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వడు అన్న సందంగా మారింది. కేంద్రం అనుమతులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ అధికారులు నానా షరతులు విధిస్తూ అనుమతులకు ఆటంకం కల్పిస్తూ కాలయాపన చేస్తున్నారు. ఫలితంగా కార్మికులకు విధులు లేక వేతనాలు లేక 40 రోజులుగా ఆర్థికంగా మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ఇంత జరిగినా అన్వేషణ విభాగంలోని జియాలజీ అధికారులు చోద్యం చూస్తున్నారు. సింగరేణిలో కొత్త బ్లాక్ ల కోసం అటవీ శాఖ అనుమతుల కోసం జియాలజీ విభాగం దే ముఖ్యపాత్ర. అనుమతుల కోసం సరైన అవగాహనతో పద్ధతిలో ప్రయత్నాలు చేయకుండా సంస్థ భవిష్యత్తు కోసం పట్టించుకోకుండా తెస్తే వండి వారుస్తా చస్తే ముండమోస్తా అన్న చందంగా ఉంది వీరి ధోరణి. సంస్థ మనుగడ కోసం ఏమాత్రం ఆరాటం లేని అధికారుల మొండివైఖరి విడినాడి అనుమతుల కోసం ( చేస్తూ సంస్థ భవిష్యత్తు కొరకై పాటుపడాలి. ఇక్కడి కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేటు డ్రైవర్స్ కి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఈ సంస్థపై ఆధారపడి జీవిస్తున్న వారికి విధులు కల్పించే విధంగా అధికారులు ముందుకు సాగాలని కార్మికులు కోరుతున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనావుంది.

## మానవత్వం చాటుకుందాం- మంచి ఆలోచన స్వాగతిద్దాం

### మీ వంతు సహాయం అందించండి-తల్లిదండ్రులను తోబుట్టువులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన పాపకి సహాయం అందిద్దాం



పినపాక,, మార్చి 10(తెలంగాణ పత్రిక) పినపాక మండలం. సీతారాంపురం పంచాయితీ బొమ్మరాజు పల్లి గ్రామం లో తండ్రి- కొమరం బాలకృష్ణ తల్లి- కొమరం లలిత అక్క- జోష్ణ శ్రీ కొమరం లాస్య శ్రీ తల్లి కొమరం లలిత అనారోగ్య%శీ% కారణంగా 5 సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది. ఒకటవ సంవత్సరం తరువాత కొమరం జోష్ణ శ్రీ 10వ తరగతి చదువుతుండగా అనారోగ్యం కారణంగా కొమరం జోష్ణ శ్రీ చనిపోవడం జరిగింది. 06-03-2025 గురువారం కొమరం లాస్య శ్రీ తండ్రి న కొమరం బాలకృష్ణ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. తన తండ్రికొమరం బాలకృష్ణ కర్మకాండలు చేయడానికి తన దగ్గర డబ్బులు లేవు. కొమరం లాస్య శ్రీ తాత కొమరం పొట్టయ్య 75 సంవత్సరాలు. అమ్మమ్మ కొమరం ఆదిలక్ష్మి 65 సంవత్సరాలు కొమరం లాస్య శ్రీ తాతయ్య అమ్మమ్మ ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. తన తండ్రి కొమరంబాలకృష్ణ పెద్దకర్మ 17-03-20 25 తేదీన జరపడం జరుగుతుంది. ఎవరైనా దాతలు ఉంటే సహాయం చేయగలరని కోరుకుంటున్నాను. కొమరంశంకర్ ఫోన్ పే 9505294995

## భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగాలా.. వద్దా..

భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగవద్దని కొందరు చెబుతుంటారు. నీళ్లను తాగడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావని, తిన్న ఆహారంసరిగ్గా జీర్ణం కాదని, దీంతో అజీర్తి,గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటుంటారు.

అయితే కొందరు మాత్రం భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని, ఇది ఆహారంతో సరిగ్గా కలుస్తుందని, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేందుకు నీళ్లు ఎంతగానో దోహదపడతాయని అంటుంటారు. అయితే వీటిలో ఏది నిజం, ఎవరు చెబుతున్నది అర్థం చేసుకోవాలి, దేన్ని పాటించాలి.. అని చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. అయితే ఈ విషయంలో డాక్టర్లు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**అర గ్లాసు చాలు..:** భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా పేగుల్లో కదులుతుంది. దీని వల్ల ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్ధకం అన్నది ఉండదు. అయితే భోజనం చేసేటప్పుడు మరీ ఎక్కువ నీటిని తాగకూడదు. అర గ్లాసు నీళ్లను మాత్రమే తాగాలని అంటున్నారు. దీని వల్ల మనం తినే ఆహారం పేగుల్లో సులభంగా కదులుతుంది. అలాగే గొంతు పట్టేయకుండా ఉంటుంది. కాస్త నీటిని తాగితే ఫర్వాలేదు. జీర్ణాశయం అందుకు అనుగుణంగా ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఎక్కువ నీటిని మాత్రం తాగకూడదు. అలా చేస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి.

**30 నిమిషాల ముందు..:** ఇక భోజనం చేయడానికి 30 నిమిషాల ముందు నీళ్లను తాగితే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉండదు. ఈ విధంగా నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. అలాగే

### వైద్య నిపుణులు ఏమంటున్నారు..?

భోజనం చేసిన అనంతరం నీళ్లను 30 నిమిషాలు ఆగాక తాగాలి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య ఉత్పత్తి అవకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉండవు.

**కూల్ డ్రింక్స్, సోడాలు..:** అయితే చాలా మంది భోజనం చేసే సమయంలో కూల్ డ్రింక్స్, సోడా వంటి పానీయాలను సేవిస్తుంటారు. భోజనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితిలోనూ వీటిని తాగరాదు. ఇవి జీర్ణ క్రియకు ఆటంకం కలిగిస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీంతో మనకు పోషకాలు సరిగ్గా లభించవు. అలాగే మనం తినే ఆహారం కూడా సరిగ్గా జీర్ణం కాదు. ఫలితంగా అది శరీరంలో కొవ్వుగా పేరుకుపోతుంది. ఇది బరువును పెంచుతుంది. కనుక భోజనం చేసేటప్పుడు సోడాలు, కూల్ డ్రింక్స్ తాగకపోవడమే మంచిది. ఇలా ఆహారం, నీరు విషయంలో నియమాలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.



## జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకు సహకరిస్తా

**ములుగు, :** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు మంగళవారం కలెక్టర్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీని పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. టీఎస్ జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్, ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్ అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్, పెండెం బిక్షపతి, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

